SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

రామకృష్ణమాచార్యులు, ధర్మవరం,
1853-1912

మోహినీరుక్మాంగదనాటకము

బళ్ళారి, 1920

Record no. 456

Rāmakṛṣṇamācāryulu,

Dharmavaraṃ, 1853-1912

Mōhinīrukmāṅgadanāṭakamu

Baḷḷāri, 1920

Record no. 456

Bibliographic Record Target

రామకృష్ణమాచార్యులు, ధర్మవరం, 1853-1912.

మోహినీరుక్మాంగదనాటకము / ఇది ధర్మవరము రామకృష్ణమాచార్యులచేత రచియింపఁబడినది. - 1. కూర్పు.- బళ్ళారి : కె. కృష్ణమాచార్లు, 1920.

77 p. ;24 cm.

Record no. 456

Rāmakṛṣṇamācāryulu, Dharmavaraṃ, 1853-1912.

Mōhinīrukmāṅgadanāṭakamu / idi Dharmavaramu Rāmakṛṣṇamācāryulacēta raciyimpam̐baḍinadi. - 1. kūrpu.- Baḷḷāri : Ke. Kṛṣṇamācārlu, 1920.

77 p. ;24 cm.

Record no. 456

శ్రీ

మోహినీరుక్మాంగదనాటకము.

:o:

ఇది

బళ్ళారిలోనున్న డిస్ట్రిక్టుకోర్టు వకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము-రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవలన ప్రకటింపబడియె.

మొదటి కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1920

[క్రయము రూ. 1-0-0.]

పీఠిక.

ఇదివఱకు లోకులెఱింగిన రుక్మాంగద చరిత్రమునందలి సంవిధానమునకును దీనికిని జాలవ్యత్యాసము గలదు. సంవిధానమున నీవ్యత్యాసము గల్పించినందులకు గ్రంథకర్త గారే కారణముల నుడివియున్నారు. ప్రప్రథమమున నీనాటకము ప్రదర్శింపఁబడినప్పు డీక్రింది విధమున నాచార్యులవారే కరపత్రములయందుఁ బ్రకటించియుండిరి.

సాధారణముగ రుక్మాంగద నాటకమునాడని నాటక సంఘములే లేవు. కథయు జనులకంతయు దెలిసినదే. అయిన నందలి సంవిధానము మాత్రము కొంచెము చింతనీయము. రుక్మాంగదు నేకాదశీ వ్రతప్రభావమున జీవాత్మలంతయు వైకుంఠమునకు పోవను ప్రారంభించి యమలోకమున నరకములు శూన్యములుకాగా యముడు నారదునితో కన్నులకు నీళ్లుపెట్టుకొని యేడ్చినది చాలక బ్రహ్మతో మొఱబెట్టుకొని తన యమాధికారమునకు 'రాజీనామా' యిచ్చెదనని గోడు చెప్పుకొనఁగా బ్రహ్మ మిక్కిలి వ్యసనపడి ఈ వ్రతము భంగము చేయుటకు మోహినియను కన్యకను పుట్టించి వ్రతము చెఱచెనని కథ. ఇదియే పలువిధములుగా నాటకకర్తలామోదించియున్నారు. నాటక కర్తలకు కథలోని బీజము మాత్రము వదలక స్వారస్యము కొరకు సంవిధానము కొరకు కథను మనసునకు వచ్చినంత మార్చుటకు స్వాతంత్ర్యము కలదు. ఈ కథలో తననరకములకు జీవులు రాకపోయినంతనే కన్నీరుమున్నీరుగా నేడ్వవలసినంత యముని తాతలార్జించినంత గంటేమిపోయెనో? యముడు మొత్తుకొన్నంతనే నిష్పక్షపాత సృష్టికర్తయగు బ్రహ్మకు రుక్మాంగదు సద్వ్రతము చెఱుప వలసినంత కార్పణ్యము పుట్టుటకు కారణమేమో — అందుకు ఒక స్త్రీ పుట్టి రుక్మాంగదునియెడల మోహము లేక మోహించి మోసగించి క్రూరకృత్యముల చేయింప నుద్యమించిన యా నారీతిలక ప్రభావమెట్టిదిగో యుక్తిశాలురందరును నూహింపవచ్చును. ఈనాటకమునగల సంవిధానము మార్చవ క్కీక్రిందిపద్యము మాత్రమే చాలును. బ్రహ్మ యమునితో ముచ్చటించుచు "నీకేమైనఁ గొదవగా నున్నదియా" యని యడుగగా—

సీ. "సతతంబుసంగీతసాహిత్యవిద్యలి గౌరవించుటకవకాశమబ్బె
నతిశయంబుగమిత్రతతులతోడ వినోద గోష్ఠినుండుటకనుకూలమయ్యె
నెమ్మదిఁగడుభక్తినిండారమిముఁబోలు పెద్దలదర్శింపవేళగలిగె
నరుదారురీతిగా హరినామకీర్తనల్ దమిదీఱ సేయంగసమయమొదవె

నరసిచూడంగరుక్మాంగదావనీశు
సలలితైకాదశీవ్రతసత్ఫలంబు
నాకుమోదంబునకుఁగారణంబుగాక
వారిజాసన! కొదవకుఁగారణంబె".

మల్లనామాత్యకృత రుక్మాంగద చరిత్రమునందలి మనోహర పద్యములు పెక్కిందుఁ గైకొనఁబడియున్నవి.

మోహినీరుక్మాంగదనాటకము.

—:కథాసంగ్రహము:—

ప్రథమాఙ్కము.

రం. 1. అజామిళుని చరిత్రము నారదునివలన విని రుక్మాంగదుడు ఏకాదశీ వ్రతమూ పట్టుట.

రం 2. ఏకాదశీ వ్రతమును గురించిన ముఖ్యప్రకటన.

రం. 3 పిచ్చిల వలాహకులను నియవుర సత్రధర్మకర్తలు. పంచాపకేశ శాస్త్రియను మధుర వైపునుండి వచ్చిన యధికారిచే బలవంతపు ఏకాదశి చేయించుట.

ద్వితీయాఙ్కము.

రం 1. యముడు విరామముగా వైద్యనాథుడను గంధర్వునితో చదరంగమాడుట. వారిసంభాషణము.

రం. 2. నందనవనములో రంభాదులయిన యప్సరసల సంగీత వినోదము. అసందర్భము లైన విఘ్నములు.

రం. 3. యమ బ్రహ్మల సంవాదము. విష్ణు సేనానియగు విష్వక్సేనుడు వచ్చి వైకుంఠ మును వృద్ధిచేయుమని చెప్పుట. అప్సరసల మొఱ.

తృతీయాఙ్కము.

రం 1. రుక్మాంగదునిభార్య సంధ్యావళి గర్భముతోనుండుట. ఇష్టకామేశ ప్రభావ మున నాయమ జాడ్యము నివర్తించియుండినందున శివస్తుతి.

రం. 2. అప్సరసల నిర్ధారణము.

రం. 3. రుక్మాంగదు హరికథా కాలక్షేపము. మోహిని యకృత్రిమ మోహము. (మనోహరరంగము).

చతుర్థాఙ్కము.

రం. 1 వింధ్యపర్వతములో నిష్టకామేశాలయము. మోహిని గానము. రుక్మాంగదు మోహము. (శృంగార రసప్రధానమైన రంగము). శివలింగము నుభయులు స్తుతించుట.

రం. 2. రుక్మాంగదు భార్యల యాలోచన. వారి నిర్ధారణము. మోహినీ సంధ్యావళుల స్నేహము (పాతివ్రత్యమును ప్రకటించు ధీరరంగము).

పఞ్చమాఙ్కము.

రం. 1. రంభాదుల యాగ్రహము. మోహిని పశ్చాత్తాపము

రం. 2. రుక్మాంగదు నేకాదశీ నియమువలని దుఃఖము. మోహినీ మారిరకృత్యము. ధర్మాంగదుని మనోదార్ఢ్యము. శ్రీవిష్ణు నాగమనము. స్తు౯ఘ్న.

—: మంగళం ఉత్తరరంగము :—

శ్రీ

మోహినీరుక్మాంగదనాటకము.

—:0:—

ప్రథమాఙ్కము-ప్రథమరంగము.

—o—

[ప్ర: రుక్మాంగదుఁడు. మంత్రి బలదేవుఁడు. పండితులు.]

(పండితులు శాస్త్రప్రసంగము చేయుదురు.)

రుక్మా—పండితోత్తములారా! మీశాస్త్రసంవాదము మమ్మెల్లర నానందమగ్నులఁ గావించె. ఇప్పటికిఁ గడుంగడు సంతోషమయ్యె. ఇఁక విరమింపుఁడు. సేవకా! ఈపత్రిక కోశాధ్యక్షునియొద్దకుఁ గొనిపో[illegible] యీపండితోత్తములకు బహుమతు లిప్పింపుము.

(పైన మృదంగధ్వానము. సంగీతరవము. భేరీనిస్వనము వినిపించును.)

రుక్మా—ఆహా! ఏమి యీ మనోహరగీతము! కిన్నరగానమున్నట్టులున్నదే! ఎన్నఁడు వినియుండఁగము.

[ప్ర: నారదుఁడు.]

రుక్మా—(నారదులకు నమస్కరించి యుచితాసనమునఁ గూర్చుండఁ జేయును).

నార—రుక్మాంగద రాజేంద్రా! నీకు సుఖములు గలుగుఁగాక!

రుక్మా—మునిశ్రేష్ఠులారా! మీరాక నన్నెంతయు ధన్యుఁ గావించె. కృతార్థుఁడ నైతిని. మునీంద్రా! ఇప్పటికిఁ గొంతసేపటికిముందు నాకాశమార్గమున నెన్నఁడు వినని మనోహరగానము వినిపించె. ఆగాన మెంతయువర్ణింపవచ్చును. అదియేమి గంధర్వగానమా? కిన్నరగీతమా? నాకానతీయ వేఁడువాఁడ.

నార—ధరణీశా! అయ్యెడ నే వచ్చియుండి నినుదర్శించుకొని పోవు కుతూహలమున నేనిక్కడకు నే నేతెంచితిని. అదియొక చిత్రకథ. కన్యాకుబ్జపురిలోనున్న యజామిళుఁడను బ్రాహ్మణుని నీవు వినియున్నావుగదా?

రుక్మాం—ఆహా! వినియున్నాను. అతఁడు కులముచెడెననియుఁ ద్రోవలుదోఁచి గుఱుతింపఁబడి శిక్షితుఁడైవచ్చి, మఱల దొంగలలోఁ జేరుకొని చౌర్యముఁ గావించి యధిక హింస యొనర్చుచు నారాజ్యమునకే వచ్చియున్నాఁడని మా యారక్షకుల యేలికలు వచ్చియున్నందున, నేను నందునకుఁ దగినభంగి రక్షణములొనర్ప నియమించి యున్నాను. అదిప్పుడేల ?

నార—అయ్యో! అదియొక పెద్దకథ. అయ్యజామిళునిఁ బోలిన పుణ్యవంతుఁడేకలుగఁడు. అతఁడు మరణముఁజెందిన వేళ యమలోకమునకుఁ గొనిపోవలయునని యముఁడును దూతలును, విష్ణువును, సమకట్టివచ్చి యెట్టకేలకు భార్యతో నతని విష్ణులోకమునకేఁ గొనిపోయిరి. ఆకాలమున సంభవించిన కిన్నరగీతము, గంధర్వగానము, నప్సరో నాట్యమును, దేవదుందుభిధ్వానమును అవియే నీవువినినవి.

రుక్మాం—ఆహా! ఏమిచిత్రము ? ఎంతయో పాపాత్ముఁడని యెంచఁబడు నయ్యజామిళునకు విష్ణులోకప్రాప్తియా ? ఇదియెట్లు సంఘటిల్లు ? అతఁడొనర్చిన మహాపుణ్యమదియేమి ?

నార—ధరారమణా! అతనిపూర్వజన్మపాపఫలమువలన నతనికి మహాపాపుఁడని దుష్కీర్తి గలిగెఁగాక, యతనిఁబోలిన నిర్మలమానిసులు లభించుటరది. అదిగాక యెట్టిపాపము లెన్ని యొనర్చియుండినను, దనయంత్యకాలమందొనర్చిన పుణ్యమువలన సర్వపాపములు కొట్టువడిపోయె.

రుక్మాం—మునీంద్రా! అదియేమిపుణ్యము ?

నార—ఎనలేని పుణ్యకార్యము మరణపువేళఁ బూర్ణవ్రతంబుగ, నేకాదశీవ్రతము సలిపి ప్రాణోత్క్రమణసమయమున, నారాయణస్మరణ యొనర్చినాఁడు.

రుక్మాం—మునికులతిలకా! నీమాటలవలన నిన్ను మఱల మఱల నడుగవలయునని యెంతయో కుతూహలంబు గలిగెడు. మేమందఱము నేకాదశినాఁ డుపవాసము చేయుచున్నారమేకదా ? ఆయజామిళుఁడొనర్చిన వ్రతవిశేషమేమి ? అనుగ్రహించి యానతిమ్ము.

నార—రాజేంద్రా! ఆయేకాదశీవ్రత మహాత్మ్యమింతని వర్ణింపసాధ్యమా ?

సీ. పుణ్యమూర్తులలోనఁ బురుషోత్తముఁడువోలె
గ్రహములలో దివాకరుఁడువోలె
నంభోనిధులలోన నమృతార్ణవమువోలె
నగములలో మేరునగమువోలె

నాశ్రమంబులలో గృహస్థాశ్రమమువోలెఁ
దరువులలోఁ గల్పతరువు వోలె
నధికదానములలో నన్నదానము వోలె
మణులలోఁ గౌస్తుభమణియుఁ బోలె

తే. గీ. స్వర్గమున భూమియందు రసాతలమునఁ
బ్రతియొనర్పఁగరానిసద్వ్రతము సకల
మంగళాస్పద మఖిలసంపత్కరంబు
క్షితితలేశ్వర! యేకాదశీవ్రతంబు.

అట్టి యేకాదశీవ్రతాచరణమున విధానములు వేఱువేఱుగా నున్నవి. వినఁగా.

సీ. దశమినాఁ డేకభుక్తముచేసి మఱునాఁడు
నహోరాత్రములు భక్తి నుపవసించి
హరిమందిరమున జాగరమొప్పఁ గావించి
వేగినద్వాదశీవేళయందు
విప్రోత్తములకు షడ్విధరసోపేతంబు
గాభుజింపఁగఁ బెట్టి కనకనిష్క
తతులుదక్షిణలిచ్చి తదనంతరము సుహృ
జ్జనులతో నామిషక్షౌద్రశాక

గీ. విరహితంబుగఁ బారణవేడ్కఁ జేసి
నిద్రదివమెల్లవర్జించి నియమపరత
మాపుభుక్త్యంగనాసంగములుమాని
యుచితగతి నుండుటదియుత్తమోత్తమంబు

ఇది సంపూర్ణమగు నేకాదశీవ్రతము. దీనివలన సర్వపాపములునశించు. మహాక్షేత్ర దర్శనపుణ్యము లెన్నియోలభించు.

రుక్మాం—మునీంద్రా! ఈదినమె సుదినము. నీవలన నీపుణ్యకథ నాలింపఁగలిగె. అజామిళుఁ డేకాదశీవ్రతము సలిపెనంటివే యెన్ని సంవత్సరములు తద్వ్రతవిధానము జరుపుచుండెను? చోరులలోఁగలసి జాతినీతు లుజ్జగించియున్నవాని కీవ్రతమెట్లు పట్టుపడియె ? ఇవియంతయు నుల్లాసముగ విన కుతూహలము నాకుఁ బొడమెడు.

నార—రాజేంద్రా! అయ్యజామిళుఁడు నియమముగా వ్రతము నుపాసించినవాఁడు కాఁడు. వ్రతోద్దేశమును నతనికి నుండలేదు. అయిన ఫలముమాత్రము కలకాలము వ్రతము ననుసంధించి జరుపువారికంటె నెక్కువగా లభించినది.

రుక్మా—ఆహా! ఇదేమాశ్చర్యము. నిరుద్దేశముగ నతఁడు వ్రతమెట్లుసలిపె? ఫలమెట్లుగలిగె? నిందలిరహస్యము నానతిండు.

నార—రాజచంద్రా! ఇప్పుడు నీరాజ్యము చుట్టుపట్టుననున్న రాజ్యముల బాధించుచు మీకును భయముపుట్టఁజేయు నాఖునూరిజాడ్య మతనికి సోఁకినందున దశమినాఁడు రాత్రియు నేకాదశినాఁడహోరాత్రములును, నతనికి భోజనము లేదయ్యె. ద్వాదశినాఁ డుదయమునకుఁ గుండే హరినామస్మరణ యొనర్చుచు నసువులఁబాసె. ఇదియే యతఁడొనర్చినవ్రతము

రుక్మా—మునీంద్రా! ఏమి చిత్రచరిత్రము వచించితిరి. జాడ్యమువలన నతఁ డుపవాసమున్నంతనే, వ్రతాచరణఫలము లభించునను బన్నంపుగవా? దీని రహస్యమెల్ల సవిస్తరముగ వినఁగోరెద.

నార—ధరణీవరా! ఇందు రహస్యమేమున్నది. ఆవ్రతవిధానమేయిట్లు.

సీ. పతికార్యభారసంభ్రమ[illegible]నశంబుననైన
నాఁకలిలేకైన నరుచినైన
భామినీవిరహసంప్రాప్తిఁబొందుటనైన
నశనమబ్బకయైన నలుకనైన
మృగయావినోద నిమిత్తంబునందైన
వ్యసనంబునందైన వఱటనైన
దారుణజ్వరపీడ తగిలియుండుటనైనఁ
గయ్యంబుకొఱకైనఁ గటువునైన

గీ. నందుహరివాసరమునాఁడహర్నిశంబు
చాలశక్తోపవాసంబు సంభవించె.
నేని యాపుణ్యనకుఁగల్గు నిద్ధమైత
నర్చు శ్రీహరివైకుంఠనగరసుఖము.

రుక్మా—ఆహా! యతీంద్రా! నీయనుగ్రహమువలన నాకెంతయు జ్ఞానోదయముగలిగె. నాకును నావ్రతము సమ్మోదయుక్తముగ నాచరించు కుతూహలముపొడమె. అయజామిళుని చరిత్ర వింకను సవిస్తరముగా నాకర్ణించు నుత్సాహమును జనించె.

నార—రాజేంద్రా! అయజామిళు చరిత్రమంతయు సవిస్తరముగ నింకొకసారి వచించెద. ఇప్పటికి వేళయైనది. నీకు మంగళము కానిమ్ము. నేనుపోయివత్తును.

రుక్మా—ఉ॥ ధన్యుడనైతి మీకృపకుఁ బాత్రుఁడనైతి సమస్తరాజరా
జన్యులలోన ధర్మగుణశాశ్వతకీర్తుల నెల్లవారికిన్
మాన్యుఁడనైతి మీరు బహుమానముతో నిటు లేగుదేర సా
మాన్యులకిట్టిభాగ్యములిలన్ సమకూరునె మౌనిచంద్రమా.

క. కారణబాంధవులితరుల
కారణబాంధవులు మీరు. గాన నను శ్రీ
నారాయణపుణ్యవ్రత
పారాయణుఁ జేసితిరి కృపామతులారా.

(నమస్కరించును).

నార—ఐశ్వర్యమస్తు. (నిష్క్రమించును).

రుక్మా—మంత్రిసత్తములారా! వింటిరే యీనారదమహర్షి యాడిన యేకాదశీవ్రతమహాత్మ్యము! భవతారకమై, మోక్షదాయకమై వెలయునట్టి వ్రతరాజమును డిమ్ము, నిర్మలమానసములఁ బూనికతో నిది జరుపలేకయున్నారము. నేఁడే వీరెల్ల నొకవేమనమువారియ్యుఁడు. నారాష్ట్రమునయున్న, నగరగ్రామ జనపదములకెల్లఁ బంపి యీయాకార నీ యేకాదశీవ్రత మాచరింపవలయునని చెప్పి చాటింపఁ బంపుఁడు. ఈవ్రతాచరణమునఁ బ్రజ్ఞ[illegible]జన్మలైన నశ్రద్ధఁజూపిన వారికి శిక్షగలుగునని యెఱుఁగఁజెప్పుఁడు. బలవంతమువనైన సన్మార్గాచరణము కలుగఁజేయుట విహితము. కావున వైకుంఠనగరలాభమున నాయాదివిష్ణుపదపంకజములయొద్ద నుండు స్వాతంత్ర్యము కల్గించు నీ తత్త్వతాణచరము బలవంతమునైన నెలకొల్పవలయు. ఎల్లవారికిని మొదట నొక్కింత కష్టముగానుండినను, నభ్యాసవశమున నీమార్గము సంతోషమున నవలంబింతురు.

మంత్రి—భాగ్యము. రాజరాజా! ఇప్పుడే యన్నియూళ్లకును భటన్నియోగముఁ బంపెద.

(నిష్క్రమింతురు.)

——:0:——

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

—:o:—

వీథి.

[ప్ర: రాజసేవకుఁడు (బండిపై నగారవాయించుచు నొకభటునితో) కాగితముచేపట్టి.]

సేవక—ఇదిగో! జనులారా! రుక్మాంగద మహారాజుసభకు ననుగ్రహించి విచ్చేసియున్న మహాత్ములగు నారద ఋషివర్యులు వ్రతములలో నెల్లఁ బ్రతిలేనిదై యేకాదశీవ్రతము రాజిల్లుననియు నాదివిష్ణులోకనిశ్శ్రేణి యనియు మోక్షసౌఖ్యపేటిక యనియు భవసన్నిపాతబ్రహ్మాస్త్ర మనియుఁ బెక్కువిధముల శ్లాఘించినందున రాజుగారు యోచించి సర్వజనులకు క్షేమమును నాముష్మిక సత్ఫలమును నొదవుటకై తా మొక్కరేకాక తమరాష్ట్రమునఁజేరిన యెల్లజనులు తద్వ్రత సంపూర్ణాచరణము పాటింపవలయునని యాజ్ఞయిచ్చియున్నారు. ఎల్లవారును చాతుర్భక్తవర్గీయులుగా నేకాదశీవ్రతము సల్పవలయు. దశమినాఁ డభ్యంగనము చేసికొని రాత్రిభోజనము మాని యేకాదశిశుద్ధోపవాసము చేసి రాత్రియంతయు శ్రీహరినిలయమున జాగర మొనర్చి ద్వాదశినాఁడుదయమునకే పారణ మొనర్చి యారాత్రి మఱల భోజనమును స్త్రీపురుషసంగమునుమాని వ్రతాచరణ మొనర్పవలయునట్లును నిందులకుఁదప్పినవారు శిక్షార్హులగునట్లును, రాజుగారు గట్టికట్టడ మొనర్చియున్నారు. తమరాష్ట్రజనులు విధేయులై పరమరాజభక్తిపరులై యున్న కారణమున శిక్షవలని యేభయము లేకయే మనఃపూర్తిగ భక్తిమై తమయాజ్ఞ నెఱవేర్తురని రాజుగారు మిక్కిలి విశ్వసించి యున్నను విధికొరకై యాశిక్షమాట వచింపఁబడియున్నది.

సీ. అభ్యంజనస్నానమాచరించి దశమి
నిలనొక్కపొద్దుండవలయుసుండి
హరివాసరము నిరాహారులై జాగర
మొలమిమైనిశిఁ జేయవలయుసుండి
ద్వాదశి విప్రసంతర్పణం బొనరించి
యొలమిపారణ సేయవలయుసుండి
తద్దివంబెల్లనిద్రయు రాత్రియన్నంబు
వర్జించి యుండఁగావలయుసుండి

గీ. అందఱికిదేవిధంబు రాజాజ్ఞసుండి
సర్వకైవల్యఫలసాధనంబుసుండి
తప్పఁగారాదు తప్పినఁ దప్పుసుండి
ఆదినారాయణునకుఁ బ్రియంబుసుండి.

(నగారవాయించుచు నిష్క్రమించును),

(యవనికదిగజాఱును).

—:o:—

ప్రథమాఙ్కము-తృతీయరంగము.

—:o:—

సత్రము. (సత్రము కావలివారిరువురుందురు).

[ప్ర: పిచ్ఛిలుఁడు, వలాహకుఁడు.]

పిచ్ఛిల—వలాహకా! ఈరాత్రి కేశవాలయమున గంగావతరణ కథ కాలక్షేపమఁట నే వినలేదా? శోభనాచార్యులను భాగవతుఁడు మాళవమునుండి వచ్చియున్నాఁడఁట. మిక్కిలి గొప్పవాఁడఁట?

వలాహ—పిచ్ఛిలా! నేనటు వినలేదే మురభంజనోపాఖ్యానము కాలక్షేపము చేయుదురని వింటినే.

పిచ్ఛిలా—అదియెక్కడ?

వలాహ—కేశవాలయమునందో లేక పద్మనాభదేవాలయముననో చక్కఁగాఁ దెలియదు

[ప్ర: పథశ్రాంతియైన పంచాపకేశుఁడను నధికారి-చంటిబిడ్డతో నతనిభార్య కుముదాంబ-జలంధరుఁ డను సేవకుఁడు.]

అందఱు—(సత్రమున నాయాసమున వచ్చి కూరుచుండుదురు).

పిచ్ఛిల—అయ్యా! మీరెవరు?

పంచా—ఇదిసత్రమేకదా?

పిచ్ఛిల—అహా! ధర్మసత్రమే. మీరెక్కడనుండి వచ్చినారు? ఎక్కడకుఁ బోవుచున్నారు?

పంచా—అయ్యా మాది బహుదూరదేశము. దక్షిణ మధురకైపున నుండు వారము. కాశీ యాత్రకై వచ్చియున్నారము.

పిచ్ఛిల—సంతోషము. ఆప్రక్కన రెండుగదులున్నవి. అక్కడమీవస్తువులుంచుకొనుఁడు

(బిడ్డయేడ్చును.)

పంచా—అయ్యా! ఇక్కడ బిడ్డకుఁ బాలెక్కడనైనఁ జిక్కునా?

పిచ్ఛిల—అయ్యా! ఈనాఁడామాటాడకుము.

పంచా—అదియేమి! ఈనగరముపాలు దొరకవా?

పిచ్ఛిల—తృణజలసమృద్ధి గలిగి యమోఘ గోధనముచే రాజిల్లుచున్న యీ రాజ్యమునఁ బాలకేమి తక్కువ? ఈసత్రముననే బాటసారుల యుపయోగముకొఱకు నిబ్బది పిదుకెడి యావులుగలవు.

పంచా—అట్లయిన పాలులేవంటివేల?

పిచ్ఛిల—పాలు లేవని యెవరుచెప్పిరి? ఈనాఁడు పాలీఁబడవనియంటిని.

పంచా—అదియేమి?

పిచ్ఛిల—ఈనాఁ డేకాదశియనుట తెలియదా?

పంచా—ఏకాదశియైన?

పిచ్ఛిల—అట్లడిగెద వేమి? చిన్నబిడ్డలు మొదలుకొని యేకాదశి నిరాహారమే చేయవలయు

పంచా—ఇదియేమి యసాధ్యమే? ప్రణతార్తిహరా! యీవస్తువులన్నియు నాగదిలోనుంచి యూరిలోనికిఁబోయి యెందైన నిన్నిపాలు తీసుకొనిరమ్ము.

ప్రణత—చిత్తము. (అని పిచ్ఛిలునితో) అయ్యా! వీరు మధురలో న్యాయాధికారి. పంచాపకేశ శాస్త్రియనిపేరు. గొప్పయింటివారము. భార్యతో బిడ్డతో వచ్చియున్నారు. నెలకు రెండువేల నిష్కములు వేతనము. ఎక్కడనైన నిన్నిపాలు తెప్పించియిమ్ము రొక్కము కావలసియున్న నిచ్చెదను.

పిచ్ఛి—నీకేమి పిచ్చిపట్టెను. సర్వజనులు నేకాదశి చేయవలయునని రాజాజ్ఞయైయున్నది రాజునాజ్ఞ యట్లుండఁగా దైవమునాజ్ఞయు మాకట్టిదియేయగు. నీవు రొక్కమిచ్చినను నేమిచ్చినను పాలేకాదు వంటకుఁ బదార్థములైనను నేఁడు చిక్కవు. (బాలుఁడేడ్చును)

పంచా—ఏడువకునాయనా! యేడువకు సప్తఋషీ! సప్తఋషీ (అనియూఱార్చును) (పిచ్ఛిలునితో) ఇదియేమన్యాయమయ్యా! యీయూరిలో బిడ్డకుఁ బాలివ్వరన్న బిడ్డలు చచ్చిపోవరా?

పిచ్ఛిల—అయ్యో! శాస్త్రిగారూ! ఇంతేనా మీ ధర్మశ్రవణము. ఒకనాఁటి కూడు లేమికే మృతిజెందఁగలరా! మృతిజెందెఁబో యేకాదశీమరణము. అదిలంభించుట్ట కెంత పుణ్యముండవలయు.

పంచా—ఛీ! యేమిమాటాడెదవు. ఆమాటననుము ప్రణతార్తిహరా! లెమ్ము పోయిరమ్ము. కావలసిన పదార్థములన్నియుఁ దీసుకొనిరమ్ము వంటచేసికొందము.

పిచ్ఛిల—నీకుచెప్పువాఁడేమి బుద్ధిలేనివాఁడా? ఒక్కపదార్థము నీయూరిలో నీనాఁడు దొరకదు. కొంచెము నాలుగుగడియలు ప్రాణము బిగఁబట్టుకొనుఁడు. తెల్లవాఱియు వాఱకముందే యమూల్యభక్ష్యములతో వంటకాఁగలదు. మీరునల దన్నను విడువక పిలుచుకొనిపోయి యారగింపఁ బెట్టెదరు. ఒక్కనాఁటికే ప్రాణము పోవునా?

పంచా—అయ్యా! ఈయుపదేశము నిన్నేమియు నడుగలేదు. పోవరా! ప్రణతార్తిహరా! (ప్రణతార్తిహరుఁడు నిష్క్ర.)

పంచా—అయ్యా! ఆమూల వంటచేసుకొనవచ్చునా?

పిచ్ఛిల—నీగదులలోనే వంటశాలగలదు. పండుకొనుఁడు. రాత్రి కేశవాలయమున నద్భుతరీతిగా హరికథ జరుగఁగలదు. మహానందమున జాగరమొనర్పవచ్చును. తెల్లవాఱకముందే మీరు వంటచేసుకొన నెంచిన సర్వపదార్థముల నిచ్చెదము. సంతర్పణకువచ్చితిరా యింకనుమేలే?

పంచా—అయ్యా! ఇంకఁజాలును. మాకు మీయేకాదశియేవలదు. మీపదార్థములును వలదు. మీపుణ్యమును వలదు. మీయుపచారమును వలదు.

పిచ్ఛిల—అయిన మీయిష్టము.

[పునః ప్రవేశము ప్రణతార్తిహరుఁడు]

ప్రణ—అయ్యా! ఇదిపాడూరు. అంగళ్లలోఁ గావలసిన పదార్థములున్నవి. ఈనాఁ డేకాదశియని క్రయమున కీయరు గొల్లవాండ్రు పాలు కుండలకు నించియున్నారు. రొక్కమునకైన, నుపకారమునకైన నోపు తెల్లవాఱుటవఱకు నివ్వరు. వీరలనేమి పుణ్యాత్ములనవలయునో, పాపాత్ములనవలయునో, తెలియదు.

పంచా—అయ్యా! మీయూరివాండ్రు బహుపుణ్యాత్ములుగా నున్నట్టున్నారే? మీరాజెవఁడు?

పిచ్ఛిల—మాయూరు విదిశారాజ్యమునకుఁ జేరియున్నది. అధిక ధర్మాత్ముఁడై సముదంచిత దైవభక్తిపరుఁడై యలఘులీల నేకాదశీవ్రతము పాలింపుచు మమ్మెల్లరఁ గృతార్థులఁ జేయుచున్న రుక్మాంగదుఁడు మాకధీశుఁడు.

పంచా—(స్వ) సరియే మంచియధీశుఁడే! (ప్ర) ప్రణతార్తిహరా! అక్కడ సరస్సున్నట్టున్నది. పోయి స్నానమొనర్చి యాకడవతో నీరుగొనిరమ్ము.

(ప్రణతార్తిహర నిష్క్రమించును).

కుముదా! యీబాలుని నెత్తికొనిపోయి యాడింపుము. మనయొద్దనున్న పాలపొడినైన నింతకాఁచి పాలుగానొనర్పుము.

[పునః ప్రవేశము ప్రణతార్తిహరుఁడు.]

ప్రణ—ఏమన్యాయముకొంప! ఆసరస్సునొద్ద నొకకావలివాఁడున్నాఁడు. కడవ ముంచి తేనీయఁడు. కావలసినన్ని నీళ్లు తీసుకొని గట్టున స్నానము మాత్రముచేసి వినియోగముచేసి పోవలయుఁగాని కడవలో నీరుముంచుకొని పోనివ్వనని నిర్బంధ పెట్టుచున్నాఁడు.

పంచా—(పిచ్ఛిలునితో) ఇదేమన్యాయమయ్యా! మీయూరిలో నీరు తీసుకొననివ్వరఁట?

పిచ్ఛిల—ఎన్నిమాఱులు చెప్పవలయునయ్యా! ఒక్కటే కథగదా? ఏకాదశినాఁడు పగటివేళ నీరు నీరెండులకయ్యా? తెల్లవాఱఁ జేయవలసినవఱకును రాత్రిజాము పొద్దుమీఱిన పిదపఁ గావలసిన నన్నినీళ్లు తెచ్చుకొనవచ్చును. అభ్యంతరముండదు. కావలసియున్న నాచమనమునకని చిన్న పంచపాత్రతో నీరు తెచ్చుకొనవచ్చును.

పంచా—ఆచిన్న పంచపాత్రనైన నీరు తేరా! ప్రణతార్తిహరా! కొంచెము కాఁచుకొందము.

పిచ్ఛిల—ఎట్లు కాఁచుకొందురు?

పంచా—ఏల? కాఁచుకొనుటకుఁ గట్టెలైనఁ జిక్కవా?

పిచ్ఛిల—ఈనాఁ డర్ధరాత్రియైన పిదపనే యంగళ్లలోఁ గట్టెలైనఁ జిక్కుట.

పంచా—ఏమయ్యా! యీసత్రములో కొండ వేసినట్లు వేసియున్నారే వంటచెఱకులు. అవి రెండివ్వరాదా?

పిచ్ఛిల—అర్ధరాత్రము మీఱుటవఱకు వాని నిచ్చుటకు మాకాజ్ఞలేదు.

కుముద—నాథా! బాలుని యేమ్ప నిలుపుటకు సాధ్యమేలేదు. ఈపాపపుకొంపలో నేల? ఎంతశ్రమమైనఁగాని బండిగట్టుకొని ముందూరికైనను బోవుదము.

పిచ్ఛిల—కావచ్చును. అయిన నీనిర్బంధములు తప్పవలయునన్నఁ దూర్పు ముప్పది యామడలు, పశ్చిమమున ముప్పదియామడలు, ఉత్తరమున నిరువదియైదామడలు మాత్రము పోవలసియుండును. అంతవఱకు విదిశానాథుని రాజ్యమే.

పంచా—హా! దైవమా! దేవీ! ఇంకేమి చేయవలయు. బలవన్మాఘస్నానము లని వినియెఱుఁగుదుముగదా? అట్లనే యిదియు బలవంతపు టేకాదశీ వ్రతమనుకొందము.

(లోపల భేరీధ్వని)

పిచ్ఛిల—అయ్యా! తప్పదు లెండు. స్నానభేరి మ్రోగుచున్నది. ఏటికిఁబోయి స్నానముచేసి వత్తము. (నిష్క్రమింతురు).

—:ప్రథమాఙ్కము సమాప్తము.:—

———:0:———

శ్రీ

మోహినీరుక్మాంగదనాటకము.

———:0:———

ద్వితీయాఙ్కము-ప్రథమరంగము.

———0———

సంయమపురి.

ప్ర: యముఁడు. వైద్యనాథుఁడనుగంధర్వుఁడును. (చదరంగమాడుచు).

వైద్య—ఓడితినింకఁజాలును. ధర్మరాజా! ఇప్పుడిప్పుడుకదా కొన్ని సంవత్సరముల నుండి నీకవకాశముదొరకుట ఇంతకుఁ బూర్వమీయాటలకై యొక్కింతైన నీకుఁ గలుగుండదే? ఇట్లుండియు నింత స్వల్పకాలమున నెట్టిశక్తి యార్జించితివి!

యమ—వైద్యనాథా! ఇంగులకింత ప్రశంసవలయునా! నీపాండిత్యము నెదుట నా ప్రతిభయెంత? చూచితివా! ఇన్నిదినములు నాకుఁ బొద్దుచాలదేయని యేకఱు చుంటి. ఇప్పుడు పొద్దుపోవదేయని వేసరుచున్నాను.

వైద్య—ఏమి! ఒక్కరైన నీపటికి రారా యిప్పుడు?

యమ—ఎప్పుడో యొకప్పుడు వచ్చుచుందురుగాని, నాకవకాశముగలుగుటయే మెండు.

వైద్య—అయిన నాకింక సెలవా? మరల నెప్పుడు రావలయు.

యమ—పొద్దంతయు నీ విందేయున్న సంతసింతును.

వైద్య—ధర్మరాజా! అవశ్య మాడవచ్చును కాని, నాకింకొక పనియుండుటంజేసి విధిలేకయున్నది.

యమ—చాలదినములయ్యె నీమిత్రుఁడగు చిత్రకేతుని పాటవినక. అతని నింత పంపఁగలవా?

వైద్య—చెప్పఁగలను కాని వచ్చునను నమ్మకము మాత్రము నాకుఁ గలుగదు. దినమును, రుక్మాంగదు నేకాదశీ ప్రభావమున, భూమిని విడిచిన ప్రాణులు వైకుంఠలోకమున కరుగునప్పుడు గంధర్వులు-కిన్నరులు-కింపురుషులు పాడుచు, నప్సరస్త్రీలాడుచు, దేవదుందుభి ధ్వాన మొనర్పవలయునని తప్పని పద్ధతిగానున్నది. కావున నిందఱు గంధర్వులుండియు నొక్కరికైన రెండు గడియలైన నవకాశ మొదవకున్నది. ఎందైనఁబోయి వేడుకగాఁ గాలము గడపవలయునని కూర్చుండిరా వెంటనే సేవకులు పిలువవత్తురు.

యమ—అట్లనా! ఇదియే మసాధ్య ప్రక్రియగానున్నది. పోనీ! దేవేంద్రుఁడప్పుడప్పుడు నడపుచుండిన యప్సరోవర్గానుణుల నాట్యములకు నన్నుఁ బిలిపించుచుండె. నాకవకాశ మేమాత్రము జాలక యొక్కనాఁడైనఁ బోవఁజాలకుంటి. ఇప్పుడెంతయో యవకాశము గలదుగదా? పోవలయునన్న, నాట్యములే లేకుండ నయ్యె. ఒక్కమాట నీవెట్లయినఁజేసి దేవనాథునికిఁ జెప్పి రెండుగడియ లెవ్వరినైన నచ్చరులఁ బంపుమనఁగలవా? కావలసియున్న లేఖవ్రాసియిత్తును.

వైద్య—ఎట్లయిన విశ్వప్రత్న మొనరించి యెవరినైన గంధర్వుని బంపఁగలను గాని, యచ్చరుల మాట విడిచిపెట్టుము. గంధర్వులసంఖ్య మిక్కిలియగుటచే నది యెట్లయిన సాధ్యమగు. అచ్చరలన్ననో యల్పసంఖ్యాకులు క్షణక్షణమును వారికిఁ బిలుపుదగిలి యొక్కరికైన నవకాశములేమిచే నెంతయుఁ బరితపించుచున్నారు. వారిలోననే వారొక్కరికొక్కరు మాటలాడవలయునన్న, నాజీవ వైకుంఠ ప్రయాణోత్సవకాలమునఁ గాక, వేఱుకాలమున వారి యునికిపట్టుల నవకాశమే లేదు. తమ్మననిమేషలుగా నిద్రలేకుండ బ్రహ్మ సృజించినందులకు వారు పడుసంకటమింతియని చెప్పఁజాలను. మఱచితి నిన్న బ్రహ్మలోకమునకుఁ బోయెదనని చెప్పియుంటివే? అందలి విశేషము లేమియుఁ జెప్పవైతివి.

యమ—నేఁ బోవలయునని వెడలి యొక్కింత దూరముపోవఁగా దేవగురుఁడగు బృహస్పతి దర్శనము నాకులభించె. అతనితో ధర్మశాస్త్ర విచారమునకుఁ బూనుకొని సంభాషించుచుండఁ బొద్దుపోయినందున విరించి దర్శనముకాలేదు. రేపు మఱల పోవలయునని యున్నాను.

వైద్య—శమనా! నిరంతరము జీవవిచారమున నున్న నీకు నిపుడించుకైన పనిలేకుండుట విచారమునకుఁ గారణముగా నున్నదా లేక సంతసమునకుఁ గారణముగానున్నదా?

సీ. అసిపత్రవనములయందుఁ ద్రోయఁగలేవె
విలపింపఁ గన్యకావిక్రయులను
దారుయంత్రములనంటఁ ద్రిప్పఁగాలేవె
దారుణక్రియ గురుతల్పగులను
కూటశాల్మలులందుఁ గుదియఁగొట్టఁగలేవె
పాడిఁదప్పినధరాపాలకులను
గాలసూత్రములందు గడియనొంపఁగలేవె
ఘనశక్తి విశ్వాసఘాతకులను

తే. గీ. వహ్నికుండములంబడవైవలేదె
తల్లడంబందఁగా గృహదాహకులను
బెబ్బులులచేతవడిఁగఱపింపలేదె
గరళమన్నములోనిడుకష్టమతుల.

యమ—గంధర్వోత్తమా! నీతో నిదివఱకే చెప్పియుండలేదా? మొదట కొన్ని దినములుమాత్ర మీపనిలేనియునికి మహావిచారమునకుఁ గారణమయ్యె. ఎందఱు జీవులనో, యెన్ని నరకములనో, చెప్పరానిబాధల వారి పాపానుగుణముగాఁ బెట్టుచుండినవాఁడు నేమియుఁబనిలేక యూరక నీఁగలఁదోలు కొనుచుఁ గూర్చుండియుండవలయునన్నఁ బెన్నిధానము పోయినట్లు చింతకుఁ గారణముగానుండె. తర్వాతఁ గొన్నిదినములకు నాకార్యహీనత యెనలేని సంతోషమొదవించునట్లయ్యె. నేనదివఱకొనర్చుచుండిన హింసాకార్యముల నేవగించుట కాస్పదయయ్యె. అభ్యాసవశమున నేదియు నిట్లేగదా?

వైద్య—సందేహమేమి?

యమ—అదిగాక యిన్నిదినములు బ్రహ్మదర్శనముగాని, దిక్పాలమిత్ర దర్శనముగాని, నాకులభింపవలయునన్నఁ గష్టసాధ్యముగానుండె. ఇప్పుడెన్నిమారులు దర్శనము చేసికొనవలయునన్నను నెంతకాలము సంభాషణచేఁ గడపవలయునన్నను, నభ్యంతరములేదు. ఇది మిక్కిలి మోదకారిగదా?

అనుబంధము 1.

వైద్య—పోను.

యమ—కానిమ్ము, పొమ్ము. రేపు మఱలఁ గలియుదుము. (నిష్క్ర.)

—:o:—

ద్వితీయాఙ్కము-ద్వితీయరంగము.

———:0:———

ఇంద్రపురిలో

[ప్ర. రంభ-మేనక-తిలోత్తమ-హారిణి-మోహిని-ఊర్వశి
హేమ-వరూధిని.]

రంభ—ఊర్వశీ! నిన్న సురగురుండు రచించి ప్రకటించియున్న గీతమిదివఱకు మేము విన్నదానికంటె మిక్కిలి మనోహరముగా నుండలేదా? అది నేర్చుకొనుటకే మిక్కిలి కష్టముగానున్నదే. నాకింకను బట్టువడలేదు. నీవేమైన గ్రహించితివా?

ఊర్వశి—ఏమో యొకవిధముగ గ్రహించియున్నాను గాని యింకను నామార్గము ఋజుమార్గముగా నుండినట్లు కనపడలేదు.

రంభ—ఏదీ! ఇంతాలకింతము.

ఊర్వ—(ప్రయత్నము చేసి) లేదే! ఇంకను గ్రహుముగా రాలేదు. కొంపటికి నేర్వ వచ్చును.

హేమ—అక్కలారా! మన మోహిని యప్పుడే గుఱుతించినట్లున్నది. నేఁడుదయమున నే మనోహరముగఁ బాడుచువచ్చె.

రంభ—అట్లవా? అట్లయిన నీమోహిని సమర్థురాలే. ఏదీ మోహినీ! నీకా సురగురు గీతము పట్టువడియున్న నింత విందము.

మోహి—నాకు నింకను జక్కఁగఁ బట్టువడలేదు.

హేమ—నేఁడుదయమున నన్నట్టుకానిమ్ము చాలును.

మోహి— అనుబంధము 2.

అందఱు—(కరతాళధ్వనులు చేయుదురు).

ఊర్వ—సెబాసు. మోహినీ! నీవు గాన విద్యావిశారద వయ్యెదవు. ఇన్ని దినముల నుండి విద్యావిశారదలని ఖ్యాతిగన్న మాకెవ్వరికిఁగాని రానిమాదిరి నీ వచిరకాలమున నే గ్రహించితివి. ఏదీ! ఇంకొకసారి పాడుము.

మోహి—(పాడును).

హేమ—ఊర్వశీ! ఇదియే రాగతో యందముగానున్నదిగదా? నిన్నరాత్రిఁ గచుఁడు రచియించిన గీతము దీనికంటె శ్లాఘ్యమని నాకుఁ దోఁచుచున్నది.

ఊర్వ—ఏది! వినలేదే.

హేమ—మోహినీ! దానినింత విందము చెప్పుము.

ఊర్వ—నిన్నరాత్రి యతఁడు రచించియు రచింపకముందే యీ మోహిని గ్రహించెనా? అట్లయిన నింకఁ గొన్నినాళ్లలో రంభనుగాని, మేనకనుగాని, నన్నుగాని, తిలోత్తమనుగాని పాటించువారే లేకపోవుదురుగదా? (అని చిఱునవ్వు మోపును)

మోహి—అక్కా! సముద్రములయెదుటఁ గాలువలన్నట్లు సముచిత ఖ్యాతిసమేతలగు మీయెదుట నేనొక పదార్థమా?

ఊర్వ—మోహినీ! నేను వేడుకకుఁ బ్రశంసాపూర్వకముగ మాటలాడితిఁగాక, యన్యాయముచే నన్నదానను గాను ఏదీ! కచుగీత మింత వినిపింపుము.

[ప్ర: శీఘ్రగమనమున దేవసేవకుఁడు]

దేవసేవ—రంభాదులారా! మీరందఱిందుఁ జేరియున్నారా? ఇదియేమన్యాయము. అదె వైకుంఠలోకమునకుఁ బోవు జీవాత్మలు నిలిచియున్నారు. వెడలిరండు.

రంభ—పా/రంభమాయెనా! హారిణీ! నీవుపొమ్ము, ఒక్కింతసేపు.

హారిణి—(స్వ) గానము వినుటకులేదే ఈపాడు జీవాత్మలెక్కడనుండి వచ్చిరి.

దేవసేవక—వెడలివచ్చెదరా—దేవేంద్రునితోఁ జెప్పవలయునా?

హారిణి—అయ్యో! వచ్చితిని కోపగింపవలదు. (దేవసేవకునితో నిష్క్రమ.)

ఊర్వ—ఏదీ! మోహినీ. కచగీతము.

మోహి— అనుబంధము 3 (పల్లవిమాత్రము పాడును).

[ప్ర: 2వ సేవకుఁడు]

2వ దేవసేవ—ఇంక లెండు. ఇక్కడనేల కూర్చుండితిరి. దక్షిణవైపుననుండి జీవాత్మల యుత్సవము వెడలినది. వైకుంఠము వఱకు విడిచి రండు. లెండు. లెండు.

రంభ—వరూధినీ! నీవుపొమ్ము.

వరూ—అక్కలారా! ఎన్నాళ్లీ యాగ్రహచారము మనకు.

(2వ సేవకునితో నిష్క్రమించును).

ఊర్వ—మోహినీ! ఈకచుగీతము బహుమనోహరముగానున్నది. ముగింపుము.

మోహి— అనుబంధము 3 (ఒక చరణముపాడును.)

[పునః ప్రవేశము 3వ సేవకుఁడు.]

3వ సేవ—లెండు. పడమట వైపువారు వచ్చుచున్నారు. ఇక్కడఁ గూర్చుండిన జరుగదు;

హేమ—నేను పోయివత్తును. (దేవసేవకునితో నిష్క్రమి)

మోహి—ఇంకమనము వెడలవలయు.

రంభ—దినదినము నిదేగోడయ్యనే మనకు. ఇదివఱకప్సరసలన్న వారినాట్యముతో నెన్నఁడో యొకనాఁడు పనిపడుట. ఇప్పుడు తెల్లవాఱినది మొదలు విరామములేకుండ పనియున్నదే! ఎన్నిదినము లిట్లుండఁగలదు.

ఊర్వ—ఈ యేకాదశీవ్రతము లోకమున జరిగినన్నాళ్లు నిదేగతియే యుండఁగలదు.

తిలో—నాకుఁజూడ రుక్మాంగదుఁడు చచ్చుఁటకు మనకీ గ్రహచారముండవచ్చునని యే తోఁచుచున్నది. అతని జీవమును వైకుంఠమునకుఁ జేర్చినపిదప మనయప్సరల నాట్యముతో నంతపనియుండదు.

రంభ—ఇదేటిమాట! రుక్మాంగదుడు పోయినంతనే యతఁడిన్ని దినములు బహుప్రయాసమున స్థాపించిన యేకాదశీవ్రత మెట్లుడఁగు. ఇంక మనకు కొనవఱకునింతే.

[ప్ర: 4వ దేవసేవకుఁడు]

4వ దేవసే—వెడలిరండు. ఉత్తరమువైపు వారువచ్చుచున్నారు.

రంభ—అహా! యేమివిధి.

మోహిని—నేఁబోయెద.

మేనక—మోహినీ! వలదు. ఆగీతము ముగించి పోవుదము.

తిలో—ఔను మోహినీ! పాడుము

4వ దేవసేవ—మంచిమాటాయె. మీపాటలు-మీ వేడుకలు-మీవినోదములు మీరు లేకున్న నక్కడ పనులెట్లు జరుగవలయు. అందఱు నిరీక్షించుచున్నారే?

తిలో—పడియుండని యొకగడియ?

4వ దేవసేవ—ఆగడియలో ఇంకెందఱో మీ—రాఁగలరో లెండు. లెండు.

తిలో—రంభాదులారా! ఆగీతము నేను పిదప వినఁగలను. నేఁబోయెద. మీరువినుఁడు.

[ప్ర: 2వ సేవకుఁడు]

2వ దేవసేవ—ఏమిరా! ఇక్కడవచ్చి వీరితో సరసములాడుచున్నావే. అక్కడ నుత్తరవైపున గంధర్వాదులెల్ల నిరీక్షించి—.

4వ దేవసేవ—అదియే వీరితోఁ జెప్పుచున్నాను. వీరలు తెలివిలేక పాటలు పాడుకొనుచున్నారు. తిలోత్తమా! రమ్ము.

(తిలోత్తమ 2వ దేవసేవకునితో నిష్క్రమించును).

రంభ—ఇంకనొక క్షణములో మనవంతు రాఁగలదు. మోహినీ! కానిమ్ము.

మోహిని— అనిబంధము 3 పాడును.

4వ దేవసేవ—బళీ! బళీ! (అని మెచ్చును).

(మోహిని పాట ముగించియు ముగింపకమునుపే)

[పునః ప్ర: శీఘ్రమున 3వ దేవసేవకుఁడు.]

3వ దేవసేవ—(నాల్గవ దేవసేవకునితో) ఓహో! వారిపాటలువిని తలయూచి మెచ్చుకొనుటకా నీవిందు వచ్చినది? అచ్చరలారా! లేచిరండు. మీరింతాలస్యము చేసితిరి. అక్కడ జీవాత్మల సమ్మర్దము గలిగియున్నది. ఉన్న దేవవిమానము లన్నియుఁ జాలకయున్నవి.

ఊర్వ—విమానములు చాలకపోయిన మేము మోసికొని రావలయునా?

4వ దేవసేవ—మోసుకొని రావలసివచ్చిన రా నేవలయు.

రంభ—ఇదేమిబాధ మనకు యేండ్లకొలఁది జరుగఁబోవచ్చునే? ఊర్వశీ! ఇందులకేమి చేయవలయు.

4వ దేవసేవ—వైకుంఠమునకుఁ బోవు జీవుల మహోత్సవమునకు నప్సరో నాట్యముండవలయునని విధించిన బ్రహ్మతో మొఱఁబెట్టుకొనుఁడు. ఎవ్వరినడిగిన నేమిప్రయోజనము?

మేనక—రంభా! ఊర్వశీ! ఈ దేవసేవకుఁ డేదోయదాటున నాడినమాట మనకుపదేశప్రాయముగానే యున్నది. మనమందఱము గుమిగూడి తేపు బ్రహ్మయొద్దకే పోవుదము. ఈ బాధలఁ దప్పింపుమని యా హిరణ్యగర్భుని వేఁడికొందము.

3వ దేవసేవ—మీరు మాటలలోనే జాగుసేయుదురే? అదిగో మూడుఁడు మఱియొక సేవకుఁ డావైపునుండి పరుగెత్తి వచ్చుచున్నాఁడు మిమ్ములను బిలుచుటకు. లెండు. లెండు.

అందఱు రథసమున నిష్క్రమింతురు.

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

———o———

బ్రహ్మసభ.

[ప్ర: బ్రహ్మ-సరస్వతి-ఋషులు-సనకుఁడు-సనందుఁడు-యముఁడు-నారదుఁడు.]

అనుబంధము ౬.

బ్రహ్మ—ధర్మరాజా! మఱేమి వచ్చియుంటివి? నావలనఁ గాఁదగిన కార్యమేమైన నున్నదియా?

యమ—ధాతా! నిను దర్శించుకొనుటకంటె నాకుఁగార్యమేమి? విరామములేక పగలును రాత్రియు జీవవిచారమువలన నున్నకాలమున నిన్ను దర్శింపవలయునన్నఁ దీఱిక యొదవుటయే దుర్లభముగానుండె. ఇప్పుడన్నను యెడలేని విరామము నాకు లభించియుండుట మున్నె నే విన్నవించితిఁగదా?

చ. ఒదవిన కార్యభారమున నుజ్వలజీవవిచార మెప్పుడుఁ
వదలక చేసి బాధ లనివార్యముగా నిడుచున్నవానికిఁ
ఇదె యవకాశ మిప్పుడు రహించె భవాదృశులైనవారి స
త్పదములఁగొల్వవచ్చుటకు భాగ్యముగా సరోజసంభవా.

నినుబోలు గొప్పవారి సందర్శనమునకుఁ బుణ్య సంవాదనమునకు నాకిప్పుడింత యవకాశము కలిగియున్నది.

బ్రహ్మ—సంతోషము. ధర్మరాజా! నీకిప్పుడు పనియే లేకున్నదిగదా?

యమ—బొత్తిగా లేకున్నదని చెప్పుటకు లేదు. ఇన్నాళ్లుండిన పనిలో శతాంశమైన లేదు.

బ్రహ్మ—ఇదియంతయు రుక్మాంగదు హరివాసర వ్రతాచరణ మహాత్మ్యమే గదా?

యమ—అన్నిటికిని నీవే కదా కర్తవు? నీవు వారియక వ్రతాచరణమున జీవులకెల్ల వైకుంఠగమనము లభించియుండునా?

బ్రహ్మ—వినశమనా! ఈ కార్యలోపమువలన నీకేమైన మనసునకుఁ గొదవగానున్నదా?

యమ—అయ్యో! కమలాసనా! అట్లేన్నటికైన నుండునా? కార్యమువలన వేసటఁ గొనక చేయుచునే యుంటి. కార్యము లేకున్న మఱియు మేలయ్యె. భగవత్కైం

కర్యమునకుఁ దన్నామస్మరణకు నినుబోలు విజ్ఞుల సందర్శించుకొనుటకు నపూర్వరీతిగ నాకు విరామ మొదవినందులకు మనసున సంతోషము నొందముఁగాక కొదవ జనించుటకుఁ గారణమేమి?

సీ. సతతంబు సంగీత సాహిత్యవిద్యల
గారవించుటకవకాశమబ్బె
నతిశయంబుగ మిత్రతతులతోడ వినోద
గోష్ఠి సేయుటకనుకూలమయ్యె
నెమ్మదిఁగడుభక్తి నిండారమిముఁబోటి
పెద్దలదర్శింపవేళఁగలిగె
నకటదాఁగురీతిగా హరినామకీర్తనల్
తమిదీఱ సేయంగ సమయమొదవె

తే. గీ. నగసిమాడంగరుక్మాంగదావనీశు
సలలితైకాదశీవ్రతసత్ఫలంబు
నాకు మోదంబునకుఁగారణంబుగాక
వారిజాసన కొదవకుఁగారణంబె.

బ్రహ్మ—మిక్కిలి సంతసించితిని.

యమ—నేనొకటి విన్నవించెద. నీమనమునకుఁ గొదవగలిగెనా యని నన్నడిగితివే యందునకుఁ గారణము మేమియని యడుగవచ్చునా?

బ్రహ్మ—మఱేమియులేదు. జీవవిచారములేక నరకములన్నియుఁ బాడుపడియుండినది చూచి నీకు సంతాపము కలిగినదని నేవినుటచే నామాట యడిగితి.

యమ—ఎట్టివారికైన జీవహింస చేయుటకు లేకపోయెనే-నరకములవారి బాధించుటకు లేకపోయెనే యని సంతాపము నొందుట కాస్పదమగునా? ఈ మాట నీ కెవ్వరు చెప్పిరి?

బ్రహ్మ—ఎవరో ప్రస్తావవశమున వచించిరి.

నారద—కృతాంతా! నేనే చెప్పితిని. కొన్నినాళ్లకుముందు నేను నీలోకమునకు వచ్చి వినోద సంభాషణము జరుపుకాలమున నేకాదశీ వ్రత ప్రభావము ముచ్చటించుచు జీవులు పాపమొనరించినను దత్ప్రభావమున నా లోకమునకు రాకున్నారే యని విచారముజనించెనని నీ వనియుండలేదా? అదియే వచించితి.

యమ—ఆమాటయా? నేనన్న వృత్తాంతమేమి నీవుచెప్పిన వృత్తాంతమేమి! చతురాననా! నేనన్నమాట యిది. జీవులు పాపమొనరించినను, నా పాపమునకుఁ దగిన శాంతివడయక యేకాదశీ వ్రత ప్రభావమున నాపాపముమాఱి పుణ్యముగలిగి వైకుంఠమునకుఁ బోవుచుండుట శోచనీయ విషయమనియు, దురాత్ములగువారికి నా వ్రతమును మాత్రము నమ్మి యితరవిషయములఁ బాపమొనరించినను బాధకము లేదనియు నెక్కడ తోఁచునో యని భీతికాస్పదముగా నున్నదనియు నేనాడితి. దాని ననుసంధించి నీపుత్రుఁడగు నీ నారదుఁడు జీవవిచారము చేయమికి నేనిమో దుఃఖించునట్లు వచించియున్నాఁడు. అతని స్వభావమేకదా?

నారద—నాస్వభావమేమియు కాదు. నీదురాపమే? నీమనమున నేమనుకొంటివో కాని వైకుంఠయాత్రను జీవులకు నరకబాధలు పొసఁగుటకు లేదయ్యె వేయని నీవు దుఃఖించినట్లు నాకుఁదోఁచెను. ఉన్నమాటయే చెప్పితిని.

[ప్ర: ఒక ఋషి.]

ఋషి—కమలాసనా! విష్ణులోకమునుండి సేనానియగు విష్వక్సేనుఁడు వచ్చియున్నాఁడు.

బ్రహ్మ—(లేచి) సనకసనందనులను బోయి పిలుచుకొని రమ్ము. (ఋషులతోఁ బోయి విష్వక్సేనునిఁ బిలుచుకొనివచ్చి పీఠముపైఁ గూర్చుండఁబెట్టును)

విష్వ—ధాతా! మీ కెల్లరకుఁ గుశలమా?

బ్రహ్మ—సేనానాయకా! అందఱికిని గుశలమే. నీవిందు విచ్చేయుట యా మహావిష్ణువే యనుగ్రహించినట్లయ్యె. ఏదో ఘనకార్యముండవలయుఁ గాక లేకున్న మహామహుఁడవగు నీవు వచ్చియుండువాఁ? ఆనతిచ్చిన నదెట్టి కార్యమైనను శిరసావహించి చేసెద.

విష్వ—కమలాసనా! ఘనకార్యమేమియు లేదు. ఒకానొక పనికై నీతో నాలోచించి రమ్మని కమలానాథుఁడంపియుండ వచ్చియున్నాఁడను. రుక్మాంగదు నేకాదశీ వ్రత మాహాత్మ్యమున జీవులెల్ల వైకుంఠమునకే వచ్చుచుండుట నీ వెఱుఁగుదువుగదా? ఆ వైకుంఠము వైశాల్యమున లెక్కింప నలవిగాని విరివిగలిగియుండియు నిండుచు వచ్చియున్నది. మిద్దెలు మేడలెల్లఁ గ్రిక్కిఱిసియున్నవి. ఇంకఁ గొన్నినాళ్లు మాత్ర మీరీతిగనే జీవాత్మాగమనము జరుగుచుండెనా? చోటులేకుండెడు. కావున ముందునకు ముందే తగిన ప్రయత్నమును జేసి యాపట్టణము నింకింత పెంచుటయో లేదా మఱియొక వైకుంఠమును గల్పించుటయో యీవిషయమున నిన్నడుగవచ్చితి.

బ్రహ్మ—సూత్రవతీనాథా! సంకల్పమాత్రమున మాదృశులఁ గోట్లకొలఁది సృజింపఁగల యా వైకుంఠనాథునకు నిదియొక్క యోచనయా? నన్నింత పెద్దచేయుటం పతనికిఁ గలిగెఁగాక.

అనుబంధము 6.

ఇందులకు యోచన యకించనుఁడైన నేచెప్పఁగలనా? ఆమహామహుఁ డెట్లొనర్చుమన్న యాజ్ఞయిడిన నట్లొనర్చుటకు సిద్ధముగా నున్నాఁడను.

విష్వ—ధాతా! అందునకుఁ గాదు. ఆమహాత్మునకు నెంత సామర్థ్యముండినను సృష్టిక్రమమంతయు నీవలనే జరుగవలయునుగదా! కావున నీతో నాలోచించుటకు నన్నంపియున్నాఁడు. విశ్వకర్మ యెన్నియో గృహములు సౌధములు నా వైకుంఠమునఁ గట్టియున్నాఁడు. ఎన్నికట్టినను జాలకున్నది. ఇప్పటికేమో చాలినంత ప్రదేశమున్నది నిక్కువమే! ఇంకఁ గొన్ని యేండ్లు మాత్రముపోయినఁ జోటుచిక్కదు. నూతనగృహనిర్మాణమునకు నెడముచాలదు.

బ్రహ్మ—వేత్రధరా! అయ్యాదివిష్ణు వేమొనరింప నాజ్ఞయిడిన నాకార్యమొనర్చుటకు సిద్ధముగానున్నాను.

విష్వ—ఇప్పటికిమాత్రము విశ్వకర్మవంటివాని మఱియొకని సృజింపుమనియు నింకఁ గొన్నియేండ్లకే వైకుంఠాంతర నిర్మాణ మవశ్యముగా నుండుననియు శ్రీధరుఁడు వచింపుమనినాఁడు.

బ్రహ్మ—భాగ్యము. మదినుంచుకొనెద.

యమ—అబ్జగర్భ! ఇది చిత్రముగదా! నాలోకమెల్ల నివసించువారులేక పాడుపడుటకుఁ గారణమయ్యె. అందో మఱియొక్క లోకము నిర్మింపవలసివచ్చె.

[ప్రవేశము: ఋషి.]

విధాతా! దేవలోకమునున్న యప్సరస్త్రీలందఱు వచ్చియున్నారు.

బ్రహ్మ—మిక్కిలి మేలయ్యె. మంచిసమయము. రాక రాక శ్రీధరప్రతినిధియగు నీ సేనాని వచ్చియున్నాఁడు. యముఁడును గార్యాంతరములేక యాసీనుఁడై యున్నాఁడు. రమ్మనుము వారి నాట్యమో గానమో జరిపింతుము.

(ఋషి నిష్క్రమించును)

[ప్ర: రంభ-ఊర్వశి-మేనక-తిలోత్తమ-మొదలగువారు బ్రహ్మకు నమస్కరించి]

అనుబంధము 7.

బ్రహ్మ—అచ్చరలారా! రండు. మీ రొక్కరొక్కరు వచ్చుటకే కష్టముగనుండునే. ఉన్న యచ్చరలెల్ల నొక్కసారియే వచ్చియుండుట వింతయగుఁగదా?

మేనక—దేవా! ఒకవిన్నపమొనర్ప వచ్చియున్నారము. ఆనతిచ్చిన విన్నవింతుము.

బ్రహ్మ—ఏమది?

మేనక—స్వామీ! భూలోకమునుండి వైకుంఠమునకుఁ బోవులుగట్టి పోవు జీవాత్ముల వెంట నప్సరో నాట్యముండవలయునని నీవే విధించితివో యింకెవ్వరు విధించిరో తెలియదు కాని యావిధమును మేమిప్పుడు కంటగించుచున్నాము. పగలును రాత్రియు విరామము లేక మాకెల్ల నాట్యకార్యమే యేర్పడినది. మేము మితసంఖ్యాకగమే కదా యుండుట? అసంఖ్య యెంతమాత్రమును జాలకయున్నది. కావున మావిన్నప మింతయే. వారివెంట నర్తనమునకుఁ బోవుటకు మాయవశ్యకత తప్పించితివా బ్రతుకు కొందుము. ఒండేని యింకను నెక్కువ సంఖ్య యప్సరలనైనను సృజించి పుణ్యముఁ గట్టుకొనుము. ఈ రెండింటిలో నొక్కటి యొనర్పకుంటివా మాకు బ్రతుకు లేదు. మేము నిర్జరులమే యమరులమే నిక్కము. ఐన నింత యలుపిలేని వ్యాయామము మాకుఁ గలిగియున్న మా నిర్జరత్వమును, మా యమరత్వమును, మాకు లేకుండిన మేలని యనిపించుచున్నవి. అనుగ్రహించి మము రక్షింపుము.

బ్రహ్మ—అప్సరలారా! కూర్చుండుఁడు.

రంభ—ఆర్యా! విధాతా! మే మెక్కడ కూర్చుండఁగలము.

అనుబంధము 8.

ఈ యింత సేపటికే మేము లేనందున శ్రీవైకుంఠ యాత్రోత్సవమున నల్లోల కల్లోలమై యుండును. ఎందరు దేవసేవకులో మాకొఱకు వెదకుచుందురు. మేము నిత్యగాప్సరసుల వేఁడికొని కొంతకాలము మాత్ర మవకాశము వడసి వచ్చితిమి. మాకేమి యాజ్ఞ యొసంగెదవు.

బ్రహ్మ—వనితామణులారా! మీరు మిక్కిలి శ్రమఁగలుగుట నేనొప్పుకొందును. ఐన నిందున నా యత్నమేమియు లేకయున్నది. వైకుంఠమునకుఁ బోవువారికి మీ నాట్యము తప్పక యుండవలయుననుట నే రచించిన విధానము కాదు. ఆదినుండి వేదములతోఁగూడ నుద్భవించిన విధానముగానున్నది. అది మార్చుటకు నెప్పటికిని సాధ్యము కాదు.

అనుబంధము 9.

ఇంక నూతనాప్సరో నిర్మాణమునకా! అది నాకు సాధ్యమా? మీ జననమున్నెట్టి యసాధ్య కార్యమువలన లభించినది. దేవాసురుల యుద్ధ నెపంబున నెల్ల దేవతలు నెల్ల రాక్షసులుఁ జేరి యేకమై మంధరమును మోసితెచ్చి విశ్వప్రయత్న మొనరించుచు శ్రీహరికిఁ గూర్మావతారము కలుగునట్టుచేసి యసాధ్య ప్రక్రియగా క్షీరసాగర మథనముఁ గావించి యింత ప్రయత్న మొనరించినఁగదా మీ జననము గలిగె? ఇప్పుడింకెట్లు చేయవలయు. ఈ రెండును నా చేతఁగాని పనులే.

ఊర్వశి—అయిన మాభాగ్య మింతయేకదా? సంకల్పమాత్రమున జగత్సృష్టి నొనర్పఁగలిగి నీవే మా కష్టములకుఁ బ్రతిక్రియ కావింపఁజాలవన్న మా దురదృష్ట విశేషమే కదా? ఇంకెవ్వని వేఁడుకొనఁగలము.

బ్రహ్మ—తరుణీమణులారా? విధి విధానమున నన్ని కార్యములు జరుగనే వలయుఁ గదా? దాని కెవరేమి చేయఁగలరు మీకష్టము నిరంతము నుండఁగలదా? కాలము నిరీక్షించి యుండుఁడు. మీకష్టముల కంత్యము కానేవలయు. ఏవిధానముగాని యెల్లకాలము నొకేరీతిగా నుండదు. పోనిండు. యోచింపకుఁడు. నాపై ననుగ్రహమున నిదే విష్ణుసేనాని యీనాఁడు విచ్చేసియున్నాఁడు. శమనుఁడును కార్యాంతర ప్రసక్తి లేమి ననుఁజూడ నరుదెంచి యున్నాఁడు. మీరును యోచింపకయే వచ్చియున్నారు. ఏదీ మా వీనులకు విందు నాట్యముతోఁగూడ గానము నింత వినిపింపుఁడు.

ఊర్వ—దేవా! మాకెల్లరకు నిరంతర గానమున రాసుగొంతును, నిరంతర నాట్యమునఁ జచ్చుకాళ్లును లభించియున్నవి. ఐనను మహాత్ముఁడవగు నీ యాజ్ఞయుడిన వలదనఁ జాలుదుమా? శిరసావహించెదము.

అనుబంధము 10.

—: ద్వితీయాఙ్కము సంపూర్ణము :—

—:0:—

శ్రీ

మోహినీరుక్మాంగద నాటకము.

—:0:—

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

—:0:—

రుక్మాంగదు నగరు.

[ప్ర: గర్భవతియగు రుక్మాంగదురాణి సంధ్యావళి పడకపై పండియుండ రుక్మాంగదుఁడు ప్రక్కనఁ గూర్చుండియుండును.]

రుక్మా—ఇప్పటికి నేధన్యుఁడ. ఈతన్వి యింత నిద్రించియున్నది. ఏమపాయము కలుగునోయని భీతిల్లియుంటిని. ఆపద్బాంధవుఁడగు వాసుదేవుని నమ్మి తదనుగ్రహమే యెల్లవేళలఁ గోరు భక్తులకు నేకీడుఁగలుగునే? అదిగో మెదలుచున్నది.

సంధ్యా—(మెల్లఁగలేచి కూర్చుండి) నాథా! ఎంతసేపైనది నీవువచ్చి?

రుక్మా—దేవీ! కొంతసేపైనది. ఇప్పుఁడు కొంచము లఘువుగా నున్నదియా?

సంధ్యా—ఇప్పుడేమియు నున్నట్టులేదు. ఈ నిద్రవలన బాధయంతయుఁ దీసిపోయినట్లున్నది.

రుక్మా—తరుణీ! భగవద్భక్తులమగు మనకు నెన్నటికిని జేటుగలుగదు. నేను మిక్కిలి బెగడుపడియుంటి. పూర్ణ గర్భభారము ధరించియున్న నీ వవశ్య కరణీయమగు చతుర్భుక్తివర్జైకాదశీ వ్రతము నాచరించియుండుటచే నించుక యాయాసమునకుఁ గారణమయ్యె. వైద్యుని ప్రభావమున మొన్నటినుండి క్రమక్రమముగా నీకారోగ్య స్థితికున్ముఖమయ్యె. నేఁడు నిద్రయువచ్చె. ఇంకేమియు భీతియులేదు. తరుణీ మొన్న నీవు మాటలాడిన మాటలు తలఁచుకొన్న నిప్పటికిని నాకన్నులకు నీరు వచ్చుచున్నది.

సంధ్యా—నాథా! నేను బ్రతుకుదునని నిక్కముగా నమ్మియుండలేదుకదా? కావున నాతీరున మాటలాడితి.

రుక్మా—రమణీ! సంతానములేక యన్ని దేవతలఁ గొలిచి తత్ప్రార్థన ఫలముగ నీవాపన్నసత్వవై యుండినందున నీడులేని సంతోషము వహించి నాకెన్నఁడు కుమారుఁడు కలుగునని మితిమీఱిన కాంక్షనెదురు చూచుచున్న నాకు నీయాయాసముగాంచిన

లోకమే మునిఁగినట్లుండె. ఇప్పుడింత దైవానుగ్రహము గలిగినందున నూఱటకుఁ గారణమయ్యె. మనోహారిణీ! వింధ్యాద్రిలోనున్న మనయిలువేల్పగు చంద్రవకాళీశ్వరునకు నయుత కుంభాభిషేక మొనర్చెదనని మ్రొక్కుకొంటిని. ఆమహాత్ముని ప్రభావమువలననే నీకునిరామయత కలుగఁగలదు. ఎక్కువగ మాటలాడిన నీకాయాసమగును. నేనుపోయివత్తును మనకింత సమ్మదము గల్గించిన యీశ్వరు నుపాసింతము.

సీ. కదలిపాఱని తేరు వదలిపాఱని పేరు
జరుపఁగా మెఱుపఁగా నెఱుఁగ రేని
సానవెట్టనియమ్ము మేనఁబుట్టినసొమ్ము
పట్టఁగాఁ బెట్టఁగాఁ బుట్ట రేని
కంతుగందపుఁబూఁత వింతచందపుమేఁత
పూయఁగా మేయఁగా డాయ రేని
మింటఁబుట్టినధార ముంటఁగట్టనిచీర
తలయందు మొలయందుఁ దాల్ప రేని

గీ. మేఱుపుబిల్లు విలాసంబు నెఱపునిల్లు
గలుగ నుతికెక్క రేని నాకరము లెత్తి
మ్రొక్కనటువంటి దేవసమూహములకుఁ
గ్లేశభవభంగ యిష్టకామేశలింగ.

(నిష్క్రమించును).

—:0:—

తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

అమరావతిలో మేనకయిల్లు.

[ప్ర: రంభ-మేనక-ఊర్వశి-తిలోత్తమ-హారిణి-హేమ-వరూథిని-మోహిని.]

ఊర్వశి—బ్రహ్మపైఁ బెట్టుకొనిన యాశనిల్నయు నిన్ననే తీఱెఁగదా? ఇంకేమి చేయుదము.

రంభ—ఏము చేయుటకు నేమియుఁ దోఁచకున్నది. ఆరుక్మాంగదుఁడు చచ్చువఱకు మన బాధ యిల్లె యుండఁగలదని నే నెంచుచున్నాను.

ఊర్వశి—చచ్చినపిదపమాత్ర మతఁడు విత్తిన యీ వ్రతబీజము పెరిగి వృక్షముగాక నిలుచునా? ఎప్పటికి మన కిదేగతియని యెంచవలయును.

మేనక—అట్లేలగును. రుక్మాంగదుని యాజ్ఞకు భయపడి జనులు విధిలేక యీ వ్రతాచరణ మొనర్చుచున్నారు గాని, అతనిపిదప నెట్టి యాచరణముండఁజాలదని నే నమ్మెద.

తిలో—నాకు నట్లె తోఁచుచున్నది. నిన్న బ్రహ్మను సందర్శించినపుడు రుక్మాంగదుఁడింకను నెన్నిదినములు మనియుండఁగలఁడో యదియైన విచారింపక పోయితిమి. అదిగో! అప్పుడే జీవయాత్ర మొదలు పెట్టినది. దేవసేవకుఁడు పిలువవచ్చుచున్నాఁడు హారిణీ! నీవుపొమ్ము.

(హారిణి-నిష్క్రమించును).

ప్రవేశము: [హరిభజన మొనర్చుచు] నారదుఁడు.

(అందఱు నమస్కరించి పీఠమిత్తురు.)

మేనక—నారదా! నీయాగమనము మమ్ము ధన్యులఁగాఁ జేసె. ఎక్కడకుఁ బోవుచు వచ్చితిరి? మాయెడ మీకెంత యనుగ్రహము!

నారద—అప్సరోమణులారా! విమానారూఢుఁడనై యట్టె పోవుచుంటిని. మీరెల్ల నీ మేడపైఁ జేరియుండ నాకచ్చెరువు జనించి వచ్చితి.

మేనక—అచ్చెరువేల?

నారద—మీరొకరొక రొక్కొక్క లోకమును స్వాధీనమునం దుంచుకొనుటకు సమర్థులు. తపోనాశన మొనరింప వలయునన్న, నాకార్యమున మీ యహంపూర్వికయత్యద్భుతము. మీ రొకరితో నొకరు కలియువారుగారు. ఇట్లు కలసియుండటచ్చెరువే గదా?

మేనక—ఆమాటకా! మాకేమియు నొకరియెడ నొకరికి స్పర్ధ లేదు. అసూయయు లేదు. నారదఋషీంద్రా! బ్రహ్మసభలో మేము మొఱపెట్టుకొన్న కాలమున, నీవునుంటివే. ఈ రుక్మాంగదుఁడు మాకెక్కడ దాఁపురమాయెనో? అతని యేకాదశీవ్రతము మాకు మారణ మంత్రముగానున్నది. బ్రహ్మయు మా బాధలఁ దీర్పఁదనచేఁగాదని యొప్పఁజెప్పె. ఋషిచంద్రమా! నీవును మాకట బ్రహ్మయేయగుదువు. దీనికేమైనఁ బ్రతిక్రియదోఁచియున్న దయచేసి చెప్పరాదా?

నార—వనితామణులారా! మీకు నేనేమి చెప్పఁగలను? నాసంగతియు సమీపమునకు వచ్చునట్లున్నది. ఈలోపల విష్ణుదూతలు జీవములనూరేగించుకొని పోవునపుడు గొప్పవారి జీవాత్మలకు గంధర్వులు చాలక నన్నును దుంబురుని బిలువ సమకట్టియున్నారు ఎట్లో యీవఱకుఁ దప్పించుకొని యున్నాము.

మేనక—అట్లయిన వనితామణులారా! మనరూప ప్రభావమున నా రుక్మాంగదు నిర్జించి యీ యేకాదశీవ్రతము మాన్పింపవలయు. ఇదితప్ప నుపాయాంతర మెలేదు. నేనే పోయెదను.

ఊర్వశి—మేనకా! నీకేటికింత శ్రమ? నేఁబోయెదను.

తిలో—విశ్వామిత్రుఁడు మొదలగువారిఁబోలిన గొప్పవారైన మిమువంటివారికి శ్రమయివ్వవలయు. ఈ రుక్మాంగదునంతవానికి మీరేల? మేమెవ్వరైనఁ బోయెదము.

మోహిని—అక్కలారా! నా విన్నప మొక్కటికలదు. మీరెల్ల జగత్ప్రసిద్ధిఁగాంచినవారలు. రూపమునయేమి, ప్రభావమునయేమి, మిమ్ముఁ బ్రశంసింపనివారే కలుగరు. నేనన్ననో పేరుమాత్రము మోహినియని యున్నదిగాక, నా సమ్మోహన ప్రభావమెవ్వరు వినియుండలేదు. ఈరుక్మాంగదునకు నేనచాలుదు. నన్నంపుఁడు. నేఁబోయి మీకెల్లరకు ఖ్యాతిఁ దెచ్చెద.

మేనక—మోహినీ! నీవంతకుఁ జాలుదువనుటకు సందేహమేమి. ఏదీ! నీ చాతుర్యమైనఁ దిలకింతము. నీవేమి చేయుదువు? ఎట్లీకార్యము సాధింతువు? వచింపుము.

మోహినీ—వచింప వలసినదేమున్నది? నా మోహవాగురలలో రుక్మాంగదుఁ జిక్కించుకొని నే నాడించు నాట్లాడఁజేసి యీ వ్రతము మాన్పఁ బ్రయత్నించెద.

మేనక—చూడు మదికార్యము. ఇంకెక్కువగా నేమిచెప్పవలయును?

రంభ—సఖీ! మోహినీ! ఇదివఱకు దేవేంద్రుఁడు తపస్వులయెడకు మమ్ముఁ బంపుచుండుఁగదా? అతని కార్యముకొఱకు మేము ప్రయత్నించి యతులనెల్ల మాటు

కొలిపి దేవేంద్రునిచే మెప్పులు వడయుచుంటిమి. ఇప్పటిపనియన్న నట్లుకాదు. స్వంత కార్యము. రుక్మాంగదు జయించితిమా మన శ్రమలెల్లఁ బరిహారములగు. ఎంత నేర్పరిగాఁ గార్యము సాధించెదవో సుమా?

మోహినీ—అక్కా! అప్సరలలోఁ బుట్టి యింత కార్యము సాధింపలేక మీకందఱికి నపకీర్తి తెచ్చెదనా? మీ రేమియు యోచింపకుఁడు. ఆరుక్మాంగదుఁడన్న నెంతవాఁడు. వాని ధూపార్తి నిటుగాఁ జేయఁజాలకున్న నేనొక యచ్చరనా?

నారద—రంభా! ఈ మోహిని తానన్నంతపట్టునుఁ జేయఁగలదియే. మిక్కిలి చాకచక్యమునుగలది. మోహినీ! ఎట్లయినఁజేసి నీవీకార్యము సాధింపనేవలయు. నీవు మాకును నుపకారము చేసినదానవగుదువు.

మోహినీ—నారదా! నీ యాశీర్వాదమున్న నాకిది యెంతకార్యము?

మేనక—అదిగో పలువురు దేవసేవకులప్పుడే పఱువెత్తుచు వచ్చుచున్నారు. ఈ జీవాత్మల యుబ్బగంటంతయు మాయొద్దఁ బూడిచిపెట్టినట్లు మమ్ము బాధించుచున్నారు. ఇంక మేము పోవలసియేయున్నది. మోహినీ! ఇక్కడికార్యములు మే మెట్లైనఁ జూచికొందుము. రుక్మాంగదు మహల్పకార్య భారమంతయు నీపైననే మోపియున్నారము. లెండు-చెలులారా! పోవుదము.

(మోహిని తప్ప నందఱు నిష్క్రమింతురు)

మోహిని—నేనును బ్రఖ్యాతిఁ జెందుట కిదిగదా సమయము! మొదట నతనియూరికి వేషాంతరమునఁ బోయి యతని వృత్తాంతమంతయు నరసెద.

తే. గీ. రంభకును మేనకకును నూర్వశికి ధరణి
నెందు నెనలేని ప్రఖ్యాతి యొసఁగెఁగాదె
యౌర రుక్మాంగదునివ్రతం బడఁగఁజేసి
మోహిని యటన్న విఖ్యాతి మొనయుదాన.

పిదప నందులకుఁదగిన విధాన మాలోచించెద.

(నిష్క్రమించును).

—:0:—

తృతీయాఙ్కము-తృతీయరంగము.

—:o:—

విష్ణుదేవాలయము.

[ప్ర: మోహిని (పురుషవేషమున).]

మోహిని—ఏమి జనులు కలసియున్నారు? పదివేవు రుండవచ్చును. ఈదిన మేకాదశి యగుట జాగరమునకు రుక్మాంగదుఁడే వచ్చునట్లున్నది విష్ణుదేవాలయమునకు. కావున నింత జనసమ్మర్దము కలిగియున్నది. ఆహా! రుక్మాంగదుఁడే మీ వేషమున వచ్చుచున్నాఁడు? జాగరము నాఁడిట్లనేకాఁబోలు. అదియేమి హరికథా కాలక్షేపమున కుద్యమించినట్లున్నది. ఔరా! తెలిసె. ఈ రాజేంద్రుఁడు జాగరమునాఁడు తానే హరికథచెప్పుటయుఁ గలదని తోఁచెడు. ఇది యాశ్చర్యకరమైన విషయమే? చూచెదఁగాక యెట్టివేడుక జరుగఁగలదో? (ప్రక్కనఁ గూర్చుండును).

(వెనుక యవనిక నెత్తఁగా- మృదంగాది వాద్యములవెంట రుక్మాంగదుఁడు హరికథోద్దేశమున గాన మొనర్చుచుండును. జనములునుందురు. రుక్మాంగదుఁడు హరికథా కాలక్షేప విధానముగా నుపన్యసించును. పిదప ముందఱి యవనికపడును).

మోహిని—(ముందఱికివచ్చి) ఆహా! ఏమి యీ రాజేంద్రుని విష్ణుభక్తియు గానవైశద్యమును, నద్భుతముగా నున్నవియే! తానే యిట్లుపన్యసించుచు జనులకెల్ల ముక్తిమార్గము గఱపుచుండ జనుల యాత్మలు వైకుంఠమున కరుగుటయరుదా? ఈ రాజేంద్రవరేణ్యుఁ జూడ నేను పైవేసికొనియున్న కుహక మోహమంతయుఁ దీఱి నిక్కంపు మోహ ముప్పతిల్లుచున్నది. అయినను జూచెద. ఈరాజు నెట్లు మరులుకొలుపవలయునో యావిధానమే తోఁచకున్నది. అతనియింటికి నేనేపోయి కనిపించుకొంటినా, పలుచఁదనమునకుఁ గారణమగు. ఇంకెట్లు చేయవలయు? ఆరాజు నను జూచు విధానమైన నెయ్యది? ఇతనికి గానమునందు మిక్కిలి ప్రీతియౌటచే గానమూలముననే యితనిమనసు గరఁగింపవలయు. దైవభక్తి మెండగుటచే నేనును నెక్కుడుగా దైవభక్తి గలిగియున్నట్లు నటించి మదికెక్కవలయు.

[ప్ర: (మాటలాడుకొనుచు) నిరువురు పౌరులు.]

1. పౌర—ఓరీ రాజుగారు మాత్రమే వెడలుదురఁట అమ్మగారు పోవరఁట. వినలేదా?

మోహిని—(స్వగతము) రాజుగారెక్కడకుఁ బోవుదురు. అమ్మగారేలపోరు?

2. పౌర—అమ్మగారును బోయియుండిన మాకే కాక మనయాఁడువాండ్రకు సహితము వాయనములు లభించుచుండెను.

1 పౌర—ఒక్కొక్క ఘటమున కొక్కమాడచొప్పున దక్షిణలిచ్చెదరు వినలేదా ?

2. పౌర—తెలియును లెమ్ము నేఁడు క్రొత్తగఁ జూచెదమా ? ఎప్పటికి నిట్లే కదా ?

(మోహిని ముందటికివచ్చి).

మోహిని—బ్రాహ్మణోత్తములారా ! రాజుగారెక్కడకుఁ బోయెదరు ? ఎప్పుడు పోయెదరు ?

1. పౌర—నీది యేయూరు ?

మోహిని—నేను పరస్థలమునుండి వచ్చియున్నవాఁడను.

1. పౌర—ఎంత పరస్థలమైనను మాఘమాసములో శివరాత్రి వచ్చుచుండఁగా, మారాజుగారు వింధ్యాచల ప్రాంతమునఁ జంద్రమౌళీశ్వరుని కయుత ఘటాభిషేకము చేయించుమాట తెలియదన్న నేమనవలయు.

మోహిని—ఔనయ్యా ! నేను దూరదేశమునకుఁ బోయియుంటిని గాన వినలేదు. శివరాత్రి మూఁడుదినములుమాత్రమున్నదే. ఇంకెప్పుడు వెడలెదరు.

1. పౌర—మారాష్ట్రములోనుండి యీ వృత్తాంతము తెలియదన్న నీ వెవరవో ? నీతో మాకేమిమాటలు పొమ్ము.

(పౌరులు నిష్క్రమింతురు).

మోహిని—ఇంతమాత్రము తెలియవచ్చెఁగదా ? నేను మున్ముందుగా నక్కడకే పోవుదును. (నిష్క్రమించును).

—:[తృతీయాఙ్కము సమాప్తము.]:—

—:0:—

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

—:0:—

చతుర్థాఙ్కము-ప్రథమరంగము.

—0—

వింధ్యపర్వతములోని యిష్టకామేశ్వరాలయము.

[ప్ర: మోహిని .]

మోహిని—మొన్ననే చతుర్దశి. అయుత కుంభాభిషేక మీ స్వామికి జరిగినది. పూజావిధానములన్నియు ముగిసినవఁట. ఈనాఁటివఱకు నాకారాజేంద్రుని జూచుట కాస్పదము కాలేదు. నేఁడీ స్వామియొద్దకు నా మహీశుఁ డేకాంత సేవకు వచ్చునఁట. ఇప్పుడు తప్పిన నింక సంవత్సరమువఱకు సమయ మొదవదు. సంగీతకళానిధియు, భాగవత శిఖామణియు, ధర్మమార్గ ప్రవర్తనాపారీణుఁడును నైన యీ రుక్మాంగదునిపై నాకేల యింత భక్తిపూర్వకమైన మోహము సంభవించినది! కపటమోహము పూని నాలుగుదినములు కార్యము చూచుకొని వ్రతభంగ మొనర్చుపాప నుద్దేశించియున్న నాకు నిటు నిక్కంపుమోహమున్న నే నేమి కార్యము చేయఁగలను ?

(లోపల రుక్మాంగదునిధ్వని “ మీరక్కడనే యుండుఁడు ”.)

మోహిని—అదిగో ! వచ్చుచున్నాఁడు. ఇంక నా కార్యమునకుఁ బ్రారంభింతును.

(అని వీణ పెట్టుకొని).

సీ. అంభోజభవ సురేంద్రార్చితచరణాయ
మరణదూరాయ నమశ్శివాయ
పద్మాప్తకోటిప్రభా దివ్యదేహాయ
మధుసంహరాయ నమశ్శివాయ
డమరుత్రిశూల ఖడ్గ కపాలహస్తాయ
మథితదోషాయ నమశ్శివాయ
గగనకల్లోలినీకలి తోత్తమాంగాయ
మౌళిచంద్రాయ నమశ్శివాయ

తే. గీ. మానిసంసేవితాయ నమశ్శివాయ
మదనదర్పహరాయ నమశ్శివాయ
మధువిరోధిశరాయ నమశ్శివాయ
మంత్రరూపాత్మకాయ నమశ్శివాయ.

ప్ర॥ రుక్మాంగదుఁడు (దూరమున).

రుక్మాంగ—(గానము నాలకించి) ఏ మీ గానచాతుర్యము! ఇట్టికాలమున, నెవ్వరీ యుమేశపూజకు వచ్చియున్నారు? ప్రత్యక్షముగాఁ గోకిలయే గానము నేర్చి పాడుచున్నట్లున్నదే! ఇంకింత విందును.

మోహిని—

కం॥ శూలిన్ గపాలమస్తక
మాలిన్ నయశాలిఁ జంద్రమౌళిన్ గ్రతుని
ర్మూలిన్ సుగుణాలిన్ శుభ
శీలిన్ సారంగచర్మచేలిన్ గొలుతున్.

రుక్మా—ఆహా! వీనులవిందైన యీ గాన మింతానంద మొసఁగుచున్నదే! లోనికిఁబోయి యెవరో తిలకింతునా? పూజాభంగ మొనర్చితినని యీ నారికిఁ గోపము గలుగునో?

మోహి—సీ. నీటఁదేలుశరంబు పాటసోలురసంబు
ధరియింపభరియింపఁ దలఁపఁడేని
ఉబ్బిపాఱెడియాలు బెబ్బులిబలుతోలు
జడలందునొడలందుఁ బడయఁడేని
యుగముగెల్చినచేఁదు జగముగెల్చినజోదుఁ
గడిసేయఁబోడిసేయఁ గలుగఁడేని
అలివేణివలిచంట నెలలేనివలియింట
నుండఁగాఁబండఁగా నోపఁడేని

గీ. ఈడువత్తురె మీసాటి కితరమూర్తు
లవనిమండలి దేవవేశ్యాభుజంగ
త్రిపురసంత్రాస జాహ్నవీతీరవాస
క్లేశభవభంగ యిష్టకామేశలింగ.

రుక్మాంగ—ఆహా! ఏమి యీస్వరవైఖరి! ఎందెందును నేను వినియుండలేదుగదా. పూజాభంగమైననుమానె. ఇంకేమైననుమానె. పోయి చూచివత్తును. (మెల్లఁగా లోనికిఁబోయి మోహినినిజూచి, దిగ్భ్రమము నభినయించి యొక్కింతసేపుండి వెలుపలికివచ్చి). అహా! ఎవ్వరీతరుణీలలామ! శచియో! రతియో! ఎవ్వరో యెఱుఁగఁ గదా? ఇది యేరాకన్నియయో యప్సరసయో యైయుండవలయు. కాకున్న నేను చూచినవెంటనే నాకీతరుణిపై నింతవ్యామోహము పుట్టునా? ఇక్కడ నేనుండి యీలలన పూజావిధానమైన పిదప నిక్కడకువచ్చెనా యెట్లయినఁ జేసి మాటలాడించి చూచెద.

సీ. కందుచెందనిసుధాకరపూర్ణబింబంబు
మెఱసిపాఱకయున్న మెఱుపుఁదీఁగె
పంకంబునందుఁ గీడ్పడనిమృణాళముల్
కవవిచ్చిచననిజక్కవయుగంబు
వికసించిమొగడనివిమలాంబుజాతముల్
కర్కశంబులుగానికరికరములు
చిలుకముక్కంటనివలఁతిబింబఫలంబు
తతకాంతిఁబాయనిదర్పణములు

గీ. అనఁగ నాననంబు నంగంబు హస్తముల్
చన్నుదోయి వాలుగన్నులూరు
లలఁతిమోవి చెక్కు లలరు నియ్యరవింద
గంధి యెచటనుండు కాంతయగునొ.

ఆతరుణి యప్సరవెలఁదియైయున్నఁ బూజావిధానమైన పిదప నట్లే యంతర్ధానముఁ జెందిన గతియేమి? లోనికిఁబోయి యిప్పుడే మాటలాడించెద. యేల భయపడవలయు! (లోనికిఁబోవ నుద్యమించి) వలదు. వలదు. అది దుడుకుతనమగు. దేవాలయమున దైవధ్యాన మొనర్చుచున్న యాతరుణీమణి యెవ్వరైనది యెఱుఁగక ప్రార్థనాభంగ మొనర్చి మాటలాడించుట పాడిగాదు. ఈ యెడ నేయుండి తిలకించుచుండెద. ప్రార్థన నిలిపినా పోయి ప్రశ్నమొనర్చెద. ఇంతలో నంతర్ధానమయ్యెనా దినదినము నిందేయుండి యెన్ని యేండ్లయినను మానక యాతరుణీమణుల సందర్శన మిచ్చువఱకు మార్గమునందెద.

మోహి.—సీ. గంగానదీఝాట కైరవాప్తకిరీట
శమనకవాట కుశ్యల్లలాట
వ్యాఘ్రాసురాఖేట వనజాసనకరోట
విబుధపర్వతకూట వేదఘోట
మృత్యువక్త్రచపేట మహీరపాదాశాట
జితకాలకూట యానతవిరాట
దూరీకృతారాట త్రుటితకుంభినిశాట
వరభక్తసంఘాట వజ్రఖేట

గీ. వాఙ్నిరాఘాట దురితపావకకృపీట
ఘనభుజాస్ఫోట భూమిపంకజవరాట
తాపసస్తోత్రవాచాట దక్షశాట
భీమశివలింగ హాటకస్తోమపోట.

(కొంచెమూరకుండి) ఆహా! ఆ ధరణీశవరుఁడు నన్ను దిలకించి యట్టే వెలికిఁబోయెు. మరల రాఁడయ్యె. ఏమికారణమో? నేనేపోయి దర్శించుకొందు. (వెలుపలికి రాఁ బ్రయత్నింప)

రుక్మా.—(స్వగతము) ఆహా! గానము నిలిపినట్లయ్యె. ఇంకఁబోయి విచారింతును. (లోపలికివచ్చును).

మోహి.—ఎవరుమీరు?

రుక్మా.—తరుణీ! నేను రుక్మాంగదుఁ డను పేరఁబరఁగు ధరావిభుఁడ. ఎండిన చెట్టైనను జిగిరించి యెులర్చురీతి మనోహరగానమున నీయుమానాథు స్తుతించుచు దిక్కులనెల్ల మిఱుమిట్లు నించుతేజమున విలసిల్లు నీవెవ్వరవు? (స్వగతము) హృదయమా! సంభ్రమింపకుము. అయ్యో! ఈ తరుణీమణి తానెవ్వరని చెప్పుచున్నదోగదా?

మోహి.—రాజేంద్రా! నేనెవ్వరైనదియు నెఱిఁగి కార్యమేమి? జనసంచారములేని యీ శైలభూమి భాసిల్లు నీయిష్టకామేశుపూజకే తెంచియున్నదాన నిక్కడను జనసంచారముండు భంగి యెఱిఁగితి, రాజేంద్రా! నీ విక్కడకేలవచ్చితివి?

రుక్మా.—కామినీ! నేను నేఁడు క్రొత్తగా వచ్చినవాఁడనుగాను. ఇప్పుడు బహుదినములనుండి ప్రతి యయిదు సంవత్సరముల కొకసారి శివరాత్రినాఁడీదేవునకు నయుత

ఘటాభిషేకమును జేయుచుండుటచే మొన్న శివరాత్రి యభిషేకమునకు శివదర్శనమున కేతెంచితి. భామామణీ! నీవు దేవవనితవేయగుదువు కాని యితరముకాదు. ఈ యెడకు దేవతలెవ్వరును వచ్చినవారి సందర్శించి యెఱుఁగ. అనుగ్రహించి చెప్పుమా నీవెవ్వగవు? ఏల యిక్కడకు వచ్చితివి?

మోహి.—రాజచంద్రా! నేను మోహిని యను పేరఁబరఁగు నప్సరసను. నేనును దేవదర్శనమునకై—

రుక్మా.—ఆహా! కాంతామణీ! నీవప్సరసవు కాకుండిన నొరులకు నిట్టి రూపవైభవముండునే? నీసందర్శనము లభించుటకు నెన్ని యజ్ఞములో యొనర్పవలయుఁగదా? నేనెంత ధన్యుఁడనైతిని. రమణీ! మనసున నున్నమాట నిక్కముగా వచింతునా? నిన్ను జూచినప్పటినుండియు నెనలేని వ్యామోహము నాకుఁగలిగె. నీవనుగ్రహింపకున్న నాజన్మమే నాకునలదని నిస్పృహ జనింపఁగలదు. అనుగ్రహించి నీ యాశ్లేష సుఖము నాకు నొసంగుదువా?

మోహి.—(స్వగతము) ఒకింత వేడుక యొనర్చెద. (ప్రకాశము) రాజేంద్రా! ఇదియా పురుషులమాట? ఎన్నఁడును జూడక యాకస్మికముగఁ జూచినంతనే మోహించుచు మోహించుటయే కాక మోహించితినని కొంకులేక వచించుచుఁ దారతమ్యము గణింపక యీతీరున సరసపు మాటలాడుట రాజధర్మమా?

రుక్మా.—రమణీ! నీయాన నిక్కముచవచించెద. నిన్ను మోహింపకుండుటకు నిన్ను దర్శించిన పురుషుల కెవ్వరికైన సాధ్యమగునా? నిన్నుఁ జూచినప్పుడే నాకు దిగ్భ్రమముగలిగి పరవశత ప్రాప్తించె.

సీ. చక్రవాకులమించు సవతుగాదనిపించు
వలిగుబ్బచనుదోయి చెలువుచూచి
నిండుచందురుకాంతి నిరసించునల్లంత
మొలకనవ్వులముద్దుమోముచూచి
యింద్రనీలపురంగు నెరపుసేయఁగఁజాలు
కుటిలకుంతలములకొమరుచూచి
మరుబాణములయేపు నెరపుసేయఁగనోపు
నిడువాలుగన్నులకడిమిచూచి

గీ. పొలపుమీఱిన నెలవంక బొమలఁజూచి
రమణఁదళుకొత్తుబింబాధరంబుచూచి
తలిరులనుబోలుమృదుహస్తములనుజూచి
వలవకుండంగ నెంతటివాఁడనబల.

నీవెవ్వరి వనితవో! యెవ్వరి గృహిణివగుదువో యను సంశయము వొడమినందునఁ బాపభయమున మేనునఁ దొత్రుపాటుగలిగె. నీవచ్చరవై యుండఁగూడదా యని మిక్కిలి కోరితి. నీవప్సరవేయై యుండుట నాభాగ్యమేకదా! పౌండరీకాది యజ్ఞములొనర్చినవారికిని ఘోరయుద్ధమున మరణము జెందినవారికినిగాక నినుబోలు నప్సరల సహావర్తనము లభింపదనుట నేనెఱుఁగుదును. అయినను మదనువాఁడి బాణములదాడి కోర్వఁజాలక యీప్రార్థన మొనరించెద, రమ్ము. నన్ను ధన్యుఁ జేయుము. నాకుఁగల యైశ్వర్యమునెల్ల నీస్వత్వముగా నే భావించి నా కేలిక పానివి గమ్ము. రమణీ! నీవు తడసిన నేనోర్వ.

మొకరిపిసాళితుమ్మెదలమూఁకకు గందపుగాలిరాకకున్
మకరపతాకు ఢాకకును మామిడిమోకకుఁ జంద్రుకాకకున్
బికములవీఁకకున్ సిరులఁ బేర్చినయామనియిచ్చుసికకున్
జకితమృగాక్షి యోర్వనిఁకఁజాలఁగృపామతి నాదరింపుమా.

కుసుమ కోదండుఁడు మనసీఁడు. ఏవీ! నీమనోహరాలింగనమిమ్ము.

మోహి—రాజేంద్రా! ఇట్లొనర్చుటవలన నీగౌరవమునకు హానికలుగదా? కన్నవారికై వీచి పిలిచినంతనే కలియఁగల కామిని యంచు నన్నెంచితివా? ఊరకుండుము. నాకుఁ గోపముగలుగు. నాదారిని బోనిమ్ము.

రుక్మా—మారనారాచములఁదూలి కడగానని యాపదఁ బ్రాణములఁ ద్యజింపనున్న న[illegible] నీయధరామృత పానమునఁజేసి రక్షించుటకంటె నీకింకొక దారిగలదా? కామినీ! నన్నుఁ దెగడకుము. అరగంటఁ జూడకుము. నిన్నే నమ్మియున్నాను. నీకంటె నితర మెఱుఁగను. నాకుఁ గలవన్నియు నీకే యర్పించెద.

మోహి—ధరణీధవా! నన్నిట్లు బాధపెట్టసాగితివి. దేవలోకమున విచ్చలవిడిగాఁ దిరుగాడుచు దేవేంద్రు ననుగ్రహమునకుఁ బాత్రులమైయున్న నన్నుఁ బోలిన యచ్చరలు భూమికిదిగి నీవెంత రాజవైనను నిన్నుఁబోలిన యొక్కరి వశమున [illegible]లఁగుట దగునా? ఏల నెఱవేఱని కోరికలు? నన్ను విడువుము. నీకు శుభమగును. పోయివచ్చెద.

రుక్మా—తరుణీ జనావతంసమా! నీకిట్టి నిర్దయయుండునే? నీవనుగ్రహింపకున్నఁ బ్రాణములు వాయుదునని చెప్పుమాట యతిశయోక్తిగాదు. ఔపచారికముగాదు. నాయాన నిక్కము. ఏల నన్ను నిరాదరణ మొనర్చి పోవనెంచెదవు.

అనుబంధము 11.

నిన్ను నమ్మిన యొకప్రాణిని బ్రాణాపాయమువలనఁ దప్పించుటకు నింత యుపేక్షయా? నీ చరణములంటి వేఁడెదను. నినుమానను.

మోహి—ఆహా! రాజన్యా! ఇదియేమి నీయపేక్ష. దేవవనితనైన నేను నీతో నెట్లు మెలఁగనేర్తు. అంతఃపురమున నెందఱో నీకుఁ దరుణులున్నవారే వారి కనుచర భావమున నేనెట్లుండనేర్తు. ఇదికానిపని. నీకుఁ దెలియదా? ఊరక దేవదర్శన మొనర్చి నీదారిఁబొమ్ము.

రుక్మా—రమణీమణీ! నీవె నన్నింత కటాక్షించితివా! నాయువతులఁ బుత్రుని నా సర్వస్వమును నీయాధీన మొనర్చువాఁడ. నీమాట జవదాటక మెలఁగువాఁడ.

మోహి—రాజేంద్రా! మోహమునఁ గన్నుగానక, కార్యసాధనమునకై యేమేమో వచియింపవచ్చుఁగాని యనియన్నియు జరుపుటకగునా? నీవపేక్షించినది క్షణిక సౌఖ్యము. అది లభించినవెంటనే యభిలాషలన్నియుఁ గడముట్టఁబోవు. తరువాత నొకవిధమగు మోహముండదు గదా? ఏల తెలియనిభంగి మాటలాడెదవు. [illegible] మాటంతయు నీకు జరుపుటకు సాధ్యమగునా?

రుక్మా—కామినీ! నాసదుద్దేశము సంశయించిన మాటలాడి నివ్వు నాకెంతయు దుఃఖమొనర్చితివి. అదే! అంగనా యిష్టకామేశు పాదపద్మములాన వచించెద. నీమాట నేజవదాటువాఁడఁగాను. ఏల నన్నింత పరీక్షించెదవు? నను నీకృపకుఁ బాత్రునిగాఁ జేయుమా?

మోహి—ధరణీవరా! నీకెందఱో తరుణులుందురే? పుత్రుఁడును నున్నవాఁడని నీవాడిన మాటవలనఁ దెలిసె. నీదారలతోఁగల యుపభోగము చాలదా? చూచిన వారినెల్లను రూపవతైన మాత్రముననే యేమి? ఇటు కలయఁగోరుట ధర్మమా? [illegible] యాచరణము నీభార్యలు సమ్మతింతురే? నీకు సుఖమా? నాకు సుఖమా? ఏదియును నీకోరిక.

రుక్మా—మోహినీ! నాభార్యలెల్ల నేఁగోరినవెంటనే నీకుఁ జరణదాసులుగా నుండుటకు నామోదింపఁ గలరు. నాపుత్రుఁడు నీపుత్రుఁడేయగుఁగదా? ఇంకేల నీవిషమ పరీక్ష? ఎట్లును నను గృతార్థుఁ జేయక నీవుఁ దప్పదు. అపరమేశునాన వచించెదను. నిన్నుమానిన వనితాంతరప్రసక్తి నే నిచ్ఛయింపను.

మోహి—ధరణేశా! ఇష్టకామేశా! నినుదర్శించి పూజయొనరింప వచ్చియున్న నాకు నెట్టి తగులము ఘటించితివి?

రుక్మాం—వనితామణీ! ఇంకఁ దామసింపకుము నన్ననుగ్రహింపుము. పూర్ణాభిలాష వశమున వాంఛించిన నీకౌఁగిలి దయచేయుము.

మోహి—అయిన నీవు నన్ను విడువవు?

రుక్మాం—నిన్ను విడుచుటకా యింతసేపునుండి నేనిట్లు ప్రార్థించుట?

మోహి—రాజచంద్రా! అప్సరసలగు మాకు మానవసహవాసము నూతనము కాదు. అయిన నన్ను నీవు గౌరవించినన్నినాళ్లును వనితాంతర ప్రసక్తి నీవు మానెదవనియు నాయాజ్ఞ నీవుండఁగలవాఁడనియు నీవు నమ్మకమగు ప్రమాణమొసంగితివా నేను నీమాటకు సమ్మతింతును.

రుక్మాం—(మోహిని చేతులుబట్టుకొని) రమణీ! నన్ను కృతార్థుఁజేసితివి. నను ధన్యుఁజేసితివి. నీ కేరీతిఁ బ్రమాణముచేయుమన్నను జేయుదును. నాపుత్త్రునాన వచించెదను. అదే! ఆలయమునను న్నయిష్టకామేశునాన బాసఁజేయువాఁడ. నీవు నన్ననుగ్రహించినన్నినాళ్లు పెఱవనితలఁ గాంక్షింప. నీవేమిమాటచెప్పినను నించుకంతైన జవదాఁటక జరుపువాఁడ. ఇంకనైనను నన్ను నమ్మితివా? నీయాలింగనము నేయార్జించితినని యెంచవచ్చునా? (ఆలింగనము చేసికొనఁబోవ).

మోహి—(తప్పించుకొని దూరముపోయి) నిలు మింత త్వరగేల? నీవు ప్రమాణవాక్యము నాయిష్టకామేశునొద్దనే వచియింపుము. పిదప నూరికిఁబోయి నీవనయముల కన్నిటికి నామోదించితివని నీపట్టమహిషి యెవ్వరో యామెతోడను నీపుత్రవతియగు నీకాంతతోడను బలికింపుము. పిదప నీయిష్టానువర్తనమున నేనుండుదాన.

రుక్మాం—రమణీ! సమధిక వ్యామోహమునఁ దల్లడిల్లుచున్న నీ కేమి పరీక్ష చేసినను నెట్టి ప్రమాణము గోరినను సమ్మతించువాఁడనే. అయిన మరల నూరికిఁబోయి పుత్రవతియగు నాయగ్రమహిషి తోడను సమ్మతించినమాట పలికించుమనుట నీయాలింగనమునకు నంతరాయము కల్పించితివే యిదెట్లు సహింతును.

అనుబంధము 12.

మోహి—నీవు నన్ను జూచి చూడకముందే యింత మోహపుమాటలాడితివి. నీ మోహము క్షణభంగురమగు నేమో యనుభీతిచే నీకింతవకాశమిచ్చితి. అదిగాక తత్కాలమున నుద్భవించిన యంధమోహమున నీవు నను జేపట్టుట నీమహిషి కయిష్టమైనప్పుడు మానవుమ నీకట్టి దుస్థితియు నెట్టి దుఃఖమును గలుగఁగలదో నీవెఱుఁగవా? అది నీకు లేకుండఁజేయుటకును నీసమయము నభిలషించితి.

రుక్మాం—కానిమ్ము. నీయిచ్చచొప్పున నెఱవేర్చెద. ఎట్లును నీయిష్టానువర్తనమున మెలఁగనెంచియున్న నన్ను నీవెళ్లేలుకొన్నను విహితమేకదా? పోదము రమ్ము స్వామి దర్శనమునకు. (లోనికిఁబోయి) మోహినీ! ఈశ్వరమేశు నెదుటఁ బ్రమాణము చేయుమన్న నీయ చేతు నిర్వహించెదను.

మోహి—నాథా! నాకేమియుఁ బ్రమాణమువలదు. నీమాటకంటె నిదిగొక యెక్కువయా? ఊరక నీమనసరయఁగోరి యడిగితిఁగాక. నీవు మాటయిచ్చి యుండిన దేచాలు.

రుక్మాం—మనోహారిణీ! నీవెట్టి యుదార దయాగుణభూషణవు. నిన్ను జేపట్టుట నాకెంత ధన్యత. నీవు వలదన్న మానితిఁగాక నేనాడిన మాటకంటె నీయెడ నొనర్చు ప్రమాణము నాకెక్కువ యనుపించదు. చెప్పినది చెప్పియేయున్నాను. మనకింత సమ్మదమావహింపఁ జేసిన యీయయామామనోహర నిష్టకామేశు నుతింతము.

సీ. దంభోళిధరసతీ తాంబూలపేటీషు
దహనబింబాధరీస్తనభరేషు
శమనశుద్ధాంతయోషాఫాలభాగేషు
నిఋతిసాధ్వీముఖనీరజేషు
కంధినాయకబాలికాకర్ణపత్రేషు
గంధవహాంగనాకచభరేషు
రాజరాజాంతఃపురస్త్రీకరాగ్రేషు
కరకంఠభామినీకటితటేషు

గీ. చంద్రశకలంతి హారంతి చందనంతి
విశదహాసంతి హీరంతి విచికిలంతి
దర్పణంతి దుకూలంతి తవయశాంసి
క్లేశభవభంగ యిష్టకామేశలింగ.

సీ. కోటిమన్మథరూప హాటకాచలచాప
చటులబాహాటోప శరణుశరణు
శ్రుతిచతుష్టయఘోట శుభ్రగంగాజూట
జలజాసనకరోట శరణుశరణు
వ్యాఘ్రాసురధ్వంస వర్ణితమీమాంస
చంద్రఖండవతంస శరణుశరణు
భుజగేంద్రకేయూర భువనత్రయాధార
సద్భక్తమందార శరణుశరణు

గీ. సతతకరుణాఘనాపాంగ శరణు శరణు
సామజాసురమదభంగ శరణు శరణు
శైలకన్యామనస్సంగ శరణు శరణు
శరణువిశ్వేశశివలింగ శరణు శరణు.

మోహిని—(ముందఱికివచ్చి స్వగతము) ఆహా! ఈరాజవరుపై నాకెంత మోహము జనించినది. ఈయనకుఁగల దైవభక్తియు స్తోత్రనైపుణ్యమును జూడఁ నవకాశము కలిగినంతనే నాయెడ మోహమెక్కడ తిరుగునో యను భీతి నాకు జనించుచున్నది. అట్లతఁడు ప్రీతి మాకలించిన నే నెట్లోర్వఁగలదానను. ఏమి చేయుదును. (ప్రకాశము) రాజేంద్రా! ఏమేమో దీర్ఘాలోచన చేయునట్లున్నావు.

రుక్మాం—ఏమియులేదు. నావీనులకు చల్లఁగ నాథా! యని సంభోదించితివికాని నీకౌఁగిలియైన నొక ముద్దయిన నాకీక మసలఁ జేసితివేయని చింతించుచుఁ దీఱని యభిలాష వశమున నిన్నడుగుదునా వలదాయని యోచించుకొను చుంటిని.

మోహి—కౌఁగిలికి ముద్దునకు మాత్రము నాథా! నన్నింత యాచింపవలయునా! నీ వపేక్షించిన కార్యమెల్ల నేనును నొనర్పవలసిన దాననేగదా?

రుక్మాం—అట్లయిన నే ధన్యుఁడ కడుధన్యుఁడ. (అని యాలింగనము చేసి ముద్దిడును.)

(యవనికపడును.)

—:o:—

చతుర్థాఙ్కము-ద్వితీయరంగము.

—o—

రుక్మాంగదునంతఃపురము.

[ప్ర: కోమల-చంద్రకాంత (రుక్మాంగదుని భార్యలు.)]

చంద్ర—కోమలా! ఇంక మన మెట్లు సహింపవలయును? ఎంత వేఁడికొన్నను రాజన్యుఁడు తిరుగువాఁడా? ఆ కాంతను మరులుగొని ఘోరప్రమాణ మొనర్చియున్నాఁడు దీనికేమి చేయుదము?

కోమల—చంద్రకాంతా! దీని నూరక యిట్లే పోనిచ్చిన బ్రతికినన్నాళ్లు మనకు దుఃఖము గలదే! రాజునకు భోగినులెందఱో యుందురుగాక యెన్నఁడైనను నితరుఁ గలియఁగూడదని ప్రమాణము చేయించుకొనునే! వనములలోని వెలయాలగు నా కామిని కిట్టి సాహసమొదవెఁగాక.

చంద్ర—కోమలా! మనమిప్పుడు మనోధైర్యముఁ జూపకున్న మనకార్యమంతయుఁ జెడిపోవు. మనమెల్ల విజృంభించిన మమ్ము మాత్రము విడువఁగలవాఁడా యీ రాజేంద్రుఁడు? తుదకామోహినియే భీతిఁజెంది కళవళించి పరువెత్తునట్లు చేయఁజాలమా?

కోమల—చంద్రకాంతా! మనమెల్ల నీరాజేంద్రు నగ్రమహిషియగు సంధ్యావళిని మున్నిడుకొని ప్రయత్నమొనర్చితిమా కార్యసాధనము కాఁగలదు. ఆయమ యేమిచెప్పునో యరయుదము. అదే యీ యంతఃపురమున నయ్యెడ నే యామె గనుపించుచున్నది. పోయి విచారింతము రమ్ము. (అని యిరువురును రంగము ముందఱికి వచ్చెదరు).

[ప్ర: సంధ్యావళి.]

చంద్ర, కోమ—అక్కా! సేవించెదము (నమస్కరింతురు)

సంధ్యా—(వారినిరువురిని నాలింగనముఁ జేసికొని) చెల్లెలులారా! సుఖమున్నారా?

కోమల—అయ్యో! ఎట్లు సుఖము జనింపఁగలదు?

సంధ్యా—ఏమి యిట్లాడెదరు?

చంద్ర—అక్కా! ఏమియు వినలేదా? మననాథుఁడు నీయొద్ద కింకను రాలేదా? వృత్తాంత మేమియు వినలేదా?

సంధ్యా—ఏమి? ఏమి? నాథుని క్షేమమైన నాపదగలిగెనా? సుఖముగ నున్నాఁడని యింతకుమును వింటినే!

చంద్ర—అక్కా! అట్లయిన నీవెఱుఁగవు. సవిస్తరముగా వివరించెద. మననాథుఁ డిష్టకామేశు సేవకుఁబోయియున్న కాలమున మోహినియను నప్సరను దిలకించెనఁట. మోహించెనఁట. ఆ కాంత తన్నుమానిని వనితాంతర ప్రసంగము విభునకుఁ గలుగ రాదనియుఁ, దనమాట నెన్నఁడును జవదాఁటరాదనియు, విభునితోఁ బ్రమాణ మొనర్పించి, తన పాణిగ్రహణమునకు నీవు ముఖ్యము సమ్మతింప వలయుననియు, నీసమ్మతి వడసిన పిదప నే పాణిగ్రహణము గావింపవలయుననియు నింతినర్థము జరిపియున్నది. మా ప్రమాణములు మా భాగ్యసంపదయు నిప్పుడు నీచేనున్నది. నీవు మాత్రము సమ్మతింపకపోతివా యా మోహిని చప్పుని ముఖమున వచ్చినదారి పట్టుకొని యూరేగిపోవఁగలదు. దృఢమానసమున నీవీ కార్య మొనర్పవలయునని నీ చరణములపైఁ బడి వేఁడువారము. (ఇరువురు నమస్కరింతురు).

సంధ్యా—ఎవ్వరు చెప్పిరి మీకింత వృత్తాంతము?

చంద్ర—ఒకరని చెప్పఁగునా? ఊరంతయు నీగజిబిజి నిండినది. నా దాసివలన నీ వృత్తాంతమంతయు నే నెఱిఁగితి.

సంధ్యా—నిక్కమే యాయెనన్నచో. మననాథుఁ డీరాత్రి యింటికివచ్చి రెండుదినములు కావచ్చినను, దన శుభవర్తనము నాకొసఁగ కున్నాఁడు. బాలుని భాగ్యంబంగను మాత్రము మింతెనుముండుఁ బిలిపించుకొనియుండె. ఆ బాలునకు నాయనగారితోఁ జెప్పఁ గూడని చక్కఁదనముగల యొక కాంత వచ్చియున్నదనియు నాయమ నాకుఁ బినతల్లియని చెప్పిరనియు నాతోఁ జెప్పె. నాయొద్దను సంకోచము తోఁచ నేరమన్నాఁడని యిప్పుడు తోఁచుచున్నది.

చంద్ర—అక్కా! చెప్పితిమే అంతయు నీచేతనున్నది. నేఁడో రేపో నాథుఁడు నీసమ్మతి యడుగ రావచ్చును. నీవుమాత్రమీయకుండుము.

సంధ్యా—చెలులారా! మీకేమజ్ఞాన మిట్టిమాటలాడెదరు? నాథుఁ డపేక్షించిన కోరిక జరుపుటకంటె సతికింకొక్క పనిగలదా? అతఁడాజ్ఞయిడిన భంగి జరుప కున్న నది పాతివ్రత్యమునకే భంగము గలిగించుఁగదా? యోచింపుఁడు మీరు చెప్పి నట్లొనర్చుట కానిపని. అవశ్యము నా సమ్మతి యొసఁగెద.

కోమల—అయ్యో! సోదరీ! ఎవతెయైన కాని తాను విభునకు మెచ్చులాఁడియైనఁ గావలసిన సొమ్ములు, వేఱభిలాషములన్నియుఁ గలిగించుకొనవచ్చుఁగాని విభుని శరీరమునకుఁదన కంటె హెచ్చగు స్వాతంత్ర్యము గల యతని భార్యల యొద్దకుఁ బోవరాదని ప్రమాణము చేయించుకొనునే. అదియొక్క సతియా? దానియెడఁ గృపఁజూపవచ్చునా?

పతివ్రతయగు భామిని ఇట్టి ఘోర ప్రమాణముఁ గోరునే? కన్నవారిఁ గలయు వేశ్య యగుటచేఁగదా! అదింత సాహసమున కుద్యమించినది.

సంధ్యా—చెలులారా! మీరెల్లఁ దప్పక పొరపడితిరి. మన నాథుని మోహము నాకర్షించె నేయని యా కాంత యెడఁగలిగిన యీర్ష్యచే నిట్లాడెదరు గాక యొక్కించుక యుక్తాయుక్తములఁ బరిశీలించితిరా మీకుఁ బశ్చాత్తాపబుద్ధి కలుగకపోదు. ఆ తన్వి ప్రమాణము కోరినది యెట్లుండినను మననాథుఁడు ప్రమాణము నిచ్చినదిగదా ముఖ్యము. నాసమ్మతి యిప్పించెదనని విభుఁ డెంతయో ప్రీతితో నిచ్చినమాట తప్పఁజేయ నగునా? నాపై నెంత ప్రీతియో నాయెడ నెంత విశ్వాసమో యుండకున్న నాథుఁ డామాటఁ జెప్పియుండునా? ఆ విశ్వాసమునకు నేనై భంగము దెచ్చుకొందునా? అది యటుండనిండు. ఏవేళయందుఁగాని యెట్టి కార్యము పట్లఁగాని నాథుఁ డేమభిలషించినను నామాట నడపుట పతివ్రతయగు మానినికిఁ దీఱనిపని. అందునకుఁ దప్పి పాతివ్రత్యమునకు భంగముఁ దెచ్చుకొందునా? నాచేతఁగాదు. నా పరిపాలనమునకు నే నవశ్యము సమ్మతించెద. మీరింకొండాడకుఁడు.

కోమల—అక్కా! నీకేమో మాటలాడెదవు గాని, విశ్వాస భంగము గాని పాతివ్రత్య భంగము గాని నీవలన నెట్లు సిద్ధించును? నీవుసమ్మతిమాట యిచ్చుటయును నీయనుసంటయు స్వాతంత్ర్యము నీకు లేదా? అట్లైనో నేను సమ్మతింపనని చెప్పిన, నేమాత్రమును దోషము గలుగదు. నాథునిమాట జరుపలేకపోయిన దోషము సిద్ధించునని నీవాడ నెంచితివా? కానిమ్ము. ఆదోషము నీవు సమ్మతించుటవలన రాఁగల ఫలముతోఁ దలఁగూర్చఁజేయుము. ఏది యెక్కువగునో? ఆఫలము మహాఘోరము. నీయంతకు నీవై పతివియోగము ఘటించుకొని యంగలార్చుటొకటి. అట్టి వియోగము లభింప నున్నప్పుడు పతియుండియు లేనివాఁడే యగుఁగదా? అది వైధవ్యమునకంటె నికృష్ట స్థితియని నేనెంచెద. అది యటుండ నీతోఁగూడ నాథుని యువతుల కంతయు వియోగము ఘటిల్లఁజేయుఫలము నీ వరయలేవైతివే? ఈదుర్విధి యెక్కువగునా? ద్రోహకాంక్షచే నొక్క వేశ్య యుపదేశించిన మాటపై యుక్తాయుక్తములరయక తత్పాణిగ్రహణ దుస్సాహసమునకు నీసమ్మతి యడుగవచ్చినప్పుడు వలదనుటవలనఁ గలిగెడు దోషమెక్కువగునా? అమ్మో! ఇంతరయలేవే? అనుగ్రహించి మామాట పాటింపుము.

సంధ్యా—తరుణీమణులారా! మఱియొకమాట మీరే యోచించుకొనుఁడు. పాతివ్రత్యముల్లంఘించుఁగాక యా మోహినిపై నెంతయో తీఱరాని యభిలాష లేకున్న మననాథుఁ డట్టి ప్రమాణముఁ జేసియుండునా? నే సమ్మతి యొసంగని కారణమున నయ్యభిలాష తీఱకున్న నతని మన సెంత నొచ్చునో? అతనికట్టి యాపద గలుగనో? అది

కొంచెము విచారింప వలయునుగదా? నాథుని కష్టమైన నాపదగలిగిన మనమొప్పవు గాని భరింపగలమా?

అనుబంధము 14.

కోమల—అక్కా! నీవొక్కతె లేనిభీతి తెచ్చిపెట్టుకొనియెదవు. ఏమో సమయ దోషమున మోహిని యిష్టపడుచుండ, నప్పటికి కేదో ప్రమాణ మొసంగెఁగాని యా మోహిని లభింపక పోయిన మనవిభుని కట్టి యాపదయైన రాఁగారణములేమి? అది వెడలి పోయినంతనే యొక పక్షి లేక రెండు దినములు కొంచెము మనోవిచారము కలుగవచ్చు నని యెంచుకొన్నను నదియు కాలగతిని నేమది చుండగను మరల విహరింగలఁడు. ఇట్టిపనికి సాహసించి సామాన్య వేశ్య లభింపకపోయి నంతనే శోకము ముంచినట్లెంచుదునా?

సంధ్యా—అక్కలారా! మీరెంతమాత్ర మాలోచించుకొనుచుండు. ఆ మోహిని సామాన్య వేశ్య యంటిరి. ఎంతపనికైన సాహసింపఁగలది యంటిరి. ఒకవేళ నాథుని మాటకు నేసమ్మతింపకున్న నాకాంతి మనసుత్రిప్పి తన పాణిగ్రహణమునను నా సమ్మతి లేకున్నను నొప్పుకొని విభుని జెట్టిపట్టుటకద్యాంతర మేమైన నున్నదా? అప్పుడు నే నెట్టిదాన నగుదును? విభునిమాట త్రోసివేయుటగాక విభుని మనసున వంత జనించు కార్య మొనర్చినదాన నగుటగాక యింకెన్నఁడును విభుని ప్రేమనవడయుట కర్హత లేనిదాన నగుదును. ఆ మోహిని నామనసరయఁగోరి నాసమ్మతియను నెపము గల్పించి యుండినను గల్పించి యుండవచ్చుఁగదా? దానికి నేనైన చెనుతనము దెచ్చుకొందునా? మన నాథుఁ డొకవేళ యేకారణము లేకయే మమ్ముఁ గన్నెత్తి చూడక నిరాదరణ మొనర్చిన మన మేమొనర్పఁగలవారము? నే సమ్మతి యీకున్నఁ గారణము లేని నిరాదరణమునకుఁ గారణ మొకటి కల్పించి యిచ్చినట్లగు. సమ్మతి యిచ్చిన పిదప నెప్పుడైన నా మోహినికే యనుగ్రహము గలిగి మఱల మనవిభుఁడు మమ్మాదరించుటకు నాస్పదము కలుగవచ్చును. కాని సమ్మతి యివ్వకున్న నా మోహిని కరుణించినను విభుని యనుగ్రహము వడయుట దుస్తరము. తరుణీమణులారా! యోచించుకొలఁది యీరీతి సమ్మతించుటకు నెన్నియో కారణములు కనపడుచున్నవి. చూచితిరా! నాథుఁ డిచ్చటికివచ్చి రెండుదినములయ్యుండియు నాసమ్మతి వడయుటకైన, నను జూడరాకున్నాఁడు. ఆమాట దుగుటకుఁ గొంకి కర్తవ్యము లేక యోచించునట్లున్నది. నాథునికిట్టి తొందఱపాటు కలిగించుట నాకుఁబాడియా? కాగితము లేఖినియుఁ నిందు (అని యక్కడనున్న కాగితమును లేఖినియు గ్రహించి జాబు వ్రాయును).

కోమల—అక్కా! ఏమి జాబువ్రాసితివి?

సంధ్యా—(జాబు చదువును).

"సీ. అనఘుఁడౌరుక్మాంగదావనీశ్వరులకుఁ
దమముఖ్యదాసిసంధ్యావళిసతి
చరణంబులకుమ్రొక్కి సలుపువిజ్ఞప్తులు
ప్రాణేశమీరువింధ్యాద్రిసీమ
మోహినీకాంతను మోహించుటయు నామె
వనితాంతరాసక్తినదలుమనియు
దీనికినాసమ్మతినిబొందుమనియుఁబ్ర
మాణంబుగైకొన్నమాటవింటి

గీ. సంతసంబునిండెఁ జాలగౌరవమయ్యె
మీకుమదిసంప్రీతిమీఱుదిదియె
లిఖితమూలమన్నలీలనాసమ్మతిఁ
బంపియున్నదానఁబ్రాణనాథ.

నాథా! ఇష్టకామేశు సన్నిధి నప్సరస్త్రుణియగు మోహినీ కాంతకును నీకును గలిగిన సమయ నియమమునెల్ల వింటిని. ఆ కాంత నిన్నుఁ జేపట్టుటకు నాసమ్మతి యొక్క నియమముగాఁ గోరి యున్నదని వింటి. ఈ యాచరణము నాకెంతయు గౌరవము గలిగించు నందులకు సంతసించుచు నీవడుగుటకు ముందే నాసమ్మతి యనఁగా నా మోహినీ కాంతఁ దప్ప నీ యితరకాంతలతో సంసర్గ మొనరింపకుండుటకు నే నొప్పుకొందునను సమ్మతి నోటచెప్పుటకంటె వ్రాతమూలమున వచించుటయే యొప్పునని యీకమ్మ వ్రాసియున్నదాన.

నిరతము నిన్ను దైవముగా భజించు,
సంధ్యావళి."

చంద్రకాంతా! ఈకమ్మ యీక్షణమున నెవ్వరితోడనైన మన నాథు నొద్దకుఁ బంపుము.

చంద్ర—అక్కా! కొంచెము యోచించుకొనుము.

సంధ్యా—అటులైన నేనెవ్వరితోడనైనఁ బంపెదను.

చంద్ర—కోపగింపకుము. ఇట్లిమ్ము (జాబుతీసుకొని లోనికిఁబోవును).

కోమల—అక్కా! నీవాలోచించినది యుక్తమనియే దీర్ఘాలోచన మొనర్చిన నాకుఁ దోఁచుచున్నది. ఇంకే కారణము కాకుండినను నీవు వచించిన తుద కారణము కలదు కదా యదియేయున్న మోహిని తరువాత నీసమ్మతి వలదని చెప్పఁగల కారణము. అది మిక్కిలి సమర్థమైనదని నాకుఁ దోఁచుచున్నది.

సంధ్యా—అంతకంటె ముఖ్యకారణము నాథునాజ్ఞ జరుపుటయే. చెలియా! పాతివ్రత్య ధర్మాచరణమున నెంతమేలు కలదు. సావిత్రిదేవి తన పాతివ్రత్యప్రభావమున మృతపతిని బ్రతికించుకొనియె. ఇంక నంతకంటె నెక్కుడగు కార్యము కలదా?

[పునః ప్రవేశము: చంద్రకాంత.]

సంధ్యా—పంపితివా సఖియా! యాజాబును?

చంద్ర—అప్పుడే పంపితిని. నాథుఁడిందువచ్చునేమో యని నిరీక్షించుచు నింతవఱకు నుసలితి.

సంధ్యా—నాథుఁడిందేల వచ్చునని కొంటివి?

చంద్ర—వింధ్య ప్రాంతమునుండి మఱలివచ్చినపిదప నిన్నుఁ జూచుటకును, నీసమ్మతి వడయుటకును మొగములేక యింతవఱకు దిక్కుతోఁచక సంకోచించు నాతనికి నీవాజాబుపంపుట తూగియాడు వానికిఁ బట్టువేసినట్లయ్యెఁగదా. కావున పరుగెత్తివచ్చు ననుకొనుచుంటిని.

[ప్ర: మోహిని (వెలుపటి ప్రక్కన జాబుచేపట్టి).]

మోహిని—(స్వగతము) ఆహా! ఇదియేమి ఋణానుబంధము. నాకృత్రిమ మోహామంతయు యథార్థ మోహమై పరిణమించె. రుక్మాంగద పట్టమహిషి సమ్మతిగోరియుంటిఁగదా? అది యనుగుమనుటకే నాకు నోరెగయకుండె? నేనడిగివచ్చెదనని యా రాజేంద్రుఁడు పలుమాఱు చెప్పినను, నామె యొప్పదనియు నప్పుడు శంకరు సన్నిధానమున నొనర్చిన ప్రమాణమునకు భంగముకలిగిన నేనెక్కడ నతని మానిపోవలసి వచ్చునోయను భీతిచే నామనోహరు మంగళాంగ దర్శనమైన నిరంతర మొనర్చుచుందునని కలదని యాఁపుచు వచ్చితి. ఇప్పుడట్లడుగుటకుముందే సంధ్యావళీదేవి యీజాబు పంపవలయునన్న నెంత మహోదారగుణము? ఎంత పారమార్థికము? ఎంత పరోపకార పరత? ఎంత యాత్మతిరస్కారము? ఇట్టి మహోదారతిలకను దర్శించుకొననే వలయుఁగదా?

(లోపలికై పుఁజూచి)

ఏమంటి దాసీ! అక్కడనే కూర్చుండియున్నారా? ఈముప్వురిలో సంధ్యావళి యెవరు? ఓహో! ఆమధ్యయున్న యామెయా? మోముచూచిననే మహాత్మ్యము తెలియుఁగదా? (సమీపించి) సంధ్యావళీదేవి!

సంధ్యా—(స్వ) ఆహా! ఎవ్వతె తరుణీమణి. చూడ్కికి మిఱుమిట్లు గొలుపుతేజముఁ గలిగియున్నదే? ఈమె మానవవనిత యగునా? దేవవనితయగునా?

మోహి—అమ్మా! ఈజాబే నీమహోదారగుణమంతయు నాకుఁజాటిచెప్పె. మీనాథుఁడు నాయొద్దనుండిన కాలమున మీదాసి తెచ్చియిచ్చె. అతఁడు నాచేతికిచ్చె. చదివితి. నీపరోపకారపారీణత నెఱిఁగితి. నిన్ను దర్శించుకొను కుతూహలము వొడమి నాథుని యనుమతివడసి యేతెంచితి. నే మోహిని యను నచ్చర చేడియను.

సంధ్యా—(శీఘ్రముగ తిలేచి) అమ్మా! మోహినీదేవీ! నానాథునికి నంతనురాగము గలిగించిన నీవు నాకెంతయుఁ బూజనీయావు. అమ్మా! నీవీయెడకు రావలసియుండెనా? ఒక మాట చెప్పియంపియుండిన నే వచ్చియుందునే? నీయనుగ్రహ విశేషము మమ్ముమా నాథుని భాగ్యరాశియుంచె. దేవతలకైన భజనీయమైయున్న యప్సరస్తరుణివగు నీవు నాథుని జెట్టపట్ట నలయునన్న, నతని భాగ్యవిశేషమే కాదా? ఇంక నీయట్టి దుర్లభ్య కాంతామణితో మాకెల్లరకు సపత్నీత్వము చేకూఱవలయునన్న మాభాగ్యమెంతెనవచ్చును! కూర్చుండుము.

మోహి—(కూర్చుండి) అమ్మా! నిన్ను దర్శించుట నాను భాగ్యోదయమే. నీవు వ్రాసినకమ్మ చూచినవెంటనే, నీయెడ నాకెంతింతనరాని భక్తి పొడమె. నాతప్పులున్న క్షమింపుము. వింధ్య ప్రాంతముననున్న నిట్టకామేశు భజించువేళ నీనాథుని సందర్శనము నాకు లభించె. ఎనలేని మోహాబ్ధి మునిఁగితి. ఊరక చెట్టపట్టక వనితాంతర ప్రసక్తిమానుటయే కాక యటుమానుటకు నీసమ్మతివడయుటయొకసమయముగా నభిలషించి ప్రమాణము గైకొంటిని. ఒకయెడ మోహాతిరేకమును మఱియొకయెడ నీవు సమ్మతింపకున్నఁ బ్రమాణభంగమును నిష్ఠాభంగమును నగునని భీతియు బాధింపఁ దొడఁగె. ఇట్టి కాలమున నీకమ్మఁ బంపి పుణ్యము గట్టుకొంటివి. ఒక సమ్మతి యిచ్చితివి గదా? ఇంకొకసమ్మతి సమక్షమమున నిను వేఁడుటకై నేనువచ్చితి. అదియేమన్న—

సంధ్యా—అమ్మా! సమ్మతియని నీవనకుము. నీయాజ యేమైనను నెఱవేర్చెదను. నీ వడుగుటకుముందే యది యెట్టిదయినను నాయంగీకారమున్నదని నమ్ముము.

మోహి—అట్లయిన ధన్యనైతి. నాప్రార్థన వచించెదను. స్వామి సన్నిధిఁ బ్రమాణ మొనర్చియున్నందున నీసమ్మతివడయక నాథుని పాణివట్టుటకు శక్యము కాకుండెఁ గాక యది నెఱవేర్చినపిదప నాకూరిమ సమయము నే మానుటకు నాకుఁబూర్ణస్వాతంత్ర్యము గలిగె? కావున నే దండనుండువఱకు వనితాంతర ప్రసక్తి మ్మాన

వలయునన్న సమయము నేనై వదలుకొనెన. నన్ను మీలోఁ జేరినదానిఁగాఁ దలంచి నన యందఱి యెడ నేకరీతిగా మననాథుఁడు వర్తించుటకు నీసమ్మతి కావలయునని ప్రార్థించుదాన.

కోమ, చంద్ర—(మోహినికి నమస్కరించి) అమ్మా! మోహినీదేవీ! నీవు మాతల్లివి మమ్ము నానంద పయోరాశి ముంచితివి.

సంధ్యా—కాంతాలలామా! నీకెంత మహోదారగుణము! మాయెడ నక్కటికము కలిగి ప్రమాణమునైన మఱలించి యింతనుగ్రహింతువే! ఎంతటి ధీరగుణము! మమ్ము నీ చెల్లెండ్రఁగా దాసులఁగా నేలిన నదియేమాకుఁ బరమార్థము.

అనుబంధము 15.

(యవనిక దిగజారును.)

——:o——

చతుర్థాఙ్కము-తృతీయరంగము.

——:o:——

ఉద్యానవనము.

[ప్ర: మోహిని-రుక్మాంగదుఁడు.]

రుక్మా—అలివేణీ! చూడు మప్పుడే సాయంకాల మగుచువచ్చె. ఆచక్రవాక దంపతులకు లభింపనున్న వియోగమునకై యవి యప్పుడే తపించునటులున్నది.

మోహి—నాథా! ఇప్పుడు వచ్చినట్లున్నదే మనమీ యుద్యానవనమునకు! మధ్యాహ్నమున వచ్చితిమి. అప్పుడే సాయంకాలమయ్యెనా?

రుక్మా—మోహానుబంధమున్నందున మనకుఁ బ్రొద్దే తెలియదయ్యె. ఈప్రొద్దుచేత మన మోహము మమ్మెంతయు గ్రుడ్డివారిగా నొనర్చినది?

మోహి—అటుగాదు. మన మొక్కయాట యాడితిమిగదా? దానివలనఁ బ్రొద్దు తోఁచకపోయినది.

(గోపల భేరీధ్వని.)

నాథా! ఏమి భేరి మ్రోయుచున్నది? ఇదేమి రణభేరియా?

రుక్మా—కామినీ! ఇఁక మూఁడు దినములు నన్ను విడువుము. ఈదినము దశమి. సాయంకాలమైనది గనుక యేకాదశీ వ్రత నియమమును జాటించుచున్నారు. ఇప్పటినుండి విష్ణుధ్యాన మొనర్పవలయు. రాత్రి భోజనములేదు. రేపంతయు నుపవాసము. రాత్రి జాగరము. మఱునాఁడు సూర్యోదయమునకే పారణ. పగలంతయు నిద్ర లేకుండ నుండవలయు. మఱల రాత్రిభోజనము వర్జింపవలయు. ఈ మూఁడు రాత్రులును నీవియోగము నాకెంత చింత ఘటిల్లఁజేసినను హరివాసర వ్రత నిష్ఠ మానని నాకు విధిలేదు. ఇప్పటికిదియే కడముద్దుగా నుండుఁగాక (అని యాలింగనము చేసికొని ముద్దిడఁబోవ.)

మోహి—(దూరముపోయి) నాథా! ఇదియేమి పిడుగుపాటు తెచ్చితివి. ఇట్టివ్రత మెందైనఁగలదా? నీవేమో సులభముగ మూఁడుదినములంటివి. అవి నాకు మూఁడు యుగములౌట విచారింపవైతివే? సర్వసుఖము లనుభవింప నాస్పదము గలిగించునట్టి వయసున్నకాలమున నిదియేమేకాదశి? విడువుము. ముసలితనము వచ్చినప్పు డేకాదశి నియమము లన్నియు నింక రెండునాళ్లెక్కుడగా నుపవాసము నుండియైన నడిపింతువఁట? ఇప్పుడేటికి వదలుము. నాకౌఁగిటికిరమ్ము.

రుక్మా—మోహినీ! నేనెట్టి మాటకైనను దాలుదుఁగాక, యీవ్రతమును మాత్రము నీవు చులుకనగ మాటలాడితివా నేనోర్వను.

మోహి—ఇదియా నీసరసము? సుఖరీతి దేవలోకమున మెలఁగుచున్న నాకు లేని యాశలు గల్పించి, లెక్కలేని ప్రమాణములుచేసి యిటు కొనివచ్చినది నీవేకాదశీ వ్రతమొనర్చి నీ శరీరము శుష్కింపఁ జేసికొని నామోహము శుష్కింపఁ జేయుటకా? ఇది నేనుమాత్ర మెట్లోర్తును? నాథా! ఏల యీ భ్రాంతి? వదలుము. అలపూఁబాన్పుపై వినోదక్రీడల మెలఁగుదము రమ్ము.

రుక్మా—మోహినీ! ఇంకొండనకుము. ఇది నాచేతఁ గానిపని.

మోహి—రాజేంద్రా! నామాట లించుకైన జవదాఁటనని నాచెట్టపట్టితివే? ప్రమాణమొనర్చితివే? పురుషులయొక్క మాటనిలుకడ నిప్పుఁడుగదా నాకుఁ దెలిసినది? ఘోరప్రమాణ మొనర్చి పదిదినములైనఁ గాలేదే?

రుక్మా—మనోహారిణీ! నీచరణములపైఁబడి వేఁడికొందు నన్ను మసలింపకుమా? నీమాట యెట్టిదైన నొనర్తునని ప్రమాణ మొనర్చినది నిక్కమే. ఆ ప్రమాణమునకై నా ప్రాణమైన నాకంటె నెక్కువగు నేపదార్థమైన నొసంగెదఁగాని యీ యేకాదశీ వ్రతము మాత్ర ముజ్జగింపను. అనుగ్రహించి యీ యుద్దేశము మానుమా?

మోహి—నాథా! ఒక పనికిరాని యేకాదశినాఁ డుపవాసముచేసి సగము చచ్చుట మానుమని వేఁడి నందులకు నీప్రాణమేం యొసఁగెదనంటివి. ప్రమాణమైనఁ దప్పెద నంటివి?

లయగ్రాహి.

ఆలయమునందుఁగల బాలురు కుటుంబినియు
జాలిఁబడుచుండఁ జని శైలగుహలందుం
బేలవలెనుండియుఁ గపాలముగ భాసమును
గేలనొకదండమును వ్రేలితుదదర్భల్
పోలధరియించి మృగజాలములఁగూడిఫల
మూలములుపర్ణములు గాలిభుజియింపన్
జాలిచరియించు మునిలీల నుపవాసముల
నేలమదిఁగోరెదు నృపాలకులచంద్రా.

ఇంతన్యాయ మెందైనఁగలదా? విడువరాని ప్రాణమే విడుచుట కొప్పువాఁడ వింక నన్నవలీలగా విడువఁగలవుగదా? ఇంక నేనేల యిందుండవలయు.

రుక్మా—(కోపమున) తరుణీ! అప్పుడే చీఁకటిపడియె. నేను హరిభజన మొనర్పవలయు. ఇంకఁజాలు నీ మోహప్రసంగము, ఇంతజ్ఞానమా? భగవద్విషయమున భక్తిగలవారి నెట్లయిన నింకింత భక్తి వెలయునట్లు చేయుటమాని చెడుమార్గమునకుఁ ద్రిప్పఁ జూచుట పాడియా? ఇంకూరకుండుము. నీమాట జవదాఁటువాఁడఁ గానని నేనొనర్చిన ప్రతిజ్ఞ కర్థమిదికాదు.

మోహి—(స్వగతము) ఆహా! నేఁ గడుదూరము పోవనిచ్చితి. ఈ విభునెడ నాకుఁగల మోహ మగ్గలముగదా? ఎట్లు మానిపోవఁజాలుదు? (లేవఁబోవు).

రుక్మా—ఏమి లేచెదవు? (చేయివట్టి నిలిపి) నీవును నాతోఁగూడ నేకాదశీ వ్రతము నాచరింపుమా? పోయి స్నానమొనర్చిరమ్ము. భగవద్ధ్యాన మొనర్తము.

(యవనికపడును.)

—:చతుర్థాఙ్కము సమాప్తము:—

———:0:———

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

---:o:---

పఞ్చమాఙ్కము-ప్రథమరంగము.

---o---

పర్వతసాను దేశము.

[ప్ర: రంభ-ఊర్వశి-మేనక-తిలోత్తమ.]

రంభ—చెలులారా! కొంచమైనను దాక్షిణ్యముచూపక మనము బుద్ధిచెప్పవలయు.

ఊర్వశి—రానిమ్ము. దానిఁబట్టిన దయ్యము నేవిడిపించెదను.

[ప్ర: మోహినిని బిలిచికొని వరూధిని.]

వరూ—అక్కలారా! ఇదిగో యీ మోహినిని బిలిచికొనివచ్చియున్నాను. రుక్మాంగదు నిద్రపుచ్చి వచ్చియున్నది.

(మోహిని యందఱికిని నమస్కరించును).

ఊర్వశి—చాలును నిలుపుము నీనమస్కారములు. నీ విక్కడినుండిపోయి యెన్ని దినము లైనది చెప్పుము? అట్లేల తలవంచుకొని యున్నావు? ఏలపలుకకున్నావు?

రంభ—ఏమే మోహినీ! సిగ్గులేదా? చెప్పుము మూఁడు నెలలు కాలేదా?

మేనక—ఇంకనైన రుక్మాంగదుని పొందు తృప్తిడెనా-లేదా?

తిలో—అక్కడ నెవ్వరు విటులు దొరకక యిక్కడకుఁ బరుగెత్తివచ్చితివా? లేక నీ ముద్దుమోము చూచి నీపనియంతయు నేనే చేయుచు నీకు సెలవిచ్చితినా?

రంభ—కాదే మోహినీ! నీతలదన్నిన వాండ్రెందఱోయుండఁ బదిదినముల లోపల, రుక్మాంగదు వ్రతము చెఱుచు యుక్తిశాలిను లెందఱోయుండ నేనే నీ కార్యము చేయుదునని ముందుఁబడి వచ్చితివే. ఇందులకా?

మేనక—దేవేంద్ర భోగముకంటె-సోమయాజుల భోగముకంటె-యుద్ధహత వీరుల, భోగముకంటె రుక్మాంగదు భోగము నీకంత మెచ్చునకు వచ్చినదియా?

ఊర్వశి—దానితో నేమిమాటలే? ముద్దుమ్ముండ. పోదము రండు. దీని బిలుచుకొని

పోయి దేవేంద్రునకుఁజెప్పి [illegible] వచ్చిన యపరాధమునకుఁ గొన్నినాళ్లు యమ యాతనల కొప్పఁజెప్పుదము.

మోహి—అక్కలారా! నను [illegible], నిక్కముగా నాకు బుద్ధిసూఁద్యము గలి గెను. ఇంక మసలను. [illegible] మూఁడుదినములలోనే యేకాదశి రాఁగలదు. ఎట్లయినను కార్య సాధన [illegible] కొని వచ్చెద. నన్ను మన్నించి విడిచిపొండు.

ఊర్వశి—ఇంక నీమాటలపై మాకు నమ్మకము గలుగఁగలదా? ఆ రుక్మాంగదుఁ జూచిన వెంటనే నీ కెదలేచి అంగలార్పఁ గలవు. నీకు తగినది యమలోకమే? నీ వొనరింప నున్న కార్యమునకు వేఱొకరిని నియమింతము లెమ్ము. కొన్నినాళ్లు నీవు యమ లోకమునందుండి వచ్చిన నీభోగాపేక్ష శాంతమగును.

మోహి—మీకు నమస్కరించి వేఁడికొందును. నామాటనైనఁ జూడుఁడు ఇన్నినా ళ్లిక్కానినై నే మసలిన నేర మొప్పుకొందును. ఇంక మూఁడు నాళ్లుకదా! వేగడువు గోరుట? అనుగ్రహించి నాకొసంగుఁడు.

మేనక—ఊర్వశీ! ఏమో మిక్కిలి చెప్పుకొనుచున్నది ఈమూఁడు దినములు గడువు నిత్తము. మోహినీ! ఈసారిమాత్రము నీవు కార్యసాధనము గావింపక కామోన్మా దము చూపితివా నిన్ను యమయాతనలకు నప్పగించుట యట్లుండఁగా వేమంద ఱము గలసి నీకొసంగఁగల యవమానమును బాధలును నీ వూహించుకొనఁ జాలవు.

రంభ—రంకులుండ. మేముందఱము జీవ వైకుంఠోత్సవమునఁ దనపని సహితము చేసి, బాధపడుచుండఁగా సిగ్గులేక తానొక మానవునిప్రక్కనఁ బరుండి యానందపడు చున్నది, దీని కేటికను జే? ఈ మూఁడు దినములు విడిచిన సాధింపఁగలదనుకొంటివా? చెప్పనఁగొట్టిఁ బిలుచుకొని పోవుదము మావరూధినిని రుక్మాంగద జయమునకై పంపుదము.

తిలో—(మోహినిఁ గాలదన్ని) ఆవును. దీనింగృపఁజూడరాదు. గడు వేమిగడువు? దాని పిండము. ఈ మూఁడు నెలలు పనిపాటలులేక సౌఖ్య మనుభవించినది యింక వచ్చునా? పోదము పిలుచుకొని దేవేంద్రు నొద్దకు.

మోహి—(నమస్కరించి) అక్కలారా! నామాటనైనఁ జూడుఁడు. మూఁడు మా సములు బాధపడితిరిగదా? ఇంక మూఁడు దినములకేల కక్కసించెదరు. తప్పక కార్యసాధన మొనరించి మీబాధలు మాన్పెద.

ఊర్వ—చెలులారా! పోవనిండు. ఈ మూఁడు దినములలో నేమి చెడఁగలదు. మోహినీ! అందఱి పాదములు ముట్టి యింక రుక్మాంగదునిపై మరులునఁ గార్యహాని గావింపనని ప్రమాణము చేయుము.

మోహి—(అందఱి పాదములుముట్టి నమస్కరించి)

ఆ. వె. కోపగింపవలదు మీపా...కాన
మూఁడునాళ్లలోనముద
గార్యసాధనంబుఁగావింతు
దరసితప్పులన్నియక్కలార.

(ముందు యవనిక పడును.)

—:0:—

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

మోహిని పడకటిల్లు.

మోహిని పండుకొనియుండును.

[ప్ర: తిలోత్తమ.]

తిలో—(లేపి) మోహినీ! ఈనాఁ డేకాదశి. రంభాదులగు మనవారు నిన్ను హెచ్చరించుటకై నన్ను బంపియున్నారు. అప్పుడే సాయంకాలము కావచ్చె. ఈరాత్రి లోపల నీవొనరింపఁదగిన కార్యము నొనరింపక పోయితివా తత్ఫలమును గుఱించి చెప్పఁ బనిలేదుగదా? మహోత్సాహతో మేమందఱము విమానములపైనుండి నీకార్యము నిరీక్షించుచుందుమని వచింపుమనిరి. రేపు సాయంకాలమునకు ముందే నీవేతెంచి మమ్ముఁ గలిసికొనవలయునని చెప్పుమనిరి. హెచ్చరిక!

(నిష్క్రమించును).

[ప్ర: రుక్మాంగదుఁడు.]

రుక్మా—(స్వగతము) ఏమికారణమో తెలియకున్నది. హరిభజన మొనర్చుచు జాగరము సేయుటకై వచ్చుచుండిన మోహిని యీనాఁడు రాదయ్యె. పోయి విచారింతుఁగాక (మోహిని యొద్దకువచ్చి) మోహినీ! అదేల శయనించియున్నావు. పద్మనాభ దేవాలయమునకుఁ బోవలసి యున్నదిగదా? ఏకాదశినాఁడు పడకపై శయనింతువే? నీకేమి బాధకలిగె?

మోహి—మనోహరా! నాకుఁ గలిగియున్న బాధ యింతంతనఁ జాలదు నా. అదితీర్ప నీచే నున్నది.

రుక్మా—ఆహా! మోహినీ! నేఁడేమి క్రొత్తమాటవింటిని? నీకుబాధగలిగి నేతీర్ప సాధ్యమున్న యోచింపవలయునా? నీవింత యాజ్ఞాపించినఁ జాలుఁగదా?

మోహి—నాథా! నీవనుటకేమి. ఉపచారముకిట్లాడెదవుగాక నిక్కముగా నీవొనరించుటకు సంశయింతువని బాధపడుచున్నాను.

రుక్మా—తరుణీరత్నమా! నీవిట్లన్న నేనేమన నేర్తును? నీయెడ నాకుఁగల పూర్ణమోహము నెంత సంశయించినట్టులయ్యె. అది యటుండుఁగాక. ఇష్టకామేశు సన్నిధానమున నీమాట యేదియున్నను జవదాఁటువాఁడఁ గానని ఘోరప్రమాణము నొనర్చితి నే? దానినెట్లు మఱవసాధ్యము?

మోహి—మోహమునకేమి? ప్రశంసనీయమగు నీదక్షిణ నాయకత్వము నినుజేపట్టిన యందఱి యెడను నేకరీతిగా మోహ ప్రాచుర్యమే గావించు. ఇంకఁ బ్రమాణమున్ననో పురుషులు రాజులును నగువారికి లక్ష్యముండేఁగలదా? మీరెల్ల వారిజాక్షులందును వైవాహికములందును ప్రాణవిత్తమానములభంగమందును జకితగోకులాగ్రజన్మరక్షణమందును బొంకినను నఘము పొందదని కుసుర్చుకొని యున్నారే? మీకు బొంకఁగూడని విషయమే లేదు. అన్నియు నిందులోనే యణఁగి యున్నవి.

రుక్మా—దేవీ! ఇదియేమి యీనాఁడిట్లు పరీక్షచేయసాగితివి. అప్పుడే పదిగడియల రాత్రియయ్యె. ఏకాదశీ పుణ్యకథ వేళ మీఱినయ్యె. చెప్పుము నీయభీష్టమైన దేమి? నాకు సాధ్యమున్న నవశ్యము నెఱవేర్చెద. దేవాలయమునకుఁ బోవు వేళయయ్యె.

మోహి—ఇప్పటికైన నిది ప్రమాణమేనా? నమ్మవచ్చునా?

రుక్మా—నమ్ముము. నీయాన-నాయాన, యీయాయమేళునాన నెఱవేర్చెదను. ఎట్టి ఘనకార్యమైన నొనరింపఁ బ్రయత్నించెద.

మోహి—ఘనకార్య మొక్కటి కాదు. అఘటన మేమియులేదు, నాథా! చెఱకువిలుకాని బాధకు సహింపఁజాలక యన్యథా శరణముఁ గానక నిను వేఁడవలసి వచ్చియున్నది.

అనుబంధము 16.

రుక్మా—(చెవులు మూసికొని) హా! నారాయణ! నారాయణ! పాపము శాంతమగుఁగాక, పాపముశాంతమగుఁగాక. మోహినీ! ఇదేమి మొఱకుఁదనము? ఈనాఁ

డేకాదశి యగుట మఱచితివా? దినదినము కాలముగలదే? నేఁడును రేపు ద్వాదశియుఁ బోనిమ్ము. ఇష్టవిధానమున ననంగ క్రీడలఁ దేలుదముగాక. తప్పాడితి ననుము. ఈమాట యుజ్జగింపుము.

మోహిని—అహో! దైవమా! నేనెంత నమ్మియుంటిని? ఇష్టకామేశు నాలయమున నాన యొనర్చినందున కిదిఫలమా? నిమిత్తమునకుముందు నాయభీష్టమెట్టిదైనను జెల్లింతునని వచించిన సత్యమున కిదిఫలమా? పనికిరాని యొక యేకాదశీ వ్రతమునకే యింత యసత్య మాడవలయునన్న నింక నాయభీష్టము నీవెట్లు చెల్లింపఁగలవు? ఎట్టి ప్రమాణ మొనర్చినను సత్యభాషణము నిలుపఁజాలవని నిన్ను సంశయించినది నిర్హేతుకముకాదుకదా? అయ్యో! నేనెంత నమ్మితిని! ఆ యిష్టకామేశుని దర్శించుకొను బుద్ధి నాకు నాఁడేల పొడమె? పొడమెఁగాక వచ్చినదాన నీరాజన్యు నేల చూచితి? చూచితిఁగాక నాకీ పృథివీపతిపై మోహము జనింప నేల? జనించినంతనే యణఁచుకొని నేసమ్మతింప నంటినే? ఆ పట్టె పూర్ణముగాఁ గొనవలెను సాధింపక యతని ప్రార్థన నియ్యకొంటి నేల? ఇయ్యకొన్నను నామాట పాటించునని నమ్మితి నేల? ధరావరుల వృత్తాంతమంతయుఁ బూర్ణముగా నెఱిఁగియుండియు నీ భూవిభుఁ డొనర్చిన ప్రమాణమును విశ్వసించితి నేల? అకటా! ఎంత బేలనైతిని? ఎంత యాపదకు గుఱియైతిని. ఎంత భ్రమంగిపోయితిని? సరివారిలో నెంత పలుచఁదనము దెచ్చుకొంటిని. ఎన్నెన్నో యజ్ఞము లెన్నెన్నో ఘనకార్యములు ప్రకటించిన మానవులకుఁ గాక చిక్కని నాయట్టి యప్సరస యొకరాజమాత్రునికి సశరీరసుఖమియ్యఁ దలపడి వచ్చినందునకు నాకుఁ దగిన శిక్షయేకదా? రాజేంద్రా! ఇంకానతిమ్ము. నీప్రమాణమునమ్మిన వివేకశూన్యతకు నాకుఁ దగినశిక్ష యొసంగితివి. నీపూర్వజన్మమున నొనర్చిన తపఃఫలమున నీమాటలకు బేలనైపోయి నీకిన్నినాళ్లు చిక్కియుంటి. ఇంక నే వెడలిపోయెద. నీమాట నీకొప్పఁ జెప్పెద. మాయప్సరస్త్రీలకెల్ల నీయమోఘ సత్యనియమము వచించి నాయొక్కదాని చేటువలన వారినందఱి నిట్లు మోసపోవకుండ నొనర్చెద. (లేచును).

రుక్మాం—తరుణీ జనవతంసమా! నీవిట్లాడుట పాడియా? నాల్గుమాసములనుండి నను బాలించుచువచ్చితివే? ఒక్కనాఁడైన నాయెడ నపరాధమునకుఁ గారణముండెనే? మీఱరాని యేకాదశీ వ్రతముగాక, నీయభీష్టము చెల్లింపకుందునే? నీకుఁ గన్నీరేల కలిగె? నన్ను మన్నింపుము. నాయపరాధముల క్షమింపుము. ఇది నాకు సాధ్యముకానిపని. చూచితివా! నీకిట్టి ప్రణయకోపము కలిగినవేళ నిన్ను గౌఁగిలించుటకును, నీకన్నీరు ముద్దాడుటకును, నీచెక్కులంటి-చేతులంటి-చరణములంటి వేఁడుకొని యూఱార్చుటకును నీ యేకాదశీ వ్రతమే యభ్యంతర పఱచుచున్నదిగదా?

సీ. ఘనవేణి నీ చెక్కుఁ గనఁగంటి నా మోహ
మొగిఁ దెలుపంగ లేకున్నవాఁడ
వనజాయతాక్షి నీ ప్రణయకోపము దీఱ
నిన్ను గౌఁగిటఁ జేర్పకున్నవాఁడ
చరళాక్షి నీ మోహపరితాపమాఱ నీ
కన్నీరు ముద్దాడకున్నవాఁడ
మానినీమణి నన్ను మన్నింపుమని కాళ్ల
నొరఁగి వేఁడఁగఁ జాలకున్నవాఁడ

గీ. వదలరాని యేకాదశీవ్రతముగాక
కారణం బొండు గలుగదు నారసాక్షి
బాసఁ జేసెద నింతైన మోసమెఱుఁగ
నన్ను మన్నింపవే మదనాగయాన.

మోహి—మహీధవా! నీవును, నీ యేకాదశియు సౌఖ్యముగానుండుఁడు. నాకేల యింక నీగొడవ? నీవేకాదశినే పెండ్లియాడితివిగాక, నాచెట్టపట్టితివా? ఎట్లును బోయెదఁగదా? నాకేమియుఁ గొదవగలుగదు కాని నిను జూచిన, నత్యంతమగు దుఃఖము గలిగెడు. భూరమణా! మీపూర్వీకులు సత్యరక్షణమునకై యెన్నెన్నో కార్యము లొనర్చిరి. తమప్రాణములనైన నిచ్చిరి. లోకమున నెందఱు రాజులుండలేదు? ఎందఱు చక్రవర్తులుండలేదు? ఎంతపాటుపడి, యెన్ని దుఃఖములకోర్చి, వారు సత్యధర్మమును రక్షించిరి. నీవు మూఢుఁడవై, యరకాసుచేయని యేకాదశీవ్రతమునకని విడువరాని సత్యవ్రతము నవివేకివై విడిచెదవేయని పరితాప పడుచున్నదాన. ఇది రేఁగుఁబండ్లు కొనుటకు ముత్యములు పోసినట్లయ్యెఁగదా? నీకర్మమునకు నే నేమి చేయుదాన? అసత్యపాపము నొప్పుకొంటివా? ప్రమాణధిక్కృతికియ్యకొంటివా? వచింపుము కడమాట. నేఁబోయెద.

రుక్మాం—ఇది నా దుష్ప్రాప్తి యనవలయునా? లేక నీదుశ్చరిత మనవలయునా? నాప్రాణములైనఁ దృణప్రాయముగ మానుదుఁగాక, యసత్యపాపమునకు నేనియ్యకొందునా?

మోహిని—మాటలాడితివిగాక, కార్యమున నేమి చూపితివి?

రుక్మాం—తరుణీ! ఇంకూరకుండుము. నాకుఁ గోపమువచ్చును. సభక్తితాత్పర్యమున విష్ణుసేవయొనర్చుచుఁ దిరుగరాని మానసముతో నిశ్చలనిష్ఠ నేకాదశీ వ్రతముజరుపుచున్న

నాకు వ్రతభంగ మొనర్చురీతి నిట్టికోరిక కోరెదవా? అదివలదనిన నాకు సత్యభంగమా? చాలునీచాతుర్యము. నేనసత్యవాదినైన, హరివాసరమున నీతో రమింప సత్యవ్రతుండగు పతినే కోరుకొనుము. ఇంకనైన నేమి?

మోహిని—రాజేంద్రా! నీసాహసమును, నీవాచాలత్వమును నెంతనవలెను. అసత్యమాడియు, నందునకుఁ గుందుటమాని నాపైననే తిరుగబడి ప్రమాణములు సరకుగొనక, యసత్యముకాదని వాదించెదవే? ఇంకనాపై- నన్నే కోపగించెదవే? ఇదిజాణతనము కాదా? పోనిమ్ము. ఇదిప్రమాణమైనదియు నప్రమాణమైనదియు, దీర్చువారు లేకుందురా? అదితరువాత విచారింతమఁట. ఇప్పుడైనవచింపుము. నామాట యెట్టిదైనను, జవదాఁటనని స్వామికోవెలయందుఁ జేసినప్రమాణమును బట్టిసాధించెద. నేను నేఁడేకాదశియైనను, నేమైనను నిన్ను విడువను,

రుక్మా—మోహినీ! నావ్రతనైష్ఠికత నిన్ని దినములు చూచియు, నీవెఱుఁగవైతివా. ఇదినాకుసాధ్యమగునా?

అనుబంధము 17.

కలసియున్న నారాజ్యమంతయు నీకొసంగి యడవుఁ జేరుమనుము. నాభార్యలనెల్ల నీకు దాసులుగానొనర్చి యూడిగము చేయింపుము నాకుత్తుకయైనను, నాకొమారు కుత్తుకయైనను, ఖండించి నీయెదుటఁ బెట్టుమనుము. ఏదైననొనర్తుఁగాక, యీ వ్రతోపసంహారము మాత్రము నాచేతఁగాదు.

మోహిని—నిక్కమా? ఇదితప్ప నీవింకేమైననునడిగిన నీయఁగలవా? ఇత్తువా? ఇదియైనఁ బ్రమాణవచనమేనా?

రుక్మా—నీవేప్రమాణము చేయుమన్నను జేసి తప్పక యొసంగుదును.

మోహిని—అట్లయినకానిమ్ము. నీవు నీకొడుకు తలకోసి యిచ్చెదనని వచించితివికదా? ఆకార్య మొనరింపుము.

రుక్మా—హా! దైవమా! (అనిమూర్ఛిల్లును)

మోహిని—(రుక్మాంగదునకు శిశిరోపచారములు చేయుచు) రాజేంద్రా! రాజేంద్రా! ఆహా! ఎంతకార్యమాయెను. సేవకా!

[ప్ర: సేవకుఁడు.]

నీవీక్షణమునఁబోయి రాజుగారు మూర్ఛిల్లియున్నారనిచెప్పి తగినయౌషధములు తీసుకొని రాజవైద్యుని రమ్మనుము. ఆహా! నేనెంత క్రూరకృత్య మొనర్చితి. నామనోనాథునకెంత యాపదగలుగునట్లొనర్చితి. అచ్చరలలో నెందఱోయుండిరి గదా! నే నేల యీవ్రతభంగ కార్యమునకుఁబూనితి.

[ప్ర: తిలోత్తమ (పైనుండివచ్చి)]

తిలో—మోహినీ! పైనుండి నేమంతటము వినుచున్నారము. మంచిమార్గముఁబట్టితివి. మనకార్య సాధనమునకు నిదియే సమయము. ఇదియేదారి. తిరిగితివా! పనితప్పును. భద్రము. భద్రముసుమా? (నిష్క్రమించును.)

[ప్ర: (శీఘ్రగమనమున) రాజవైద్యుఁడు సంధ్యావళి-కోమల చంద్రకాంత-ధర్మాంగదుఁడు.]

సంధ్యా—అమ్మా! మోహినీదేవీ! ఏల యీరాజన్యున కీమూర్ఛగలిగె?

మోహిని—వైద్యచంద్రమా! ఏదేనిచికిత్సయొనర్పుము. తెలివిగలిగింపుము. అమ్మ సంధ్యావళీ! దాఁపనేలచెప్పెదను. నేనీరాజన్యు నొకస్వల్పకార్యమపేక్షించితి. అదితన యేకాదశీవ్రతమునకు భంగముకలిగించునని యొసఁగఁడయ్యె. నామాటమీఱఁడని యతఁడొనర్చిన ప్రమాణమును నిర్బంధించితి. ఏమన్ననుమానక తనకొడుకు కుత్తుకనైనఁగోసియిత్తుఁగాక యీకార్యము నేఁ జేయనని మనస్వీగా నను గోపగించుకొని మాటాలాడె. నేనును నీకొడుకు కుత్తుకయే కోసి యిమ్మంటి మూర్ఛిల్లియున్నాఁడు.

కోమల చంద్రి — ఓసి! దురాత్మురాలా! ఓసిగయ్యాళి ఇదెట్టికోరికయే? సుకుమారు కంఠచ్ఛేదన మొనర్చుటకు రాజేంద్రుఁ డెట్లోర్వఁగలఁడు. ఇంతదౌరాత్మ్య మెందైన వింటిమే?

(వైద్యుఁ డుపచారము చేయఁగా రాజునకుఁ దెలివిగలిగి లేచి కూర్చుండును).

రుక్మా—హా! మోహినీ! నాకెంతటిపిడుగుపాటు గలిగించితివి. సతీమణులారా! మీరువచ్చియెంత సేపైనది? మోహినీ! నీక్రూరకృత్యము మానితిననుము. తప్పాడితిననుము. నిర్బంధము మానుము. నాపైఁగరుణ రానిమ్ము.

సంధ్యా—మోహినీదేవీ! చేయరాని కార్యములు చేయుమనిపతిని నిర్బంధపెట్టుట పాతివ్రత్యమునకే భంగము కలిగించునదికదా?

సీ. కామినీమణికి మంగళసూత్ర మేచాలు
శృంగారముల కెల్లఁ జెలువుచూప
ధవళలోచనకు నైదువతనంబే చాలు
వైభవంబుల కెల్ల వన్నెఁబెట్ట
నంబుజాననకుఁ బుణ్యాంగనాత్వమే చాలు
రాజసంబుల కెల్లఁ దేజమెసఁగ
సతికి నాథుఁడు దృఢస్థితినుండుటే చాలు
భాగ్యలక్ష్ముల కెల్లఁ బ్రభ దనర్ప

గీ. నెన్ని జన్మములందుఁ బద్మేక్షణులకుఁ
బతిహితంబునకంటె శోభనముగలదె
యిహపరములిచ్చు హృదయేశుమహిమ దెలియ
కధిపుమదినొవ్వఁజేయుట యగ్రమగునె

మోహిని—నీధర్మోపదేశము నాకు ననపేక్షితము. పాతివ్రత్యమంతయు నీవేయెఱిఁగిన దానవనుకొంటివో? రాజేంద్రా! ఏదైననొకటి నీవొనర్పకున్నఁదీఱదు. వ్రతము మానెదవా? కొడుకుఁజంపెదవా?

కోమల—నాథా! దీనికేలయిట్టియున్నతి? దీనిమాటజరుపకున్న జగత్ప్రళయము కాఁగలదా? తొలఁగింపుము నీయింటినుండి? ఇట్టిక్రూరచింతయొనర్చుదాని నాదరింప వచ్చునా?

చంద్రకా—ఇదికోరినకోరిక జరుపనేవలయుననుటంత నిర్బంధమేమి? ఎవతెయైనను, గొడుకుఁజంపుమని నిర్బంధపెట్టుదుర్జాతి గలుగునే?

మోహిని—సవతులారా! మీకేమి కావరము హెచ్చినదా? నోటికడ్డములేక మాటలాడు చున్నారు? మిమ్మీన్యాయము తీర్పుఁడనియెవ్వరైనఁ బిలిచిరా? పిలువని పేరంటము గావచ్చి, కాలులువల్క సాగితిరా? ఊరక నాలుక బిగఁబట్టి పడి యుండుఁడు. మిమ్మెవ్వరునీతులడుగలేదు.

కోమల—వేశ్యా! ఇది నీకులము తప్పితముకాని నీతప్పితము కాదు. కన్నవారిఁగలసి మోహ మన్నమాట మూలఁబెట్టి మనఁగలసామాన్యను నక్కటికముగలదా? సదసద్వివేకము గలదా?

మోహిని—ఔనే! సిగ్గులేక పతియెదుటనే వేశ్యతో సరిగట్టుకొని నాట్యమొనర్చినట్లు మాటలాడితివే? నీవు ప్రచ్ఛన్న వేశ్యవుగావా?

సంధ్యా—అమ్మలారా! మీరేలవాదించుకొనియెదరు. నిలువుఁడు.

మోహిని—రాజచంద్రా! నాకుఁ బ్రత్యుత్తరమిచ్చుటకుఁ జేతఁగాక నాసవతులఁగ్రమ్మించి నను దిట్టింపసాగితివా? నాకేమియునవలదు. సత్యముజరుపలేక పోయితివనుము. మాటయిచ్చి తప్పితివనుము. ఆమాటాడుము. నాకింకేమియువలదు. ఇట్లేవెడలి పోయెద.

ధర్మాంగ—జనకా! నీవేలయోచించెదవు? వ్రతభంగమైన నాప్రాణమైనఁగదా మాపిన్న తల్లి మోహినీదేవికోరికొనుట? ఎన్నిదినములనుండియో, యాచరించుచుండిన యీ వ్రతముమానుటకగునా? చెప్పరానిదోషము సిద్ధించుఁగదా? ఇంకనాకొఱకా? నీవేల యోచింతువు. క్షణభంగురమైన యీప్రాణమును వ్రతమునిలుపుటకై త్యజించి పరమ పావనమగు హరివాసరమునాఁడు నారాయణచరణసన్నిధికిఁ బోవనెంచుటకు, నాకు

జన్మజన్మాంతరతపఃఫలముకదా? అదియెట్లులభింపవలయు? నేసంతసమునన్నుఁ బొందెద. నీవించుకయు గొంచెపకుము. ఎత్తుము నీకరవాలము! నన్ను ఖండించి నాకుఁబుణ్యగతి నొసంగి, వ్రతముస్థాపింపుము. మాతల్లులును నీవును సుఖమున నన్ను నాయట్టిపుత్రులు నీకెందఱోగలుగవచ్చు. సంశయింపకుము.

రుక్మా—హా! దైవమా!

మోహిని—కుమారా! అరకాసుచేయని వ్రతమునకై, నీప్రాణములుపోఁగొట్టుకొన నుద్యమించితివా?

అనుబంధము 18.

ఇదెట్టి వివేకము?

సంధ్యా—రాజచంద్రా! ఈమోహినీదేవిమాట యెట్టిదైనను, జవదాఁటనని ప్రమాణమొసంగియుంటివి. ఏమిదైవప్రేరణచో యీయమ నీవు వ్రతభంగమొనర్పనభిలషించినది. దానికొర్వక నీకొడుకునైనఁ దలకోయుమనినవచించితివి. అదియేపట్టుగా నాయమ నిర్బంధింపఁదొడఁగె. దీనియందు ధర్మసూక్ష్మమేదియు లేదు. నీవుసత్యముపరిపాలింపనే వలయు.

చ. తనువులుతోడరావుతుదఁ దామరసాక్షులశాశ్వతల్ గరుల్
ధనములు రాజ్యసౌఖ్యము వృథా సహజన్ములుబంధుమిత్రులున్
దనయులుపుత్ర యెంతయు ముదంబునఁ జేసిన ధర్మమొక్కటే
మనుజవరేణ్య నిల్చునది మానవకోటికి నెల్లకాలమున్.

ఈకుమారుఁడును ధీరమానసమునఁ దానొప్పగించుకొనుచు వ్రతమును గాపాడుమని యిందుమోచనతోఁ బలికె. కావున సత్యపాలనమునకై పుత్రమారణకృత్యమైనఁ జేయఁదగియేయున్నది. (ధర్మాంగదుని గౌఁగిలించి) తనూజా! నీవుగదా సత్పుత్త్రుఁడవు. పుణ్యదినమగు హరివాసరవ్రతము భంగములేకుండనిలిపి పుణ్యలోకగతి వడయుటకు నీవుద్యమించితివి. ఇంతకంటె భాగ్యముకలదా? చిఱుతవాఁడవయ్యు జ్ఞానాధికత గలిగి తలిదండ్రులకింత ప్రీతియొనరుపవే! నీయట్టిసుతుఁగనుటచే, నేవీరమాతనైతి, ధన్యనైతి. అయిన నీకుఁబెండ్లిమొదలగు కార్యములు గావించి, పెద్దవాఁడవై, కొడుకులఁగాంచి సుఖించుచుండుటనదిమాచి, యానందింపలేక పోయితినేయని యంతమాత్రము పొక్కుచున్నదాన. (కన్నీరునించి ముద్దాడును).

రుక్మా—హా! దైవమా! నాకెట్టిపాపిష్ఠిఁదెచ్చితివి.

ధర్మాంగ—జనకా! నీవుపాపిష్ఠునిభంగి నిట్లుయోచింతువేల? లోకమున నెల్లధర్మములు సత్యమునకంటె నెక్కుడుకాదు? ఎన్నికష్టము లనుభవించియైనను, నెన్నికష్టములు

పడియైనను సత్యము కాపాడకున్న ఫలమేమి? నే నెన్నిదినములు బ్రతికినను హరిప్రీతిగాఁ బ్రాణము లొసంగునంత పుణ్యము నాకుఁ గలుగ నేర్చునే? జనకా! ఇంతైన యోచింపకుము. నిగ్రహముఁ గలిగి సత్యము పాలించి, నన్ను వధించి నాకును మాపినతల్లికిని సంతసము నింపుము.

మోహిని—

క. కలిమికి రాజ్యవిభూతికి
నిల వ్రతములు సేయు టెల్ల నీగతిఁ జావన్
వలవదు ప్రాణము గల్గిన
బలుసాకులు దినియునైన బ్రదుకఁగవచ్చున్.

చచ్చినపిదప నేటిసద్గతి? నీవు పసివాఁడవు. అరయ నేరవు. మేఘముల నమ్మి చెఱువు నీటిని జల్లించుకొను వాఁ డుందురా?

ధర్మాంగ—మాతా! దేవవనితవై సర్వధర్మములు నెఱిఁగిన నీ వీమాట యాడవచ్చునా?

అనుబంధము 19.

జనకా! లెమ్ము.

మోహిని—సంధ్యావళీ దేవీ! నీవైనను జెప్పుము.

కం. అత్తనైకంబును జేయని
హరివాసరమునకునై నిజాత్మజుదునుమన్
గరవాలంబును బూనెను
కరణి యినుపమొలకు మేడఁ గాల్చుటకాదే.

ఈ వ్రతము మిమ్ముద్ధరించునదేమి?

సంధ్యా—మమ్ము స్మరించుట టుండనిమ్ము. ఆవ్రతము నీకొనర్చిన కీడైన నేమి? ఇంతదానిపైఁ బగఁబట్టితివి? ఈ వ్రతము భంగపఱచుటకే నీవు కంకణముకట్టి యిందువచ్చినట్లు తోఁచుచున్నది. నాథా! వ్రతమున్ను, సత్యమును రెండును నిలుపుము.

రుక్మా—ఆహా! నాకిప్పుడు జ్ఞప్తికివచ్చె, ఈమోహిని వచ్చిన యెనిమిది పదిదినములకే, యేకాదశివచ్చె. ఆనాఁడు నన్నెంతో నిర్బంధపెట్టె. అప్పటికొకరీతిఁ జాలించి, యిప్పుడింత నిక్కచ్చి యొనర్చుటకుఁ బ్రారంభించియున్నది. ఇందేమో యున్నది. నాదుర్విధియే యీమార్గమున, నాకు వ్రతభంగము ఘటించి కీడెంచినట్లున్నది. కానిమ్ము మోహినీ! నీ వూఱడిల్లుము. నేసత్యవాదినగుటయుఁ గాకుండుటయు నీవెఱుఁగఁగలవు. కుమారా! రమ్ము.

ధర్మాంగ—(చేతులు జోడించికొని తండ్రియొద్దకుఁ బోయి నిలిచి) పరమేశా! నన్ను నీ సన్నిధికిం గొమ్ము. మాతండ్రికట్టి పాపము నంటకుండ వ్రతస్థాపనము చేయింపుము. స్వామీ! ఇదె నమస్కరించువాఁడ. (నమస్కరించి) అమ్మలారా! మీ రెల్ల ధైర్యము వహింపుఁడు. మీ పుత్రునికి సద్గతి గలుగనున్నదే యని యానందింపుఁడు.

అనుబంధము 20.

(బోరగిలఁ బండఁ గొనును.)

రుక్మా—(ఖడ్గము చేబట్టి లేచి) రమారమణా! ఇదే నేఁ బ్రతిన చెల్లించువాఁడ వ్రతభంగమునకు మనసొప్పక యసత్యపాపమునకు రోసి, నాసుతుని ఖండించువాఁడ. ఇదెంత క్రూరకృత్యమైనను, సత్యభంగమునకంటె మించినది కాదని నమ్మి, యీకార్య మొనర్చువాఁడ. పరమేశా! నాకు ధైర్యము ఘటిల్లఁ జేయుము. తిరుగుఁబాటు జనించునట్లొనర్పకుము. నీపాదముల నే సభక్తితాత్పర్యమునఁ బూజించువాఁడ నేని, నిశ్చలమానసమున నీకుఁ బ్రీతిగా నీయేకాదశీవ్రతము నే సలుపుదు నేని, యెల్లవేళల నసత్యమున్ గంటగించువాఁడ నేని, మానసమున నెపుడును బరోపకారము చింతించువాఁడ నేని, కృత్రిమవిధానము లేక నిక్కంపుదైవభక్తి కలవాఁడ నేని, యనవరతము భూతదయ నాకుఁ గలదేని, వెలలేని నీయనుగ్రహము నేఁ బడసినవాఁడ నేని, నాకేమియుఁ బాపము గలుగకుండ సత్యము నిలిపి వ్రతభంగము లేకుండ నను గాపాడుము. (కత్తి నెత్తి) ఆహా! హస్తమా! నీవు నాకెంత యుపయోగకారివై యున్నావు. హరిపాదసరోజపూజ యొనర్చుటకు నీవేకదా నాకాధారమవు? ఆశ్రితతృప్తిగా సర్వదానము లొనర్చుటకు నీవేకదా మూలమవు? గోబ్రాహ్మణధర్మసంరక్షణకై యరినిధన మొనర్చుటకు నీవేకదా నాకుఁ దోడు? అతిథులఁ బెద్దల శుశ్రూష లొనర్చుటకు నీవేకదా నాకు సహాయమవు? నీతో నెన్ని తపములో, యెన్ని యజ్ఞములో, యెన్ని దేవపూజలో, యొనర్చి లేక లేక, పడసిన నాయేకపుత్రుని సంహార మొనరింపింతునని నే కలనైనఁ దలంపనైతిఁగదా? ఇప్పుడా కార్య మొనర్ప నుంకించితిని. ఇదియంతయు సత్యమునకై యొనర్చుట కావున నీవు శంకింపకుము. ఎన్ని దురవస్థలో, యెన్ని మనఃక్లేశములో, యెన్ని శరీరకష్టములకైన నోర్చి సత్యము పరిపాలింపవలయుఁగదా? ఆసత్యపరిపాలనానంద మేకపుత్రమరణదుఃఖమునకంటెనూ యెనుమడుంగు లెక్కువయగుఁగదా? కానిమ్ము. నీపని యొనర్పుము. హృదయమా! నీవించుకైనఁ గళవళింపకుము. పూర్ణభావమున సత్యస్థాపనమునకై కడఁగుము. భ్రాంతిమై దారాపుత్రులని సంబంధము లేనివారియెడ మోహమునించి ప్రవర్తింతుము గాక ఇవియంతయుఁ గలలోని నటనములని యెఱుఁగఁజాలక యున్నాము. పుత్రుఁ డెక్కడ? జనకుఁ డెవ్వఁడు? ఒకరు నిలుచువారు కారు. సత్య మొక్కటియే నిలుచునది. సత్య మొక్కటియే ప్రజ్వలించి ప్రకాశించునది. ధర్మ మొక్కటియే పాడమాపునది. కావున నీ వింతైన వెనుదీయక నాచేత నీకార్య మొనరింపఁ జేయుము.

కన్నులారా! మీరు నీరు నింపకుఁడు. జితేంద్రియత్వమున ధర్మస్థాపన మొనర్చుటకై యిట్టిసంకటములు నించుకార్యమయినఁ జేయఁగల సమయముకాని శోకమునకు సమయముకాదు. మనోహరైక పుత్రసంహార మొనర్చు కార్యమే మేమెట్లు చూడఁగలమని మీ రాలోచింపకుఁడు. నశ్వరమైన యైహికఫలము లభింపకున్న మానెఁగాక యీకార్యమున వనశ్వరమైన యాముష్మికఫలముతప్పక లభింపనున్నది. కావున మీరు జాగరూకతమై యకృత్రనిర్బంధములేక మాచి కార్యమొనర్పుఁడు, ఇదే యింకఁ గార్య మొనర్చెద. (ధ్యాన మొనర్చి భగవంతుని బేర్కొని) శ్రీహరీ! (అని యెలుచి ఖడ్గమెత్తును).

[పైనుండి ప్రః విష్ణువు-లక్ష్మి.]

విష్ణు—ఆహా! రుక్మాంగదా! మెచ్చితి. మెచ్చితి. నిలువుము.

మ॥ అరరే మెచ్చితిమెచ్చితిన్ దలఁపఁగా నత్యద్భుతంబయ్యెనీ
చరితం బీగతిసద్వ్రతాచరణముల్ సాధించువారుందురే
కరుణన్ బూనక ధాత్రికై నిజసుతున్ ఖండింప నుంకించితే
సరిమీ తెంగదసాహసోద్యమమిఁకన్ జాలింపురుక్మాంగదా.

(అందఱు సాష్టాంగ నమస్కృతు లొనర్చెదరు)

విష్ణు—రుక్మాంగదా! నీమహిమ మసమానము ఎవరును నీయట్టి మనోదార్ఢ్య ముగలవారుండుటరిది. వ్రతమునకై యిన్ని నియమములు జరిపిపురుష్యైనఁ బలినొసంగ నుద్యమించితివి మాయురే! నీయట్టి వ్రతశీలుఁడున్నే? మీ యెల్లరయెడ నా కత్యంతానుగ్రహము గలిగె. కొన్ని దినములలో నిను నాలోకమునకుంగొని యున్నత పదవి యొసంగెద. ఏడెనిమిదేఁడుల బాలుఁడయ్యు నీకుమారుఁ డొనర్చిన యాత్మత్యాగ మెంతయుఁ గొండాడఁదగియున్నది. డెబ్బది యేండ్లవారికైన నిట్టి తృణీకృత దేహత్వము సిద్ధించునా? ఇతఁడును బహు సంవత్సరములు రాజ్యమేలి నాయొద్దకేతెంచి నీతో నుండఁగలవాఁడు. నీపట్టమహిషి సంధ్యావళి యుదారగుణమును నా పతిభక్తియు వ్రతభక్తియు సత్యాభిలాషమును నింకను గొండాడఁదగియున్నది. కాకున్న తనయేక పుత్రు-ముద్దుపట్టి నెనిమిదేఁడుల పాపనిదానికై పొడిచుకొనుట కొప్పియుండునా? ఆమెకు సద్గతియే కలుగఁగలదు. ఈమోహినియు నొకకారణమున నీకు వ్రతభంగముకలిగించు నుద్దేశమున నిట్టిపూనిక చూపినదిగాక క్రూర మానసము వహించినదికాదు. నీసంపర్కము కలిగియుండుటఁజేసి యీతన్వికిఁ బుణ్యము లభింపవలసియే యున్నది. అసురవనితయై నందున నీచెలువపు నాలోకమునకు

సశరీరముగా వచ్చుటకొక్కొకప్పుడు వేళ లభించుఁగాన నీసంసర్గమున నీపుణ్య ప్రాప్తి నే నొసంగెద. ఏకాదశీవ్రతము సాంతముగా జరిపినవారు ద్వాదశి పగటివేళ నిద్రించిన వారికిఁ దద్వ్రతఫలము లభింపకుండుఁగదా? ఆఫలమెల్ల నీ మోహిని కతికె లభింప ననుగ్రహించెద. తన్మూలమున నాలోకమునకు నిరాటంకముగా వచ్చుటకును నప్పుడప్పుడు నాదర్శనము లభించుటకును స్వాతంత్ర్యము గలియుండుఁగాక. రాజేంద్రా! నీకు శుభమగుఁగాక.

అందఱు—(సాష్టాంగనమస్కార మొనర్చెదరు.)

లక్ష్మి—

అనుబంధము 21.

రుక్మా—దండకము:—జయజయజయలోకనాథా! బుధారాధ్య వేధో నిలింపాదినాథాదివంద్యా-పరబ్రహ్మవీవే - జగత్కర్తవీవే - పరేశుండవీవే-గిరీశుండవీవే-సురేశుండవీవే-దిగీశుండవీవే-జగత్సాక్షివీవే-త్రికాలుండవీవే-త్రిలోకుండవీవే-త్రిరూపుండవీవే-త్రివాచ్యుండవీవే - త్రివంద్యుండవీవే-త్రిధామరుండవీవే-చరాత్ముండవీవే-స్థిరాత్ముండవీవే - సమస్తప్రపంచంబులందున్న జంతుప్రకాండంబులందున్న తేజోవిలాసుండవీవే-జగద్గర్భ నిన్నున్నుతింపంగ నేనెంతవాఁడన్, గుణంబెన్నఁజాలన్, విలోకింపఁజాలన్-నుతింపంగఁజాలన్-

రుక్మా—మునీశాన సందోహ ప్రేమావలోకా,
మోహి—ఘనహార్యచంచన్మహాధైర్యరేఖా,
సంధ్యా—సుసిద్ధోచ్చ వాహీశ దివ్యత్తురంగా,
చంద్ర—అనాయాస నిర్ధూతదైతేయసంఘా,
కోశ—ధనూత్తంస కారమ్యసిద్ధ్యాతిశార్ఙ్గా,
ధర్మ—మనోమాత్రసంసృష్టలోకప్రపంచా,
రుక్మా—మనోజ్ఞప్రకారాత్తమాయారఫించా,
మోహి—దినాధీశమిత్రాది దేవేశపూజా,
సంధ్యా—జనాలోకదుర్గమ్య మహాత్మ్యజంఘా,
చంద్ర—అనాధారలోకాధికాధారవిజ్ఞా,

సోమ—దినేశాన తేజోతి గమ్యప్రశేటా,
ధర్మ—అనూచాన సేవావసన్నిలకంఠా,
రుక్మా—అనాధేయగర్భస్థబ్రహ్మాండభాండా,
మోహి—క్షణాగమ్యావృత్తిప్రకృష్టప్రగూఢా,
సంధ్యా—అనార్ద్రప్రధారావిరాజత్కృపాణా,
చంద్ర—సునిలా ధరత్రీ రమాసత్సమేతా,
సోమ—ఖనీభూతకారుణ్యాభంగీసనాథా,
ధర్మ—అనాయత్తమాహాత్మ్య వేదాంతపాదా,
రుక్మా—సునాభీసరోజాతసంభూతవేధా,
మోహి—అనాఖ్యాతదుర్జ్ఞేయలీలావిధానా,
సంధా—సునామప్రభాజాలనిర్ధూతపాపా,
చంద్ర—సునాశీరచేతస్సరోజద్విరేఫా,
సోమ—సునాకద్విషత్కుంభిహర్యక్షశాబా,
ధర్మ—వినాయత్ననీవృత్తసల్లోకగర్భా,
రుక్మా—సనాథప్రభోపేతవైకుంఠధామా,
మోహి—మనీషావిచారప్రనిర్దగ్ధమాయా,
సంధ్యా—వినీలాంచదుత్తుంగదీప్యచ్ఛరీరా,
చంద్ర—అనాదిప్రకారస్వసంబోధలీలా,
సోమ—సునారాయణా కేశవా వాసుదేవా,
ధర్మ—దినాధీశమధ్యప్రకాంతప్రకాశా,
రుక్మా—గుణాతీతవాఙ్మానసాతీతవేషా,
మోహి—ఘనానంతసానందశశ్వద్విలాసా,
సంధ్యా—మనోబుద్ధికర్మేంద్రియాతీతదేహా,
చంద్ర—వినాశప్రభాపూరకల్పాంతవేళా,
సోమ—సునీడాయతాకల్పచక్రప్రదక్షా,
ధర్మ—సురారాతిశిక్షా, సురేశానపక్షా,
రుక్మా—మదేభేంద్రరక్షా, సదాదివ్యమోక్షా, నమస్తే నమస్తేనమః

(మంగళం. యవనికపడును).

—: మోహినీ రుక్మాంగదనాటకము సమాప్తము :—

ఉత్తరరంగము.

—:o:—

[ఒకానొక నటుఁడు ప్రవేశించి]

ద్వి॥ అనఘాత్మలార రుక్మాంగదుచరితఁ
గనుఁగొన్న నాశ్చర్యకరమగుఁగాదె
ఘననిష్ఠసలిపి యేకాశీవ్రతము
వనజాక్షుసత్కృపఁబడసె నీఘనుఁడు
నిత్యమహావ్రతనిష్ఠఁ జెన్నారి
సత్యవ్రతమునిల్పుసరణికై యకట
జగతీజనంబులాశ్చర్యంబు జెందఁ
దగఁగుమారుని నైనఁ దలగోయఁగడఁగె
నెట్టిసత్యవ్రతంబిదిజనులార
పట్టిఁజంపుటకోర్చుభంగియద్భుతము
ఏనిష్ఠయైన మహీజనుల్ జరుప
మానకయడరించు మహితమాయశము
ఎల్లనిష్ఠలలోన నిలసత్యనిష్ఠ
విల్లసిల్లెడుకీర్తివెలయించుచుండి
అదియుండుఁగాక మహాజనులార
మదినెంచియొక్కసూక్ష్మమునింతకనుఁడు
సత్యవ్రతంబుల సరిలేనిమహిమ
స్తుత్యుఁడై యున్నయీక్షోణీవిభునకుఁ
బట్టినైనఁ దెగించివధియింపఁగడఁగు
నిట్టిమహాపదకేమికారణము
మతినెంతచూచిన మఱివేఱులేదు
అతికృత్యమొక్కటేయగుఁగారణంబు
వడి "నతిసర్వత్రవర్జయేత్తు" నెడి
నుడియింత తలఁపనెందునుదప్పనదియె

అక్కటమంచికార్యంబైనఁగాని
మిక్కిలిచేయుటమేలుగాదరయఁ

జెలువారనేకాదశీవ్రతంబెంత
వెలలేనిదని తానువినియున్ననేమి

తానావ్రతమునల్పఁదగు నిండుభక్తిఁ
గాని లోకముపట్టుగాబలవంత

పెట్టంగఁదగునె యీవ్రత్తంబటన్న
నట్టినికృష్టంబుగా నతికృత్యమయ్యె

భావింపఁజనులకుఫలమయ్యెఁగాని
దేవవేశ్యలకు నెత్తినదుఃఖమయ్యె

నెంతమేలైననో నెవరికోకీడు
ఎంతకీడైననో నెరవకోమేలు

జాడగానటుమేలొసంగనికీడు
కీడొసంగనిమేలు క్షితినుండఁబోదు

మితిమీఱఁగీడైనమేలైనఁగాని
యతిమాత్రముగఁజేయుటదివిరోధంబు

దాననేకాదె యీధరణీవరునకుఁ
గాననియెడనుండిఘనదుఃఖమడరె

హితమారజనులార యెన్నఁడుగాని
యతికార్యమొనరించుటదికీడునుండి

విరిబోణులార సాధ్వీమణులార
యరయరే యిందుసంధ్యావళిచరిత

మిట్టిపతివ్రతలెందైనఁగలరె
యట్టివిచారింప హరిణాక్షులార

తెలియంగనీసాధ్వీధీరగుణంబు
వెలయాలికిని నించెనెసనద్భుతంబు

తానింతవలదన్నఁదనపతిమోహి
నీనారిఁగలయుటనిలుచుచునుండెఁ

బాడిగాదంచునొప్పకున్నయంచుఁ
దోడియాండ్రెల్లనెంతో వేఁడికొనిరి

యొప్పులాడి నిజేశుఁడొనరించువాంఛ
తప్పకతీర్చుటే తనధర్మమనుచు

ధీరమానసమునఁదీపారివిభుఁడు
కోరినవెలయాలిఁగూర్పఁజేయుకట

యిదియెంతసతీధర్మమిదియెంతసుగుణ
మిదియెంతయుపకారమిదియెంతఖ్యాతి

యింతటిమాహాత్మ్యమొనయుటఁజేసి
కాంతసంతసమారఁగాంచెశ్రీధరుని

మంచిపతివ్రతామహిమకునెందు
నెంచిచూడఁగసాటియిలలేదుసుండి

బహుసుకీయుతులార బాలకులార
ఘుహితంబుగాదె ధర్మాంగదుమహిమ

తనతండ్రిసత్యంబు తగనిల్పుకొఱకు
తనతలఁదెగఁగోయఁదానొడంబడునె

యీపసిబాలునకెంతటిత్యాగ
మేపారునే యెందునింతవైరాగ్య

మహహాసుగుణ మహోదారతయెంత
రహిమించునాత్మతిరస్కారమెంత

విలసిల్లుసరిలేనిపితృభక్తియెంత
వెలలేనిపరమార్థవిజ్ఞానమెంత

యరుదారియున్నయాహరిభక్తియెంత
పరఁగినయుపకారపరతయదెంత

శీలమెంత మహార్థసిద్ధియదెంత
మేలెంత తత్త్వసస్మితబుద్ధియెంత
బాలకులకు నెల్లభక్తియటన్న
వాలారు పితృభక్తివర రాజభక్తి

ఘనసత్యభక్తియుఁగను దేవభక్తి
దనరారనివియెకాదాభక్తులవని
కర్తవులౌ బాలకశ్రేష్ఠులార
ధర్మాంగదుని మహోదారసద్గుణము

లెల్లఁజేకూఱవిూకేదియసాధ్య
మెల్లందుఁగీర్తియునేపారు ముదము
గలిగి భూజను లెల్లఁగనిమిమ్ముఁబొగడ
నలఘుదేశక్షేమములరారుసుండి

—:0:—

అనుబంధములు.

—:0:—

అనుబంధములు.

1 యమ— రాగము-బిలహరి తాళము.

మేలుగానాకు-నను-కూలమెంత
గల్గెనహా పోలఁగమఱి-చాలసుఖము
లీలనించేఁగాదే-సఖా ॥పల్లవి॥
పొందుగామిత్రతతి-నందనూఱఁజూడఁగా
నిందుగనర-విందనయను-చందమెందుపాడఁగా॥ ౧

2 అందము— రాగము-మోహన రూపకతాళము.

పాలనసేయవేయోకరి-వరదాకరుణాలవాల ॥పల్లవి॥
ఎనలేని-కరుణజూడు-మనిపిమముఁ-గాపాడు-మనుచువేడు
వారముశ్రీ-వనజభవాదినుతశౌరీ॥పాలన॥
సురజాలావనకరుణా-కరసుగుణామాధవనీ
చరణసారసములపూజలె-మరువక చే-సెదము దేవా॥పాలన॥

3 మోహినీ— రాగము-హిందూస్తాని బెహాగ్ ఏకతాళము.

వర-నీరజనేత్రకరుణింపవే-నానేరములనుమదిమన్నింపవే
మదిమన్నింపవే-దయనింపవే ॥పల్లవి॥
నీమదినెంతోయాదరము-న్నిండఁగనీవటకుక్షేమ జెలంగఁగ
నాయెడఁబెంచితిమోహముఁ॥వర-సామాజయానదయ
పోనాడకె-నను-నీమాడ్కి-నరగంటఁ-జూడఁగనేనెటు
కాముబారికిని-దాళుదునే-హాకామినీ ॥వర॥
చాలునునాపైఁగోపమునీ-సమ్మతిఁజూపఁగదే
బాలరోనాయపరాధముఁ-వారక కావవె॥

అనుబంధములు.

వర-నాళీకముఖనే-నీదాసుఁడనీ-కేలంటికాలంటి
వేఁడెదఁగానను-బాలించికౌఁగిలియీఁగదవె నీలాలకా ॥౨॥

4 మోహిని—రాగము-బెహాగ్ ఏకతాళము.

నా-మోహన-రారానాకు-మోదము-నింప
నామోహనరారా-నాప్రాణేశ రారా నాకు ॥పల్లవి॥
తాళగలనె కడుదయతో-తగదేనఁగలసి
యేలరార-బాళిదీర-యిదెంత వింతచలమో
యెలానీ-కీలాగు-శ్రీలోల-తాళనురా
చాలఁగనె-బాలనురా॥నామోహన॥ ॥౧॥
చిన్నతనమున నెనీయెడ-జెలఁగిన మోహామునఁ
జెన్నుమీఱి-యున్ననాఁడి-సిలుగుబెట్టఁదరమా
యున్నతి-చెన్నారగ-నన్నేలక-యున్నావుగా
యెన్నాళ్ళునా-విన్నపము॥నామోహన॥ ॥౨॥

5 అందఱు—రాగము-పీలు ఆదితాళము.

వాణీనాయక-వైభవదాయక
సాజగత్సృష్టివిధాయకా ॥పల్లవి॥
తుంగవిలాస-మంగళవేషా
సంగతసజ్జనపోషణా॥ ౧
శ్రీమహానీయా-శ్రీమామేయా
కామితఫలసంధాయకా॥ ౨
పాపవిభంగా-తపససంగా
దీపతహంసతురంగమా

6 బ్రహ్మ—రాగము-బిలహరి రూపకతాళము.

ఇందిరావిభుఁడు-నందనునెడ
నంతంబగు-చందముదయ-చెందెనుగా ॥పల్లవి॥

అనుబంధములు.

వనరుహాలోచనునకుఁదెలి
యనియోచననాకున్నదె
ఘనమగునను రాగమునఁ
మనసారగ-ననుఁజోచుట
కనికాదె-నినుపంపెను॥ఇంది॥ ౧

7 అప్సరసలు—రాగము-సురటి రూపకతాళము.

శారదామనోజ్ఞ-భృంగవారిజాసనా॥
దేవపాలనందనా-శ్రీవరనందనా
పావనమానీంద్రవినుత-పాదపంకజా॥ ౧

8 అప్సరసలు—రాగము మాల్కోస్ రూపకతాళము.

ఆహాధాతమాకానె-కూర్చుండగా
మహాకష్టగతిగల్గె-నేమందుము॥
నిరంతర వైకుంఠ-గమనంబున
దురంతంబుగామాకు-దుఃఖంబగుఁ॥ ౧
పగల్ రాత్రియెడలేని-నాట్యంబునఁ
దిగంబారె-బల్లమెల్లనేట్లోర్తుము॥ ౨
గతులొప్పెనిది యేమియేకాదశీ
వ్రతంబయ్యెయో-యెంతవర్ణింతుము॥

9 బ్రహ్మ—రాగము-కాంభోజి రూపకతాళము.

ఇదినాకుదరమే-తరుణీ
ఇటటి-కార్యము-సాధ్యమెరమణీ॥
వింతగనను-నింతయడుగ-స్వాంతమునకు
చింతగదా-తలపఁగ-కాంతరో-యింతటి
వంతల-జింతిలి-మెంతకాల మింతదాళ్ళసంతోషమా॥

అనుబంధములు.

10 అప్సరసలు—కామకల్యాణి. ఆదితాళము.

మాకు-వారనిముదమలరారెను
చేకొనిసరసము-లాడుదము॥ ॥పల్లవి॥
విలాస-ములాయె-బలామ-నలాగిది॥
తరుణులకిదెయో-వెరవునమదిలో
తెరసినముదమిం-పరయగగదిరే॥
సురు-చిర-విధమున-గర-మరు-దగుగద॥మాకు॥ ౨
విలసితగతిమా-కలరెనుదగ-నేడలవిగసిన
సొం-పలరెనుగదనే-భళి-భళి
విధమున-సలలిత-గతినిటు॥మాకు॥ 3

11 రాగము-కేదార. ఆదితాళము.

రుక్మా—నాగవేణిరమణీ-తరుణీననుదయగనవే-మనుపవెయిటు ॥పల్లవి॥
మోహి—భూమిపాలతిలకా-తగునే-పురుషులమనుచుం-
బలుకఁగనిటు ॥పల్లవి॥
రుక్మా—నీ-వీకరణిందయఁగనవే వేకటికోటిననునీ
నాకులపెట్టఁగఁదరుణీ-భీకరమదనుని-దాళనుసఖ॥ ౧
మోహి—భూ-మీావరచూడవలదెనే-దేవలతాంగినిగానా
నావిధమంతయుఁగనకే-యీావగనీమదిఁదలపోయవె॥ ౧
రుక్మా—లేమనీవెల-లేనిరూపము-నామనంబున-నిల్చెగా
ప్రేమతో-విన్నపం-బెన్నుచు-కాముబారిదొలంగగా॥ ౨
మోహి—ధారుణీధవనీకు-జెల్లునే-తారతమ్యముచూడక
వారకీ-దారిదే-వాంగనల-గోరుసరసతధర్మమె॥ 3

12 రాగము-హిందుస్తాని జంజాటి ఏకతాళము.

రుక్మా—వరసరోజనయనా-మరాళసుందరగమనా
ఇదికరాళగతితలపఁగదే॥ ॥పల్లవి॥

అనుబంధములు.

మోహి—వర-ధరాధిరమణా-సరోజరిపుసమవదనా
నిను-వరింపగల-దడయఁగదె॥ ॥పల్లవి॥
రుక్మా—కడుఁ-గృపాపరతమన్నింపవే-వర-జపాకు
సుమసామ్యాధరా-నాపైన-గోపము-మానవె కామినీ॥ ౧
మోహి—నామనోరమణయిటుతడయక-గను-వినోదమని
మదిగనక-జానార-నీనారిగా-నెంచినిల్వవే॥ ౧

13 కోమల— రాగము-చక్రవాకము త్రిపుటతాళము.

మనసునదయలేక-వనజాక్షియిట్లుచేసె నేఁడు
మను జేసుఁగొన్నదయ్యో-ఘనపాపకర్యమానెగానె॥ పల్లవి॥
వెరతారనిట్టిరీతి-ధరలోననెందునైన-విన్నారెమె
తరళాక్షిపైననేఁడు-దయజూపనొనెనికుకాంతామణి ౧

14 సంధ్యా— రాగము-ధన్యాసి ఆదితాళము.

పరికింపరే-విరిబోణులారా
ధరణీశవరుని-నిరసింపనొనె
తరళాక్షులారా-తరమానె-విభుఁగలపగ॥ ॥పల్లవి॥
మననాథుఁడింత-మదినొచ్చెనేని
వనజాక్షులారా-తనవున్న నేమిఫలము॥ ౧

15 రాగము-కాంబోజి ఏకతాళము.

సంధ్యా—మోహినీసతీ-మోదంబగునీచరితకు॥ ॥పల్లవి॥
మోహి—మానినీమణీ-నానేరము-కరుణింపవే॥ ॥పల్లవి॥
సంధ్యా—నీ-కరుణా-లో-కమునకు-మా-కొదువల్
పోకార్చితిగద కామిని॥మోహిని॥ ౧
మోహి—భామినిరో-నీ-మహిమల్ నా-మదిలో
— నేమంచునుగొనియాడుదు॥మానినీ॥ ౧

అనుబంధములు.

సంధ్యా—ఎంతో-దయగలుగఁ-కాంతా-మముమనుపఁ
వింతా-ఘనగతిగా-సంతోషముమదిలో-జెందితిమిటు॥ ౨

మోహి—బాలా-నీమహిమల్-చాలా-ఘనములుగా
ఏలా-ననుబొగడఁ-మేలా-పలుకగనీవిధమున॥ ౨

సంధ్యా—సారసదళసమనయనా-రజనిషవదనా
బిసరుహనేత్రా-యసమముగాదే యసువుల-బెంపఁ
నీదయనిటు॥ మోహినీ॥ ౩

మోహి—కామినిననుదయగనుమా-మనవినివినుమా
ఘనమగునేరం-బొనరెనునాకుఁ-గొనకొనివేడఁ-
వచ్చితినిటు॥ ౩

16 మోహి—రాగము-పీలు ఏకతాళము.

భూరమణా-రతిగోరుదాన॥ ॥పల్లవి॥
వాడిశరమ్ముల-వంచననేయుచున్నాడు
బ్రదుకఁగా-నీకుమారుఁడు॥ ౧

17 రాగము-కాంబోజి ఏకతాళము.

రుక్మా—మానగఁజాలుదునే-నాగవేణీ
కానకవిమలై-కాదశివ్రతము॥ ॥పల్లవి॥

మోహి—తాళఁగజాలుదునే-ప్రాణనాథా
చాలునేకాదశి-యేలుమురమణా॥ ॥పల్లవి॥

రుక్మా—కీడును మేలును-జూడకయాలాగున
వేడగనీకును-బాడియెరమణీ ౧

మోహి—మంచియొచెడ్డయొ-మించెనుమోహము
ఎంచివదలగా-వంచనగాదె॥ ౧

18 రాగము-జంజూటి తాళము.

మోహి—కుమారా-యిదేలయీచరిత
చూడవే-చూడవే-ప్రమాదగుఁ ॥పల్లవి॥

అనుబంధములు.

ధర్మా—అసారం-బిదెంతయీతనువు-తల్లిరో
తల్లిరో-తల్లిరో-అసత్యముగుఁ-అసత్యమేకలుగుఁ ॥పల్లవి॥

మోహి—ప్రాణంబులనీ-షగిదింబాయ
నానందంబగునోకో-కుమారా॥

రుక్మా—శ్రీహరివాసర-సిద్ధితలపఁనీ
దేహంబెక్కువయే-యసారం॥ కుమారా॥

మోహి—ఏకాదశియన-యెంతటిదయ్యా
పోకార్పఁగనసువుల్-కుమారా॥

19 ధర్మ—రాగము-జోగిసావేరి ఆదితాళము.

ఈమాటడఁగఁదగునే-జననిరో
భూమిధర్మములువలదే-కడు-ప్రేమ
నించుచునుగనుమా॥ ॥పల్లవి॥
ఈకాయంబదియెంత-జననిరో
హితవుచూచికనుమా-నాకు
నీ-మృతియే భాగ్యమా
ఘనమగుపుణ్యముగలుగుఁ
జనకుని-కన్యతముతోలఁగఁగఁజేయుఁ
తనువునుగణనముసేయుఁ॥ ౨

20 ధర్మ—రాగము-ఆనందభైరవి ఏకతాళము.

హరినారాయణ-మాధవశౌరి
సురనాథాదర-చక్రిమురారీ॥ ॥పల్లవి॥
గరుడాంచితబహురమ్యతురంగా
పరిపాలిత-సారంగమురారీ॥ ౧

21 లక్ష్మి—రాగము-కమాజు ఆదితాళము.

అళికులాలక-మెచ్చితిఁ॥ ॥పల్లవి॥
భళి-భళియనరె-సంధ్యావళీధరణి॥ ॥అను॥
నీమగని-నేమమును-ప్రేమగని-ధీమతము
వేమారుమెచ్చితి-భామామణిరో॥ ౧
ధారుణిని-నీరమణు-ధీరమతి-నారయుచు
ప్రేమమునించితి-భామామణిరో॥ ౨

—:0:—

END OF
TITLE